

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL,TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 93, పేజీలు : 12 వెల : 6.50


రష్యా అధ్యక్షుడు పుతిన్ హత్యకు కుట్ర

5లో

'మహా' వ్యవసాయ కమిటీ ఎన్నికల్లో షిండేకు షాక్

# జాబ్‌హబ్‌గా ఉత్తరాంధ్ర



బుధవారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానకి భూమిపూజచేసిన సిఎం జగన్

## విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సిఎం జగన్ శంకుస్థాపన

### ఉత్తరాంధ్రులకోసం మరికొన్ని ప్రాజెక్టులు: సిఎం జగన్

**భోగాపురం (విజయనగరం), మే3 (ప్రభాత వార్త) :** రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్ర జాబ్ హబ్‌గా మారనుందని దీనితో ఉత్తరాంధ్ర యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం సిఎం జగన్ పలు నిర్మాణాలకు శంకుస్థాపనచేశారు. జిల్లా భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం, తారకరామ తీర్థసాగర్, చింతపల్లి ఫిష్‌ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్, అదానీ డేటా సెంటర్, భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు సిఎం జగన్ పునాదిరాళ్లు వేశారు.

అనంతరం భోగాపురం మండలం సవరవిల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. రానున్న కాలంలో ఉత్తరాంధ్రుల కోసం తీసుకురానున్న అభివృద్ధి ప్రాజెక్టులు, పథకాల గురించి వివరించారు.అదానీ డేటా సెంటర్, చింతపల్లిలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్, భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేశామని, ఇందుకు ఎంతో చిత్తశుద్ధితో పనిచేశామన్నారు. 2026 నాటికి రెండు రన్‌వేలతో ప్రాజెక్ట్ ఎయిరోపోర్టు టేక్ ఆఫ్ అవుతుందని, రూ.23.73 కోట్లతో చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ ప్రాంతానికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కీర్తికిరీటంగా నిలవబోతోందని అభివర్ణించారు. ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్ర వైభవానికి భోగాపురంఎయిర్‌పోర్టు కేంద్ర బిందువుగా నిలవబోతోందన్నారు. భోగాపురం

≫2



పంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న రైతు

## అకాల వర్షంతో తీవ్ర నష్టం

### భారమవుతున్న సేద్యం

#### ప్రభుత్వసాయానికై రైతన్నల ఎదురుచూపు

**మాచర్ల (పల్నాడుజిల్లా), మే 3 ప్రభాతవార్త:** తరాలు మారుతున్నాయి.. ప్రభుత్వాలుమారుతున్నాయి.. కానీ రైతుకు మాత్రం బాధలు తీరడం లేదు.. నిన్నా మొన్నటి దాకా ఎండిపోతున్న పంటను ఎలా కాపాడుకోవాలా అనే దిగులు.. ఇప్పుడు అకాల వర్షంతో నీట మునిగిన పంటను చూసి బతికేదెలా అని బెంబేలు.. చీడ, పీడల నుంచి గట్టెక్కాం.. చేతికందిన పంటతో హాయిగా ఉండొచ్చులే అనుకుంటూ ఊరట పొందిన రైతన్నకు ఆ సంతృప్తి కొద్ది కాలం కూడా నిలవలేదు.. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు నట్టేట ముంచి రోడ్డున పడేశాయి.. తడిచిన పంటను కొనే దిక్కు లేదు.. ఆదుకునే అండ లేదు.. పొలం వెళ్తే చేజారిన పంట.. ఇంటికెళ్తే అప్పుల బాధలు.. నెత్తిన బండెడు బాధతో మిగిలాడు రైతన్న.. మాచర్ల సహా పలు నియోజకవర్గాల్లో మూడు రోజులుగా వర్షాలు

≫2



నరసరావుపేట ప్రాంతంలో తాలు కాయలుగా మార్చిన మిర్చి

## సర్కారుకు 'సుప్రీం'లో ఊరట

### సిట్ ఏర్పాటు ఉత్తర్వుల కొనసాగింపునకు ఆదేశం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించేందుకు ప్రభుత్వం జారీచేసిన సిట్ ఏర్పాటు ఉత్తర్వులను కొనసాగించాలని ఆదేశించింది.దీనిపై స్టే విధిస్తూ గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ అత్యున్నత న్యాయ స్థానం తోసిపు

≫2



## కుప్పకూలిన బాహుదా బ్రిడ్జి

### భారీ లోడ్‌తో లారీ వెళ్తుండగా దుర్ఘటన

#### 94 యేళ్లు సేవలందించిన ఇచ్ఛాపురంలోని బ్రిడ్జి

**ప్రభావార్త-ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా):** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం బాహుదానదిపై ఉన్న వంతెన బుధవారం ఉదయం కుప్ప కూలింది. 94ఏళ్ల నాటి బాహుదా వంతెన రెండుగా తెగిపడింది. ఒడిశా అస్కా నుంచి బెంగుళూరునకు 80 టన్నుల గ్రానైట్ రాయి లోడుతో వెళ్తున్న ఒంగోలుకు చెందిన ట్రాలర్ ఇచ్ఛాపురం నుంచి చీకటిపేట మీదుగా కంచిలి వైపు వెళ్తుండగా ఒక్కసారిగా వంతెన కృంగిపోయి కూలిపోయింది. గ్రానైట్ రాయితో సహా లారీ వంతెన కింద ఉండిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడం విశేషం. 1929లో అప్పటి మద్రాస్ ప్రభుత్వం నిర్మించిన బాహుదా వంతెన 94 ఏళ్ల పాటు సేవలందించింది. శ్రీరామచంద్ర మరద్‌రాజా పేరుతో ఈ బ్రిడ్జిని నిర్మించారు.

అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ వంతెన కాలపరిమితి కేవలం 50 ఏళ్లుగానే నిర్ణయించారు. అయినప్పటికి సేవలందిస్తూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ముఖద్వారంలోకి అడుగుపెట్టిన తర్వాత దక్షిణాది రాష్ట్రాలకు వారధిలా నిలబడే వంతెన కూలిపోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగినట్టయ్యింది. ఒకప్పటి కలకత్తా, మద్రాస్ పాత 5వనెంబరు జాతీయ రహదారి గుండా ఈవంతెన నిర్మించారు. జాతీయ రహ

≫2






కన్నడనాట ఎన్నికల ప్రచారం చేస్తూ ఉత్తర కన్నడ ప్రాంతంలో 'పద్మశ్రీ' అవార్డు విజేతలైన ఇద్దరు వృద్ధమహిళలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# జాబ్‌వాబ్‌గా ఉత్తరాంధ్ర

>> ఎయిర్‌పోర్టు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం నగరాలకు దాదాపు సమానదూరంలో ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. మరో మూడేళ్లలో ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణం పూర్తవుతుందని.. 2026 నుంచి ఇక్కడ విమానాలు ఎగిరే పరిస్థితి వస్తుందన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి విశాఖపట్నంలోనే తాను నివాసముంటానని జగన్ పునరుద్ఘాటించారు. విజయనగరం జిల్లాలో 49 గ్రామాలు, విజయనగరం పట్టణం, భోగాపురం ఎయిర్‌పోర్టుకు తాగునీటితో పాటు.. సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే తారకరామతీర్థ సాగర్ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు రూ.195 కోట్లను ఖర్చు చేస్తూ శంకుస్థాపన చేశామన్నారు. ఈ పనులన్నీ 2024 డిసెంబర్ నాటికి పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు అంకితమిస్తామన్నారు. చింతపల్లిలో రూ.24 కోట్లతో ఫిష్‌లాండ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశామని చెప్పారు.

**ఉత్తరాంధ్రకు నాలుగు వరాలు:**

దాదాపు 2,203 ఎకరాల విస్తీర్ణంలో రూ. 4,592 కోట్ల వ్యయంతో 36 నెలల్లో జీఎంఆర్ విశాఖ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ దీన్నినిర్మిస్తోంది. తొలి దశ నిర్మాణమే ఏటా 60 లక్షల మంది ప్రయాణికుల రాకపోకలు సాగించేందుకు వీలుగా ఉంటుంది. అనంతరం ఏటా 1.8 కోట్ల మంది ప్రయాణించే విధంగా దశలవారీగా సౌకర్యాలను విస్తరిస్తారు. విశాఖ భోగాపురం మధ్య రూ. 6,300 కోట్లతో 55 కిలోమీటర్ల మేర 6లేన్ల రహదారి నిర్మాణం కానుంది. రూ. 21,844 కోట్లతో వైజాగ్ టెక్‌పార్క్ అదానీ గ్రూప్ ఆధ్వర్యంలో రూ.14,634 కోట్లతో మధురవాడలో 200 మెగావాట్ల ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ టెక్నాలజీ బిజినెస్ పార్క్‌లను అభివృద్ధి చేస్తారు. తద్వారా 39,815 మందికి ప్రత్యక్షంగా మరో 10,610 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. అదానీ డేటా సెంటర్‌లో ఐటీ బూమ్ డేటా పాక్‌తో డేటా స్పీడ్ గణనీయంగా పెరగనుంది సింగపూర్-విశాఖ వరకు సముద్ర సబ్‌మెరైన్ కేబుల్ ఏర్పాటు ద్వారా ఇంటర్నెట్ బ్యాండ్ విడ్త్ ఐదు రెట్లు పెరుగుతుంది. తద్వారా భవిష్యత్తులో ఈ ప్రాంతంలో మరిన్ని ఐటీ సంస్థలు ఏర్పాటు కానున్నాయి. విశాఖలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఐటీ ఐటీ అనుబంధ భారీ స్థాయిలో హైటెక్ ఉద్యోగాల కల్పనకు సానుకూల వాతావరణం నెలకొంటుంది.

**తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టు**

జలయజ్ఞంలో భాగంగా విజయనగరం జిల్లాలో 24,710 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చంపావతి నదిపై 2005 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నాంది పలికారు. ఆయన హఠాన్మరణంతో ఈ ప్రాజెక్టు పనులు మందగించాయి. పెండింగ్ పనులను రూ. 194.90 కోట్లతో పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పించారు. పూసపాటిరేగ భోగాపురం, డెంకాడ మండలాల్లోని 49 గ్రామాల ప్రజలకు తాగునీరు 24,710 ఎకరాలకు సాగునీటితో పాటు భోగాపురం, ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన నీటిని అందించడం లక్ష్యంగా తారకరామ తీర్థ సాగరం ప్రాజెక్ట్ చేపట్టారు. 20214 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు.



మధురైలో బుధవారం మీనాక్షి అమ్మవారి చిత్తిరై వేడుకలకు అశేష సంఖ్యలో హాజరైన భక్తులు

# కుప్పకూలిన బాహుదా బ్రిడ్జి

>> దారి విస్తరణలో భాగంగా బైపాస్ మార్గం గుండా మరో వంతెన నిర్మించినప్పటికి స్థానికంగా రవాణా రంగం ఉండడంతో లారీలన్నీ ఈ రోడ్డు గుండనే ప్రయాణాలు సాగిస్తున్నాయి. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు జరుగుతున్న వేళ భారీ జనాభా రద్దీ, వాహనాల రద్దీ ఉంటుంది. కేవలం లారీ దిగబడిన సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో ప్రాణనష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్ సంఘటనా స్థలానికి చేరుకుని తాత్కాలిక రవాణా సౌకర్యం కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు. శాశ్వత వంతెన నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావులు వంతెనను పరిశీలించి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాకలెక్టర్ నిధుల నుంచి తక్షణం తాత్కాలిక రహదారి సౌకర్యం కల్పించేందుకు 40లక్షల నిధులుమంజూరు చేసినట్లు సాయి రాజ్ తెలిపారు. నూతనవంతెన నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన అంచనాలు తయారు చేసి, నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ఆర్‌అండ్‌బి అధికారులను కోరారు. జనసేన నాయకులు దాసరి రాజు ఆధ్వర్యంలో వంతెన దుస్థితిపై అక్కడే ధర్నా చేపట్టారు. నూతనవంతెన నిర్మాణానికి కాల పరిమితి తెలపాలంటూ అధికారులను డిమాండ్ చేశారు. టౌన్ ఎస్సై కె.గోవిందరావు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను బెల్లుపడ రోడ్డు గుండా మళ్లించారు. లొద్దపుట్టి విఆర్వో రుంకు భీమారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై రమేష్ ట్రాలర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలాఉండగా ఈవంతెన దుస్థితిపై 2009లోనే ప్రభాతవార్త 'ఆయుష్షు తీరిన వంతెనతో క్షణక్షణం భయంభయం' అనే శీర్షికన హెచ్చరిస్తూ కథనం కూడా ప్రచురించింది. అప్పటి నుంచి పాత జాతీయ రహదారి అధికారులు గాని, ప్రస్తుత ఆర్‌అండ్‌బి అధికారులు గాని పట్టించుకోలేదు. తిత్లీ తుపాన్ సమయంలో బెల్లుపడ వరదగట్టు కొట్టుకుపోయి నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు గట్టు నిర్మాణం చేపట్టలేదు. వరదగట్టు నిర్మాణమేచేసి ఉంటే ప్రస్తుతం ప్రమాదం నుంచి పాదచారులను, ద్విచక్ర వాహనాలను దారి మళ్లించేందుకు ఉపకమం ఉండేది. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రలో పర్యటించిన రోజు భోగాపురం ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు వచ్చిననాడే ఇటువంటి సంఘటన చోటు చేసుకోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన వంతెన నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# జగన్ రివర్స్ పాలనతో రాష్ట్రంలో సంక్షోభం: చంద్రబాబు

**మంగళగిరి, మే 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రీవర్స్ పాలన సాగుతోందని జగన్ పాలనలో అన్నీ వ్యవస్థలు భ్రష్టుపట్టిపోయి పతనావస్థకు చేరుకున్నాయని టిడిజి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తాడు.బుధవారం స్థానిక టిడిపి జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు సన్‌రైజ్ స్టేట్‌గా వెలుగొందిన ఆంధ్రప్రదేశ్ నేడు దివాళ తీసిందని జగన్‌రెడ్డి పాలనలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపి 14వ స్థానంలో ఉందని కేంద్ర సంస్థ తెలిపిందన్నారు.పెట్టుబడులు రాక పోతే యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయి? ఇది ఎవరు చేసిన పాపం చెప్పాలన్నారు.ప్రజావేదిక కూల్చివేత విధ్వంసంతో మొదటిగా జగన్ రాష్ట్రంలో రివర్స్ పాలనకు తెరతీశారన్నారు.ఏపిలో పెట్టుబడులు పెటాలంటేనే పారిశ్రామికవేత్తలు భయపడిపోతున్నారని పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ కు వెళ్ళాలని అనుకోవడం లేదు.ఎందుకంటే అక్కడి ప్రభుత్వం విధానాలను ఎప్పుడూ మారుస్తూ ఉంటుందని వేదాంత గ్రూఫ్ చైర్మన్ అనిల్ అగ్గార్ అనిల్ అగర్వాల్ అన్నారని గుర్తుచేశారు. ఏపిలో పెట్టుబడి పెట్టాలనుకున్నందుకు పశ్చాత్తాప పడుతున్నామని పలు కంపెనీ ప్రతినిధులు భవిష్యత్ మళ్లీ ఏపి మొఖం కూడాచూడడం అన్నారంటే జగన్‌రెడి అరాచకం ఏ స్థాయిలో ఉందో పడుతోందని అన్నారు.టిడిపి హాయాంలో తీసుకొచ్చిన అదానీ డేటాసెంటర్ స్టార్టప్ ఏరియి డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అమరావతి,ప్రకాశం జిల్లాలో కాగిత పరిశ్రమ,రిలయన్స్ ఎలక్ట్రానిక్ యూనిట్ తిరుపతి అమర్‌రాజా తదితర వంటి దిగ్గజ సంస్థలు కోట్లు పెట్టుబడులతో ఒప్పందాలు కుదుర్చుకుంటే జగన్‌రెడ్డి వాటిని కమీషన్ల కోసం వాటిని పొరుగు రాష్ట్రాలకు తరిమివేశారని విమర్శించారు. కియా కార్స్ టిడిపి హాయాంలో శంకుస్థాపన చేసి మొదటి కారును కూడా విడుదల చేశాం కానీ జగన్‌రెడ్డి మరోసారి ప్రారంభించారని ఎద్దేవ చేశారు.

# 'సుప్రీం'లో ఊరట

>> ర్చింది. మెరిట్ ప్రాతిపదికనే కేసు విచారణ చేపట్టాలని,దీనిపై విచారించి తుది నిర్ణయం వెలువరించాలని హైకోర్టుకు సూచించింది.ఈ మేరకు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలో ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేస్తూ ఇచ్చిన జీవోలను సవాల్ చేస్తూ హైకోర్టులో తెలుగుదేశం పార్టీ నేతలు వర్ల రామయ్య, ఆలపాటి రాజా పిటిషన్ దాఖలు చేశారు.దీనిపై అప్పట్లో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం సిట్ ఏర్పాటుపై స్టే ఇచ్చింది.హైకోర్టు నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.ఈ మేరకు స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన అనంతరం బుధవారం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏపీ ప్రభుత్వం గత ప్రభుత్వానికి సంబంధించి పలు ఆరోపణలు పరిగణనలోకి తీసుకుని విచారణకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.రాజధాని ప్రకటను ముందస్తు సమాచారంతో భూముల కొనుగోళ్లు జరిగాయని,క్యాపిటల్ సిటీ, రీజియన్‌లో భూముల కొనుగోళ్లను బినామీ పేర్లతో తెలుగుదేశ నాయకులు కొనుగోళ్లు చేపట్టినట్లు వచ్చిన ఆరోపణలపై పక్కా ఆధారాలను మంత్రివర్గ ఉపసంఘం నివేదికను రూపొందించింది.రాజధాని సరిహద్దుల నిర్ణయం జరగడానికి సృష్టం చేసింది. లంక, పోరంబోకు, ప్రభుత్వ భూముల రికార్డుల్లో భారీ అక్రమాలు గుర్తించింది.ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కోసం రికార్డులు తారుమారు చేసినట్లు నిర్ధారణ కావడంతో పాటు భూ కేటాయింపుల్లోను భారీ అక్రమాలకు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం పాల్పడినట్లు మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. 1977 అసైన్డ్ భూముల చట్టంతో పాటు 198 ఎస్సీ..ఎస్టీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించారని నిర్ధారణ అయింది.ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై పక్కా ఆధారాలున్నట్లు మంత్రి ఉపసంఘం తన నివేదికలో తెలిపింది.ఈ2014 జూన్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు భూముల కొనుగోళ్లు జరిగినట్లు ఉపసంఘం తన నివేదికలో వివరించింది.ఇందులో 4.70వేల ఎకరాల భూమిని ఇన్‌సైడర్ ట్రేడింగ్‌లో వాళ్లు కొనుగోళ్లు చేసినట్లు వివరించారు. ఈ వ్యవహారాలన్నింటిని పరిశీలించిన మీదట ప్రభుత్వం సిట్ విచారణకు ఆదేశించింది.దీనిపై టిడిపి నేతలు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.హైకోర్టు సిట్ ఏర్పాటు ఉత్తర్వులపై స్టే విధించింది.దీనిపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టు హైకోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టింది. ఆయా అభియోగాల విచారణకు సిట్‌కు అనుమతినిచ్చింది.

## ప్రకాశంలో పలుచోట్ల
# కుండపోత వర్షం

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లా పొదిలి, కొనకనమిట్ల, నాగులుప్పలపాడు మండలంలో ఉన్నట్లు ఉండి ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షంతో మిరప పంటలు, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మిరప కళ్లాల్లో రైతులు పట్టలతో కప్పుకున్నా వర్షపు నీరు కళ్ళాల్లోకి ప్రవేశించి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఎకరాకు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి పండించిన పంట గిట్టుబాటు ధర లేక ఒక వైపు అకాల వర్షాలతో మరో వైపు జిల్లా రైతాంగం అతలాకుతలమవుతున్నారు. గత రెండు రోజుల నుంచి మేఘావృతమై ఉండగా రైతులు తీసుకొని కొద్దిపాటి జాగ్రత్తలు ఏ మాత్ర ఉపయోగపడలేదు. ఒకసారి కుండపోతవర్షంతో పొలాల్లోని పంటలు పూర్తిగా పంటలు కాపాడుకునేందుకు రైతులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రభుత్వమే తమను నష్టాల భారీ నుంచి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 835197
2nd Prize Rs.7000/- 72296
3rd Prize Rs.3500/-
02058 40588 47465 48064 51711
58341 59865 60340 62883 77068
4th Prize Rs.200/-
0489 1612 2327 2571 3138 3741 5979
6594 6933 7309
5th Prize Rs.100/-
1838 2080 2731 4149 4161 4461 4481
5198 5511 8805
6th Prize Rs.50/-
0044 1890 3619 4591 6182 7453 9314
0234 2136 3756 4766 6208 7610 9364
0336 2216 3821 4850 6682 7668 9383
0490 2344 3895 4870 6881 7776 9425
0634 2355 3910 5049 7043 7867 9436
0796 2453 4006 5075 7088 7888 9492
1011 2474 4104 5200 7100 8012 9607
1045 2510 4109 5489 7134 8054 9926
1122 2758 4296 5516 7189 8601 9946
1187 2842 4297 5686 7311 8837 9988
1251 2856 4348 5694 7318 9025
1332 3029 4380 5875 7405 9078
1644 3044 4503 6012 7423 9167
1747 3169 4504 6126 7438 9209
1821 3334 4567 6149 7442 9212

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 497362
2nd Prize Rs.7000/- 90890
3rd Prize Rs.3500/-
06994 14849 21937 38855 57620
71033 73168 79236 89102 98957
4th Prize Rs.200/-
1867 2166 3348 3620 3735 4599 6020
7515 8232 8273
5th Prize Rs.100/-
0148 0871 2462 2466 2632 5215 5765
5915 8171 8864
6th Prize Rs.50/-
0106 0970 2077 3334 5453 7157 9183
0109 1062 2088 3338 5669 7403 9201
0117 1260 2193 3350 5753 7653 9242
0193 1391 2247 3683 5913 7699 9267
0286 1442 2309 3705 5976 7751 9464
0323 1525 2319 3706 6139 7829 9488
0407 1587 2326 4072 6154 7945 9538
0448 1610 2379 4201 6337 8049 9578
0490 1672 2409 4308 6349 8376 9768
0649 1714 2417 4311 6599 8567 9931
0675 1785 2658 4372 6787 8724
0770 1834 2771 4724 6873 8954
0806 1837 2959 5208 7011 9115
0859 1946 3065 5236 7053 9143
0888 2019 3177 5335 7070 9151

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 649625
2nd Prize Rs.7000/- 42441
3rd Prize Rs.3500/-
01793 02671 03915 35834 52767
58209 60789 80617 89831 95932
4th Prize Rs.200/-
2826 2903 3290 3953 4194 6447 6908
7604 8228 9208
5th Prize Rs.100/-
0657 4936 5476 6353 6687 7618 8303
9054 9080 9575
6th Prize Rs.50/-
0044 1424 3094 4052 5442 7255 9205
0171 1761 3171 4063 5894 7476 9240
0190 1958 3351 4233 5897 7539 9306
0209 2094 3373 4239 5953 7571 9376
0242 2126 3546 4250 6050 7620 9451
0253 2254 3613 4297 6415 7644 9470
0309 2442 3619 4315 6626 7719 9527
0357 2543 3670 4655 6652 7732 9535
0381 2561 3761 4698 6672 7743 9805
0502 2580 3803 5036 6684 7782 9984
0689 2635 3877 5047 6830 7873
0873 2650 3926 5051 6878 8288
1110 2773 3934 5120 6889 8291
1214 2851 3998 5271 7064 8923
1414 2856 4019 5290 7241 9150

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 428349
2nd Prize Rs.7000/- 39110
3rd Prize Rs.3500/-
08654 11200 25683 28510 39769
56584 79553 80244 84398 98923
4th Prize Rs.200/-
0379 0390 0530 2603 3085 3165 3413
4682 6008 6696
5th Prize Rs.100/-
0836 1486 3483 3587 5022 6130 7593
7709 8445 9465
6th Prize Rs.50/-
0011 1499 2840 4528 6758 7586 9391
0171 1554 3050 4757 6834 7741 9403
0301 1605 3167 4801 6869 7791 9458
0303 1675 3235 4853 6877 8316 9645
0439 1701 3290 5133 6942 8388 9706
0461 1811 3439 5138 7020 8411 9725
0486 1883 3454 5465 7067 8427 9726
0521 2072 3478 5599 7133 8472 9844
0706 2145 3505 5702 7148 8664 9852
0957 2171 3507 5750 7233 8895 9959
1080 2181 3540 5789 7252 9028
1103 2330 3681 6107 7292 9088
1110 2529 4130 6561 7410 9098
1176 2574 4295 6569 7492 9119
1323 2785 4441 6757 7506 9381

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 139853
2nd Prize Rs.7000/- 76923
3rd Prize Rs.3500/-
17439 19227 25764 45636 58912
63382 71857 84210 93967 93968
4th Prize Rs.200/-
1850 3062 3532 5697 6181 6580 6704
8176 9089 9355
5th Prize Rs.100/-
0669 2567 4442 5406 5653 5668 6701
7030 8469 9322
6th Prize Rs.50/-
0063 1695 3380 4843 7017 7892 9319
0280 1794 3414 4991 7114 8015 9369
0286 1855 3495 5186 7177 8041 9418
0443 1913 3594 5224 7185 8108 9590
0469 1992 3636 5302 7188 8209 9594
0522 2418 3731 5448 7251 8306 9649
0574 2461 3940 5477 7424 8367 9753
0644 2519 4105 5490 7475 8438 9759
0724 2690 4211 5686 7491 8461 9820
0876 2854 4219 6187 7537 8620 9913
1251 3004 4350 6547 7577 8677
1253 3162 4374 6613 7636 8784
1412 3211 4477 6620 7704 8943
1420 3237 4606 6737 7711 8979
1474 3341 4755 6869 7810 9105

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 361574
2nd Prize Rs.7000/- 84380
3rd Prize Rs.3500/-
12653 19572 46633 53523 64534
67335 72122 74453 83174 93197
4th Prize Rs.200/-
0033 5673 5927 6245 6671 6769 7123
7317 8437 9798
5th Prize Rs.100/-
1334 1797 3963 4828 5047 5133 6575
6626 8886 9429
6th Prize Rs.50/-
0003 1120 2060 3740 5433 6951 9268
0107 1129 2099 3835 5663 7040 9315
0207 1170 2153 4036 5725 7268 9318
0331 1214 2199 4237 5768 7348 9526
0361 1229 2317 4256 5885 7447 9539
0441 1359 2360 4332 5956 7600 9643
0485 1432 2458 4582 5961 7819 9681
0585 1509 2464 4665 6017 7861 9703
0621 1661 2807 4736 6140 8045 9732
0676 1796 2845 4769 6147 8089 9853
0705 1823 2972 4800 6508 8190
0865 1905 3164 4842 6542 8262
1053 1913 3286 5076 6713 8902
1103 1997 3571 5102 6803 9081
1116 2039 3739 5176 6809 9103

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 255157
2nd Prize Rs.7000/- 38558
3rd Prize Rs.3500/-
02681 20340 33925 45472 51239
57012 71008 76925 78625 79929
4th Prize Rs.200/-
1226 1501 1659 2429 3300 4484 7309
8866 9045 9846
5th Prize Rs.100/-
1215 1898 2781 3651 3737 4219 6277
7286 9210 9251
6th Prize Rs.50/-
0004 1871 3150 4524 5976 7615 9423
0037 1888 3259 4554 6229 7716 9438
0127 1926 3289 4613 6305 7729 9506
0177 1948 3312 4778 6469 7876 9524
0284 2029 3313 4935 6629 7950 9573
0293 2060 3632 5008 6667 8060 9631
0901 2155 3802 5051 7040 8085 9792
1197 2157 3817 5090 7119 8179 9878
1258 2264 3826 5148 7208 8280 9907
1434 2399 3837 5416 7214 8295 9910
1514 2511 3877 5550 7261 8335
1583 2876 4119 5759 7317 8388
1811 2904 4261 5862 7392 8720
1815 2933 4471 5887 7462 9085
1816 2977 4477 5915 7481 9193

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 785379
2nd Prize Rs.7000/- 94366
3rd Prize Rs.3500/-
05240 05580 32785 38874 46095
77599 89394 89677 93984 95486
4th Prize Rs.200/-
1818 2813 3073 3763 3986 5420 6239
6834 8956 9738
5th Prize Rs.100/-
0244 0669 0788 0915 1802 2536 4648
4833 6817 9439
6th Prize Rs.50/-
0050 1894 2533 4482 6275 7810 8973
0140 1976 2585 4572 6539 7817 9000
0211 1980 2637 4748 6661 7838 9076
0509 2011 2711 4935 6732 7944 9161
0563 2033 2757 5034 6862 8146 9309
0648 2040 2840 5152 6928 8244 9322
0969 2100 3041 5287 6946 8347 9703
1350 2176 3319 5323 6965 8383 9809
1452 2239 3547 5478 7121 8472 9870
1468 2244 3884 5550 7165 8484 9938
1536 2261 3965 5680 7257 8524
1647 2350 4115 5689 7334 8621
1699 2359 4233 5794 7506 8704
1776 2420 4403 6008 7539 8769
1833 2465 4407 6167 7575 8877

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 939329
2nd Prize Rs.7000/- 35905
3rd Prize Rs.3500/-
13043 26029 27294 31424 36879
38881 48072 58774 68187 78832
4th Prize Rs.200/-
0651 0879 1136 3189 5709 7032 8605
8637 8809 9894
5th Prize Rs.100/-
0058 3374 3881 4364 7334 8305 8360
8761 8790 9026
6th Prize Rs.50/-
0023 2162 3321 4375 6338 7513 9220
0045 2278 3402 4452 6349 7581 9297
0065 2306 3474 4466 6359 7650 9383
0228 2323 3552 4845 6653 7704 9394
0371 2469 3696 4882 6911 7974 9406
0629 2492 3731 5047 7008 8095 9508
0765 2516 3806 5139 7162 8115 9521
0835 2559 3815 5160 7196 8331 9652
1091 2689 3828 5186 7312 8363 9679
1110 2708 3946 5466 7327 8448 9710
1219 2817 3955 5679 7407 8484
1727 3184 4009 5846 7419 8527
1764 3197 4012 5912 7431 8726
1790 3231 4148 6102 7443 8943
1964 3284 4350 6158 7471 8992

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 736815
2nd Prize Rs.7000/- 56257
3rd Prize Rs.3500/-
07134 28964 29232 51822 54560
75352 76115 77761 94915 95559
4th Prize Rs.200/-
0186 1269 1468 4050 5605 5680 5834
6879 7923 8788
5th Prize Rs.100/-
0790 3096 3317 3650 3977 4865 5648
7168 8515 9092
6th Prize Rs.50/-
0023 1658 3054 4611 6445 7886 9156
0064 1745 3339 4687 6566 7967 9334
0230 2086 3583 4699 7022 8108 9453
0374 2154 3606 4771 7061 8144 9454
0404 2257 3647 4804 7083 8152 9592
0426 2259 3671 4855 7116 8179 9644
0582 2316 3735 5283 7259 8219 9659
0689 2422 3748 5367 7282 8294 9860
0884 2464 3958 5509 7293 8458 9929
1141 2500 4029 5511 7365 8492 9969
1195 2518 4118 5554 7415 8583
1398 2574 4151 5579 7448 8815
1411 2671 4319 5593 7556 8835
1613 2820 4406 5927 7658 8948
1652 2962 4456 6174 7866 8962

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:03/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 843130
2nd Prize Rs.7000/- 54425
3rd Prize Rs.3500/-
19292 21142 32305 43621 54700
65468 65835 76504 87144 98335
4th Prize Rs.200/-
0999 1414 3565 4096 4811 4913 7654
7740 9170 9547
5th Prize Rs.100/-
0723 1986 2932 3223 3483 3850 7027
8739 9647 9665
6th Prize Rs.50/-
0205 1929 3582 4786 6329 7374 8719
0328 2022 3583 4912 6342 7540 8737
0527 2151 3632 5001 6458 7687 8790
0558 2161 3647 5016 6505 7696 9242
0694 2251 3826 5212 6514 7737 9291
0937 2341 3885 5229 6590 7759 9479
1155 2371 3984 5523 6660 7964 9506
1208 2542 4189 5543 6734 8009 9621
1339 2550 4213 5657 6739 8065 9720
1523 2650 4276 5676 6871 8300 9902
1657 2970 4326 5704 6887 8314
1774 2976 4338 5826 7002 8340
1784 3104 4488 6116 7072 8402
1868 3189 4583 6118 7335 8454
1919 3503 4668 6308 7346 8691

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 742973
2nd Prize Rs.7000/- 64145
3rd Prize Rs.3500/-
18128 29298 31569 42517 53486
64889 75784 86590 86989 97811
4th Prize Rs.200/-
0525 2534 3334 4289 4579 4971 6167
6228 9195 9317
5th Prize Rs.100/-
1295 1691 2001 2070 3450 4310 4723
5127 8848 8901
6th Prize Rs.50/-
0122 1666 2975 4225 6500 8227 9398
0389 1886 3045 4256 6560 8305 9512
0429 1954 3101 4648 6669 8382 9517
0595 1981 3183 4650 6765 8573 9551
0898 2093 3406 4881 6807 8602 9579
0981 2139 3474 4931 6865 8731 9580
1100 2199 3610 5032 6936 8852 9731
1103 2352 3645 5206 6941 9054 9749
1138 2390 3738 5257 7336 9059 9952
1203 2433 3799 5464 7385 9115 9955
1270 2513 3858 5577 7678 9193
1461 2556 3904 5639 7771 9265
1478 2580 3913 5776 7798 9267
1578 2592 3955 6103 7969 9297
1590 2950 3964 6181 8034 9374

# తీవ్ర నష్టం

>> కురుస్తున్నాయి. నియోజకవర్గంలో వరి, మిర్చి, మొక్కజొన్న అధికంగా సాగు చేశారు. మొన్నటి దాకా కుడి కాలువకు నీరు విడుదల కాకపోవడంతో పంటలను ఎలా కాపాడుకోవాలని రైతులు అయోమయంలో పడ్డారు. తీరా కాలువల ద్వారా నీరు విడుదల కావడంతో పంట చేతిదాకా వచ్చింది. మిర్చి రైతుల్లో కల్లాలో మిర్చిని ఆరబోశారు. వరి రైతులు కోతలకు సిద్ధమయ్యారు. అంతా సవ్యంగా ఉందనుకుంటుండగా ఒక్కసారిగా అకాలవర్షాలు వచ్చిపడ్డాయి. మాచర్ల మండలం జమ్మలమడక, కంభంపాడు, రెంటచింతల మండలంలోని పలు గ్రామాల్లో వరి పైరు పూర్తిగా నేలకొరిగింది. వెల్దుర్తి, దుర్గి, కారంపూడి మండలాలతో పాటు రెంటచింతలలోని పలు గ్రామాల్లోని మిర్చి కల్లాల్లోకి వర్షపు నీరు చేరింది. మిర్చిని ఆరబెట్టుకునేందుకు కూడా ప్రకృతి అవకాశం ఇవ్వడం లేదు. కారుమబ్బులు కమ్ముకొని అడపాదడపా వర్షాలు పడుతూనే ఉన్నాయి. మొక్కజొన్న పంట కూడా వర్షానికి పూర్తిగా దెబ్బతింది.

**ఆపన్న హస్తానికై అన్నదాత ఎదురుచూపు:**

అకాల వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతినడంతో ఆదుకునే వారి కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గతంలో రూ. 20 వేల దాకా ఉన్న మిర్చి ధర ఇప్పుడు రూ. 10 వేలకు పడిపోయింది. మిర్చి కాయ పూర్తిగా రంగు పోవడంతో పాటు నాణ్యత లోపించడంతో ఆ మాత్రం ధరకు కూడా కొనే వారు లేకుండా పోయారు. ఎన్నో వ్యయ ప్రయాసాలతో కాపాడుకొస్తున్న పంట అకాల వర్షంతో రోజుల వ్యవధిలోనే చేజారిపోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. వ్యవసాయం యేడాదికేడాది భారంగా మారుతోందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇప్పటికే చాలా చోట్ల రైతులు వ్యవసాయం వదిలేసి పట్టణాల వైపు మళ్లారు. కొందరు రైతులు అప్పుల బాధను తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు రైతులు ప్రభుత్వ ఆదుకుంటుందని ఎదురు చూస్తున్నారు. ఇంకొందరు రైతులు మంచి రోజులు రాకపోతాయా అని గుండెనిబ్బరంతో కాలం గడుపుతున్నారు. తమది రైతుల ప్రభుత్వమనే చెప్పుకునే ఈ రాజకీయ పార్టీలు ఏ మేర రైతన్నల వెతలు తీరుస్తాయంటూ పలువురు విమర్శిస్తున్నారు.

**భారీవర్షంతో తాలు కాయలుగా మారిన మిర్చి**

మంచి ధర పలుకుతున్న మిర్చి ఇటీవల కురిసిన వర్షాలకు తాలు కాయలుగా మారాయి. అదే విధంగా నిమ్మ తోటలు నరసరావుపేట మండలంలో అత్యధికంగా దెబ్బతిన్నాయి. దీంతో పాటు బొప్పాయి, అరటి, మొక్కజొన్న పంటలు దెబ్బతిని రైతులకు నష్టం జరిగింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు మరింత నష్టాన్ని రైతులకు మిగిల్చాయి.కాయకూరల తోటలకు సంబంధించి దిగుబడి, నాణ్యత అంశాలలో రైతులకు నిరాశ మిగిలింది. దొండ, అకుకూరల తోటలు వర్షాలకు నేలవాలాయి. రైతులు అత్యధికంగా ఆశలు పెట్టుకున్న మిర్చి కళ్ళలో ఉండటంతో తడిచి పోయాయి. నాణ్యత పూర్తిగా దెబ్బ తిన్నట్లు రైతులు చెప్పుతున్నారు. వరి పంట విషయంలో సైతం ఇదే విధంగా వర్షానికి సంబంధించి సమస్యలు ఉన్నట్లు రైతులు వివరించారు. కొన్ని గ్రామాలలో ఉన్న పూల తోటలు వర్షాలకు దెబ్బతిన్నాయి. తమను ఆదుకోవాలని, పంట నష్టం అంచనా వేసి అధికారులు తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని నష్ట పోయిన రైతులు కోరుతున్నారు.

**అన్నదాత విలవిల**

**కోనసీమ బ్యూరో, మే 3, (ప్రభాతవార్త):** మండుటెండల సమయంలో రోజుల తరబడి అకాల వర్షాలు కురుస్తూ అన్నదాతలను కుదురుకోనీయకుండా చేస్తున్నాయి. అన్ని రకాల పంటలు చేతికందే తరుణంలో వర్షం, ఈదురుగాలులు విరుచుకుపడి రైతులకు తీరని నష్టాన్ని మిగులుస్తుండగా ధాన్యం సేకరణలో జాప్యం అన్నదాతలను మరింతగా వేధిస్తోంది. "తొలకరి పంట పోయింది... ఈ పంటైనా చేతికి వస్తుందని అనుకున్నాం.. చేతికి వచ్చే సమయంలో వానలు వచ్చాయి.. కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికందిన పంట కళ్లముందే తడిసిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పంట కాలం ఆశించినా దిగుబడులు రాక నష్టాన్ని చవిచూశామని.. ఈ సారి పంటలైనా నష్టాల గురించి గట్టెక్కిస్తాయని అనుకుంటే వర్షాలు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికి అందిన పంట కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం భారీ వర్షాలకు తడిసిపోయంది. ఆరబెట్టటానికి వీలు లేకుండా ఆకాశంలో మబ్బులు, వానతో ధాన్యం ఆరడం లేదని రైతులు వాపోతున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలో లక్షల ఎకరాల్లో వరి పంట కోత దశకు చేరుకున్నాయి. 40శాతం వరకు రైతులు పంటలను కోసి కల్లాల్లో ఆరబెట్టినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. అకాల వర్షాలతో ధాన్యం కల్లాల్లోనే తడిసి పోయింది. కోయకుండా మిగిలిన పంటలు పొలాల్లోనే తడిసి ముద్దయ్యాయి. చేతికి అందిన పంట కళ్ల ముందే తడుస్తున్నా ఏమి చేయలేని పరిస్థితిలో రైతులు ఉన్నారు. నిల్వ చేయటానికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో వర్షానికి ధాన్యం తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం వర్షానికి తడవకుండా ఉండేందుకు పరదాలు దొరకటం లేదని.. ప్రభుత్వం కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయటం లేదంటున్నారు. ఈ అకాల వర్షాల వల్ల ఏం చేయాలో అర్థం కావటం లేదని ఆందోళన చెందుతున్నారు. కూలీలకు అధిక డబ్బులు చెల్లించి పంటలు పండించాం.. ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు భూ యజమానులకే వర్తిస్తున్నాయని కౌలు రైతులు ఆరోపిస్తున్నారు. 90శాతం వరకు కౌలు రైతులే పంటలు పండిస్తున్నారని .. ప్రభుత్వం అందించే ఒక్క రూపాయి కౌలు రైతులకు అందటం లేదని వాపోతున్నారు.ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దళారులు క్వింటాలుకు 1100 రూపాయల నుంచి 1200 రూపాయల వరకు కొంటామంటున్నారని వాపోతున్నారు. కౌలు రైతు నాశనమైపోతున్నాడు. ఈ సంవత్సరం పంటలు నష్టపోయాం.. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వారం - వర్జ్యం

**4-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
చతుర్దశి రా.10-53; చిత్త రా.08-58
శే.వర్జ్యం ఉ.05-56 ల
తిరిగి వర్జ్యం రా.02-41 ల 04-19
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి ఉద్యోగస్తులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. వ్యాపారులకు లాభం.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** స్త్రీల వల్ల సమస్యలు. అధిక ధనం ఖర్చు చేస్తారు.

**సింహం:** ఆకస్మిక ధన లాభం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**వృశ్చికం:** ఊహించని వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండండి. ఖర్చులు అధికంగా ఉంటాయి.

**కుంభం:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు.

**మీనం:** శత్రువుల వల్ల స్వల్ప నష్ట సూచనలున్నాయి. వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# భక్తులకు వెదురుబొంగు నీళ్ల సీసాలు!

## త్వరలో తిరుమలలో అందుబాటులోకి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలలో పర్యవరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ మంచినీటి సీసాలను నిషేధించిన తిరుమల తిరుపతి దేవస్థానం వాటి స్థానంలో గాజుసీసాల నీటిని భక్తులకు అందిస్తోంది. గాజుసీసాల నీరు ధర అమాంతం 60రూపాయల వరకు విక్రయిస్తుండటంతో సామాన్యభక్తులకు భారంగా మారింది. గాజు సీసా ఖాళీది తిరిగి దుకాణాల్లో ఇస్తే 35రూపాయల వరకు భక్తులకు వెనక్కుఇస్తున్నారు. అంతేగాక గాజుసీసాలు ప్రమాదవశాత్తు క్రిందపడి పగిలిపోతున్న ఘటనలు కూడా జరుగుతున్నాయి. ప్రమాదవశాత్తు గాజుసీసా భక్తుల చేతిలోనుంచి జారిక్రిందపడితే 30రూపాయలు నష్టపోవాల్సిందే. కేవలం 10, 20 రూపాయలు ధర ఉన్న ప్లాస్టిక్ సీసాల నీరు మూడురెట్లు అధికంగా వెచ్చించి కొనాల్సి వస్తుండటంతో సామాన్యభక్తులు కొంత ఇబ్బందిపడుతున్నారు. ఇదే సమయంలో దాదాపు రెండేళ్ల తరువాత టిటిడి అధికారులు భక్తులకు అందుబాటులో ఉండేలా ఇప్పుడు వాటి స్థానంలో రాగి, స్టీల్ మంచినీటి సీసాలను భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సీసాలను భక్తులకు మరింత సులభంగా విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వాటిస్థానంలో టిటిడి అధికారులు భక్తులకు సరసమైన ధరలకు రాగి, స్టీల్ మంచినీటి సీసాలు విక్రయించేందుకు చర్యలు తీసుకుంది. వీటి ధరలుకూడా రాగినీటి సీసాలు ధర 450 రూపాయలుగా, స్టీల్ సీసాలను 200 రూపాయలకు విక్రయిస్తున్నారు. వీటిల్లో జలప్రసాదిని నీటినిపట్టుకుని సేవించేందుకు వీలుకలుగుతుంది.

తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. భక్తుల అవసరాలకు తగ్గట్లు దుకాణాలు, హోటళ్ళు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, టీ దుకాణాలు, ఇతరత్రా దుకాణాల్లో మంచినీటి గాజు సీసాల విక్రయాలు ఉన్నాయి. అయితే వీటి ధరలు అధికంగా ఉండటంతో సామాన్యభక్తులు కొంత ఇబ్బందిపడుతున్నారు.

**త్వరలో వెదురుబొంగు నీటిసీసాలు:**

సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా ఇప్పటికే తిరుపతి నుంచి తిరుమలకు వస్తున్న భక్తులు తమ వెంట ప్లాస్టిక్ నీళ్లసీసాలు తీసుకురాకుండా టిటిడి అధికారులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. తిరుమలకు ప్రధాన ప్రవేశముఖద్వారం అలిపిరి తనిఖీ కేంద్రంలో ప్లాస్టిక్ నీళ్లసీసాలు అనుమతించడంలేదు. ఇక్కడ భద్రత సిబ్బంది ఈ సీసాలను తీసి పడేస్తున్నారు.

ఇలా రోజువారీగా 30వేలవరకు ప్లాస్టిక్ సీసాలు కుప్పలుకుప్పలుగా పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ నీళ్ల సీసాలు అనుమతించక పోవడంతో భక్తులు కూడా ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తున్నారు. తమవెంట తెచ్చుకున్న స్టీల్, రాగి నీటి సీసాలను వాడుకుంటున్నారు. జలప్రసాదిని నీటిని పట్టుకుంటున్నారని టిటిడి అధికారుల సమాచారం. ఇప్పుడు ఇంకా సరసమైన ధరల్లో వెదురుతో తయారుచేసిన నీళ్లసీసాలు తీసుకువచ్చి భక్తులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వెదురుబొంగు నీళ్లసీసాలను ఒరిస్సాలో తయారుచేసి పలురకాల వాటిని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఇది సఫలీకృతమైతే భక్తులకు తాగునీటికి ఇబ్బందిపడే పరిస్థితి ఉండదు.



బుధవారం డాక్టర్ సతీష్‌రెడ్డి దంపతులకు స్వాగతం పలుకుతున్న టిటిడి అధికారులు

## భక్తిశ్రద్ధలతో పూజిస్తే గంగమ్మ ఆశీస్సులుంటాయి

### డిఆర్‌డిఓ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి

**తిరుపతి,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి చెల్లెలుగా విరాజిల్లుతున్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మతల్లిని భక్తితో పూజిస్తే అమ్మవారి ఆశీస్సులందరికీ ఉంటాయని రక్షణశాఖ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. గంగమ్మదేవతకు గత 700 సంవత్సరాలుగా జాతరలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలోనే తొలుత జాతర తిరుపతిలోనే మొదలైనట్లు ఆధారాలున్నాయన్నారు.

స్వామివారు కూడా తన చెల్లెలు గంగమ్మకు సారె ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇదే ఆనవాయితీ దేశంలో ప్రతి కుటుంబంలో అక్కచెల్లెలకు సారె ఇవ్వడం మొద లైందన్నారు. నేడు అమ్మవారి ఆలయ పునరు ద్దరణ, పున:ప్రతిష్ట కార్యక్రమాలను పీఠాధిపతులు స్వరూపానందస్వామి, విజయేంద్ర సరస్వతిలు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

ఇకపై తిరుమలకు వచ్చే భక్తులు ముందుగా తిరుపతి గంగమ్మను దర్శించుకునే ఆచారం గుర్తుతెచ్చుకుని అందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. అంతకుముందు బుధవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన రక్షణశాఖ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి దంపతులకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలకమేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఇఓ ఎం.మునికృష్ణ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి మహాకుంబాభిషేక పూజల్లో పాల్గొన్నారు. గంగమ్మను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ట్రైకార్‌కు ఇద్దరు డైరెక్టర్ల నియామకం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్) డైరెక్టర్లుగా ఇద్దరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ జారీ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలానికి చెందిన సుమర్ల సరస్వతి, సుర్లలోవరాజులను డైరెక్టర్లుగా నియమిస్తూ సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే జీవో ఆర్జీ సంఖ్య 121 ద్వారా ఆదేశాలు జారీ చేసారు. ట్రైకార్ డైరెక్టర్లుగా వీరు పదవి బాధ్యతలను చేపట్టిన నాటి నుండి రెండేళ్ళపాటు ఆ పదవిలో కొనసాగుతారని ఆ ఉత్తర్వులల్లో పొందుపర్చారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్) ఎస్టీల సంక్షేమానికి అండగా ఉంటుంది. వారికి సహకారరంగంలోను ఉపాధి అవకాశాల కల్పనకు అవసరమైన చేయూతను అందిస్తోంది. కీలకంగా గిరిజన ప్రాంతాల్లో వారిఉత్పత్తుల విక్రయం, ఇతర అంశాలకు సంబంధించి అండగా ఉంటుంది. ఈ సంస్థకు ఎస్టీ తెగలకు చెందిన వారినే డైరెక్టర్లుగా నియమిస్తోంది. తాజాగా సుమర్ల సరస్వతి, సుర్ల లోవరాజులను నియమించారు. తమ నియామకాల పట్ల వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఉపముఖ్యమంత్రి దొరకు తమ ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ మోటార్‌సైకిల్ విరాళం

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలకొండపై టిటిడి విద్యుత్‌తో నడిచే వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇందులో భాగంగా వాహనాలను విరాళంగా ఇచ్చే దాతలు కూడా విద్యుత్ వాహనాలను టిటిడికి అందిస్తున్నారు. బుధవారం తిరుపతి గాయత్రి ఆటోమోటివ్‌కు చెందిన రవి 1.08లక్షలు రూపాయలు విలువైన బగస్ సి 12ఐ మాక్స్ మోటారుసైకిల్‌ను విరాళంగా అందించారు.

## రేపు పున్నమి గరుడసేవ

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** పున్నమి సందర్భంగా శుక్రవారం సాయంత్రం తిరుమలలో వెంకన్న గరుడసేవ జరగనుంది. ప్రతినెలాపౌర్ణమి వేళ ఏడుకొండలవాడు తనకెంతో ఇష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని మాఢవీధుల్లో భక్తులకు దర్శనమిస్తాడు. సర్వాలంకార భూషితుడై మలయప్ప స్వామి గరుడవాహనంపై భక్తులను కటాక్షించనున్నాడు.

## ఉత్తరాంధ్ర ద్రోహిగా జగన్‌రెడ్డి మిగిలిపోతారు

### -అచ్చెన్నాయుడు



**మంగళగిరి, మే 3, ప్రభాతవార్త :** విశాఖలో 40వేల కోట్ల విలువైన భూములను దోచుకున్నారు. నాడు ఉచిత ఇసుక నేడు బకాసురుల్లా బొక్కేస్తున్నారు. రూ.10వేల కోట్లు దోచుకొని ఉత్తరాంధ్ర ద్రోహిగా సిఎం జగన్మోహనరెడ్డి మిగిలిపోతారని ఏపి టిడిపి అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తన అవలక్షణాలను ఎదుటివారికి అంటగట్టడం జగన్‌రెడ్డి నైజం, దోచుకో పంచుకో తీసుకో అనే దోపిడికి నిలువెత్తు రూపం జగన్‌రెడ్డి అని ఘాటుగావిమర్శించారు. నాసిరకమైన మద్యాన్ని ప్రజలపై రుద్దుతూ రూ.41వేల కోట్లు మింగేశారని, గనులు దోచేస్తున్నారు. కొండలు కొల్లగొడుతున్నారని భూములు స్వాహా చేస్తున్నారని మండిపడ్డాడు. దొరికినంతా దోచుకుంటూ రాష్ట్రాన్ని గుల్లచేస్తూ ప్రతిపక్షాలపై నిందలేయడం అలవాటై పోయిందని విమర్శించాడు. దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నారని, పోలవరం నాశం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని నీర్వీర్యం చేశారని ఆరోపించారు. సిఎం జగన్ విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పరోక్షంగా సహకరిస్తున్నాడని ఆరోపించారు. విశాఖ రైల్వే జోన్ లేదు, భోగాపురం ఎయిర్ పోర్టు భూముల్లో 500 ఎకరాలు కొట్టేయడానికి రిజర్వ్ చేసుకున్నాడని ఆరోపించారు. రుషికొండను బోడిగుండు చేశాడు. పోర్టులను ధారాదత్తం చేస్తున్నారు. జీఓ నెం.3ద్వారా ఆదివాసీల ప్రయోజనలాకు గండి కొట్టాడని విమర్శించారు. విద్యుత్ ప్లాంట్ల పేరుతో 75వేల ఎకరాల ఆదివాసీలయు భూముల కబ్జాకు తెరలేపారన్నారు. ఈ రకంగా దోచుకోవడం ద్వారా సిఎం జగన్‌రెడ్డి ఉత్తరాంధ్ర ద్రోహిగా మారారన్నారు. పేదలకు రూ.10లు ఇచ్చి, రూ.100 కొట్టేస్తున్నాడు. రూ.6లక్షల కోట్లు అప్పుచేసి 4ఏళ్లల్లో రూ.2లక్షల కోట్లే డిబిటికి ఇచ్చారు. మిగిలిన రూ.4 లక్షల కోట్లు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు పన్నులు, చార్జీలు, ధరలు పెంచకండా తక్కువ బడ్జెట్‌ఉన్న మూడేళ్లలో సంక్షేమానికి రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. జగన్‌రెడ్డి పన్నులు, చార్జీలు, భారాలు వేసి నాలుగేళ్లలో రూ.2లక్షల కోట్లు ఇచ్చాడు. అమ్మఒడి రూ.13వేలు.... నాన్న బుడ్డి రూ.72వేల కొట్టేశారని ఎద్దేశాచేశారు. డ్రైవర్లకు రూ.10వేల ఇచ్చి పోలీసులు, ఆర్టీవోల జరిమానాలు, మద్యం రేట్లు, డీజిల్ రేట్లు పెంచి రూ.లక్ష కొట్టేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నిస్తున్నాడని బాబాయ్ గొడ్డలి వేటును గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని అచ్చె న్నాయడు ఆరోపించారు.

## దుర్గగుడి సూపరింటెండెంట్ ఇంటిపై ఎసిబి దాడి

### పటమట సబ్‌రిజిస్ట్రార్ ఇంటిపై కుడా!



దుర్గగుడి కార్యాలయ సూపరింటెండెంట్ ఇంటిలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్న దృశ్యం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న సమాచారాన్ని అనుసరించి విజయవాడ దుర్గగుడి కార్యాలయ సూపరిండెంట్ వాసా నగేష్‌పైన అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. వాసా నగేష్‌పై గత కొద్ది కాలం నుంచి ఆర్ధికంశాలకు సంబంధించి పలు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఎసిబి యాప్‌కు సైతం ఈ ఆరోపణలు వెళ్లాయి.

వీటన్నింటి పరిశీలించిన తరువాత డిజిపి రాజేంద్ర నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎసిబి అధికారులు రంగంలోకి దిగారు. వారు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో వాసా నగేష్‌కు చెందిన కుమ్మరి పాలెంలోని లోటస్ లెజెండ్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెంబరు ఎఫ్-34 దాడులు ప్రారంభించారు. దుర్గగుడిలోని వాసా నగేష్ కార్యాలయంలోను ఎసిబి దాడులు నిర్వహిస్తోంది. ఆయనకు, ఆయన బంధువులకు చెందిన తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని బంధువుల ఇళ్లలోను ఎసిబి సోదాలు జరుగుతున్నాయి, ఈ సందర్భంలో మరొక విషయం వెలుగులోకి వచ్చింది. ఎవో నగేష్ ఈ రోజు ఎసిబి దాడులు జరుగుతాయనే సమాచారం ముందస్తుగానే తెలిసినట్లుగా నేటి నుంచి నాలుగు రోజు సెలవు పెట్టారు, ఈ అంశంపైన ఎసిబి అధికారులు వాకబు చేస్తున్నారు. ఇదే సందర్భంలో పటమట సబ్ రిజిస్ట్రార్ రాఘవరావు కార్యాలయంలోను ఎసిబి సోదాలు నిర్వహిస్తుంది. రాఘవరావుపై ఆదాయానికి మించిన ఆస్తులు కలిగివున్నారనే ఆరోపణలున్నాయి.

ఆయన కుడా సోదాలు సమాచారం ముందే తెలిసినట్లు సెలవుపై వెళ్లడం అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ అంశాన్ని ఎసిబి అధికారులు తీవ్రంగానే తీసుకుంటున్నారు. వారి సెలువు యాదృశ్చికమా? ఎవ్వరైనా తమ శాఖ నుంచి సమాచారాన్ని అందించారా ! అనే విషయంపైన ఎసిబి అధికారులు దృష్టి పెట్టారు.

## వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

### నేడు స్వామివారి తిరుకల్యాణోత్సవం



**జగ్గయ్యపేట, మే 3, ప్రభాతవార్త :** ఉత్తర భారతదేశంలో పాంచనరసింహ క్షేత్రాల్లో విశిష్టమైన పౌరాణిక, చారిత్ర ప్రాశ్చత్యం కలిగివున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనృశింహుని దేవస్థానంలో ఈనెల 4వ తేదీ రాత్రి గం.12లకు శ్రీభూనీళా సమేత శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం జరుగనుంది. దివ్యశక్తి స్వరూపునిగా, సకల రుగ్మతలను రూపుమాపే ఖడ్గధారిగా, విశ్వవైద్యునిగా భక్తుల సేవలను అందుకునే యోగానంద నృసింహుని దర్శనం పాపవినాశం అనేది అత్యంత ప్రాచీనమైన వేదాద్రి క్షేత్ర విశిష్టత. సుప్రసిద్ధి పంచనారసింహ క్షేత్రాల్లో విశిష్టమైన, అతిప్రాచీనమై, పావనకృష్ణ నదీ తీరాన యోగానంద లక్ష్మీనరసింహునిగా కొలువుదీరిన దివ్యమైన పుణ్యక్షేత్రం వేదాద్రి క్షేత్రం. విజయవాడ- హైదరాబాదు ప్రధాన రహదారిలో జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు కూడలికి 10 కిలోమీటర్ల దూరంలో వేదాద్రి గ్రామంలో పవిత్ర కృష్ణా నది ఒడ్డున ఈక్షేత్రం వుంది. పంచనారసింహ క్షేత్రంగా (జ్వాలా, సాలగ్రామ, వీర, యోగానంద, లక్ష్మీనరసింహమూర్తులను) పూజిస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా ఇతర రాష్ట్రాలు, నలుమూలల నుండి భక్తులను ఆకర్షిస్తూ ఈక్షేత్రం ప్రఖ్యాతి చెందింది.

ఈక్షేత్రానికి పౌరాణిక చారిత్రక ప్రసిద్ధికూడా వుంది. గాలి, పీడ, దడుపు, నైరాశ్యం, నిస్తేజమైన జీవనం, కఠికదారిద్రం, నిద్రలేమి, అశాంతి, అవివాహంతో పాటు సంతాన యోగం ఇంకా లభించని వారు ఈక్షేత్రానికి విచ్చేసి రాత్రిళ్ల నిద్రచేసిన వెంటనే రుగ్మతలు, బాధలు తొలగించుకుని నిర్మలమనస్కులై వెళతారనేది ఇక్కడ దైవిక శాసనం. దేవాదాయ శాఖ తరపున కార్యనిర్వహణాధికారి కె నాగరాజు పాలనా వ్యవహారాలు నిర్వహిస్తున్నారు. ప్రతి నిత్యం పూజాకార్యక్రమాలు ఉదయం గం.11లకు శ్రీస్వామివారి తులసీ సహస్ర నామార్చన, రాత్రి గం.7.30లకు అమ్మవారికి కుంకుమ సమస్రనామార్చన, అష్టోత్తర నామార్చన నిర్వహిస్తారు. యాత్రికులకు బసచేయుటకు దేవాలయంలో గదుల వసతి కల్పించారు.

**తిరుక్కళ్యాణ మహోత్సవానికి ముస్తాబు**

స్వామివారి తిరుక్కళ్యాణ మహోత్సవాన్ని గురువారం రాత్రి వైభవంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు పూర్తి చేనట్లు ఇఒ కె నాగరాజు తెలిపారు. ఈనెల 7వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. రాత్రి అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలను దేవస్థాన అర్చకులు వేదాంతం శేషాచార్యుల పర్యవేక్షణలో వాసుదేవా చార్యుల యాగ్నికంలో అర్చకస్వాములు శ్రీభూనీళా సహిత యోగానంద లక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్స వా లను నిర్వహిస్తున్నట్లు ఇఒ నాగరాజు తెలిపారు. భక్తులు క్షేత్రానికి కుటుంబాలతో విచ్చేసి స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## అన్నదాత గోడు ఆలకించేదెవరు?



**కాకినాడ బ్యూరో, మే 3, (ప్రభాతవార్త):** బిక్కవోలు మండలంలో మామిడి, వరి, పంట రైతులు అకాల వర్షాలకు విపరీతంగా నష్టపోయారు. వరి పంటకు ఎకరాకు రూ.40వేలకు పైబడి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి వర్షం వచ్చి పంట పాడు అయ్యి రైతు కంట నీరు మిగిల్చింది. భూమిని నమ్ముకొని రైతుల వద్ద కౌలుకు తీసుకుని ఆరుగాలం శ్రమించిన కౌలు రైతులు ఈ రకంగా నష్ట పోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చుకోవాలో అర్థం కాక తలలు పట్టుకొంటున్నారు. చేలో ఉన్న పంట చేలో, కళ్ళంలో ధాన్యం కళ్ళంలో తడిసి ముద్ద అవుతుంటే ఏమీ చెయ్యలేని నిస్సహాయ పరిస్థితిలో రైతు ఉన్నాడు. ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా నిబంధనలు సడలించి, ఆర్థికంగా రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం అన్ని రకాల పంటలను నష్ట పర్చింది. అసలే అంతంత మాత్రంగా ఉన్న కౌలు రైతుల జీవితాలు ఇప్పుడు రైతులకు నష్టాలు ఎలా చెల్లాంచాలని ఆందోళన చెందుతున్నారు.

## రాజీవ్‌నగర్ పట్టాల బాగోతంలో సూత్రధారులెవరు?పాత్రధారులెవరు?

### ఎంఎల్‌ఏ ఆదేశించే వరకు అధికారులకు తెలియలేదా?

### విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందా?



శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో ఉన్న రాజీవ్‌నగర్ దృశ్యం

**శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్‌లో పేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇంటి పట్టాలు, ఇంటి నిర్మాణాల్లో కొందరు రాజకీయ నాయకుల జోక్యంతో కోట్ల రూపాయల కుంభకోణం చోటు చేసుకుంది. ఓవైపు విచారణలు మరో వైపు నివేదికలు ఇంకో వైపు విచ్చల విడిగా అమ్మకాలు సాగుతున్నాయి. ఈ విషయాలు స్థానిక శాసనసభ్యుడు అధికారుల దృష్టికి తెచ్చేవరకు అధికారులకు తెలియదా? అనేది నేడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా విచారణ నిష్పక్షపాతంగా సజావుగా పూర్తి స్థాయిలో జరుగుతుందా? అనేది చర్చనీయాంశంగా మారింది. ఓ చిరుద్యోగి వద్ద సుమారు 2వేల పట్టాలు బయట పడ్డాయంటే ఈ ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఎంత వరకు సద్వినియోగం అయ్యాయో ఆ ముక్కంటీశునికే ఎరుక. రాజకీయ నాయకులు నాటి పాలకులు మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ అన్నపూర్ణమ్మ మొదలుకొని నేటి ఉద్యోగి అల్లూరయ్య వరకు అలాగే నాటి రెవెన్యూ అధికారి సురేంద్రబాబు నుంచి జరీనా వరకు రాజీవ్ నగర్ భూములను అడ్డుపెట్టుకొని ఇటు రెవెన్యూ అధికారులు అటు రాజకీయంగా ఏ పార్టీ అధికారంలో ఆ పార్టీ నాయకులు లబ్ధిపొందుతున్నారన్నది జగమెరిగిన సత్యం.

**రాజీవ్‌నగర్‌లో ఏం జరుగుతుంది?**

శ్రీకాళహస్తిలోని నిరుపేదల కోసం 2006-2007లో కోట్లు వెచ్చించి సేకరించిన 295 ఎకరాల స్థలం నాటి పాలకుల మంచితనంతో కొందరు కౌన్సిలర్లకు వరంగా మారింది. కొందరు అధికారులకు కల్పతరువుగా మారింది. ఈ భూములను అడ్డుపెట్టుకొని కొందరు రెవెన్యూ అధికారులు కోట్లు కుమ్మరించుకుంటున్నారు. నేడు శాసనసభ్యుడు ఆదేశించారని రెవెన్యూ, మున్సిపల్, పోలీసు అధికారులు హఠాత్తుగా రంగంలో దిగి ఓ చిరుద్యోగి వద్ద సుమారు 2వేల పట్టాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అయితే శాసనసభ్యుని పేరుతో కొందరు మీడియాకు చెందిన వ్యక్తులు విచ్చల విడిగా సాగించిన వ్యాపారంపై ఎంఎల్‌ఏ స్పందన ఏమిటనే విమర్శలు కూడా వినబడుతున్నాయి. వీటిమీద విచారణజరపరా? అని గుసగుస లాడుతున్నారు. 2007లో అప్పటి శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు హయాంలో భూసేకరణ జరిగింది. సుమారు 7వేల మందికి పట్టాలు జారి చేసారు. ఆయన ఉదాసీన వైఖరితో అప్పటి కౌన్సిలర్లు కొందరు తమ అవినీతి పంజాను విసిరారు. ఒక్కొక్కరు వందకు తక్కువ కాకుండా ప్లాట్లు తమ బంధువులు, సన్నిహితుల పేర్లతో నమోదు చేసుకొని రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని సంపాదించుకొని తరువాత ఐదేళ్ల పాటు అమ్మకాలు సాగించి కోట్లు జేబులు నింపుకున్నారు. ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీ ముసుగులో కొందరు దళారులు తమ పబ్బం గడుపుకుంటున్నారు. సుమారు ఐదారేళ్లుగా అల్లూరయ్యలాంటి ఉద్యోగులు రాజీవ్ నగర్‌లో విచ్చలవిడిగా పట్టాలను రెవెన్యూ సహకారం లేకుండా సాగిస్తున్నారా?అనేది డాలర్ల ప్రశ్న. శ్రీకాళహస్తిలో 2007 నుంచి విచ్చల విడిగా రాజీవ్ నగర్ వేదికగా సాగుతుంది. నాటి పరిస్థితి ఎలా ఉన్నా నేడు జగనన్న కాలనీల పేరుతో కొందరు అధికార పార్టీ నాయకుల పేర విచ్చల విడిగా ఎలాంటి కాగితాలు లేకుండా ప్లాట్లు అమ్ముతున్నారు. మరి ఈ విషయం శాసనసభ్యునికి తెలియకుండా సాగుతాయా? అనే చర్చ చోటు చేసుకుంది. నిత్యం రాజీవ్ నగర్, జగనన్నకాలనీల్లో ఆక్రమణలు, అమ్మకాలు సాగుతుంటే ఎందుకు పట్టించుకోలేదనే విమర్శలు లేకపోలేదు. ఈ తతంగంలో రెవెన్యూ శాఖ సహకారం లేకుండా సాగుతుందా? రెవెన్యూ సహకారం లేనిదే విద్యుత్ కనెక్షన్లు ఎలా వస్తాయి? మున్సిపల్ సహకారం లేనిదే సాగుతుందా? అయితే రెవెన్యూ అధికారులకు ఉన్న ఫళంగా 'రాజీవ్‌నగర్ అవినీతి కంపు కొట్టిందా? అనేది చర్చనీయాంశంగా మారింది. శాసనసభ్యుడు చెబితే దాడులు చేసామని చెబుతున్న అధికారులకు వాస్తవాలు తెలియలేదా? రెవెన్యూ అధికారులు మరి ఏం విధి నిర్వహిస్తున్నట్లు? ఇప్పటికైనా పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందా? ఒక్క అల్లూరయ్యకే విచారణ పరిమితం చేస్తారా? లేక నిజమైన అక్రమణ దారుల భాగోతాన్ని అధికారులు బయట పెడతారా? లేక మాకు సంబంధం లేదని చేతులు దులుపుకుంటారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

## తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 3 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం ప్రస్తుత వేసవి సీజన్‌లో రైల్వే శాఖ వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**విశాఖ-సికింద్రాబాద్-విశాఖ ప్రత్యేక రైళ్లు :**

విశాఖ పట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 28 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7:00 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 04 నుంచి జూన్ 29 వరకు ప్రతి గురువారం సాయంత్రం 7:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

**భువనేశ్వర్-తిరుపతి-భువనేశ్వర్ ప్రత్యేక రైళ్లు :**

భువనేశ్వర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 02809 ప్రత్యేక వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 06నుంచి జూన్ 24వరకు ప్రతిశనివారం మధ్యాహ్నం 1:30 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02810 ప్రత్యేక వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 నుంచి జూన్ 25 వరకు ప్రతి ఆదివారం రాత్రి 8:15 గంటలకు తిరుపతినుంచి బయల్దేరి మరుసటిరోజు సాయంత్రం 5:25గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది.

మార్గ మధ్యలో ఈ రైళ్లు ఖుర్దారోడ్, బలుగాన్, బరంపురం, పలాస, శ్రీకాకుళం, విజయనగరం, దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషణ్లలో నిలుస్తాయి.

వార్త

నీటివల్ల శరీరం, సత్యం వల్ల మనస్సు, తపస్సు వల్ల జీవాత్మ, తత్వవిజ్ఞానం వల్ల బుద్ధి పరిశుభ్రమవుతాయి.

-మనువు

# కాలుష్యకాసారంలో నగరాలు!

ఊదురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లు ఉంది కాలుష్యం విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూటవిషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలు చేస్తున్నా,ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నట్టు చెప్తున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యంచేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండళ్లను ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసు కుంటున్నారు. అయినా ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయో త్పత్తిలో అరవైశాతం ఆరువందల పట్ట ణాలలో కేంద్రీకృ తమై ఉందంటే ఇక నగరాల ప్రాధా న్యత ఎంతగా ఉందో వేరే చెప్పక్కర్లేదు. వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఈ కారణంగానే వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామ జనాభా తగ్గిపోతుండగా పట్టణ జనాభా అందుకోలేనంతగా పెరిగిపోతున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా 28.5 కోట్లు కాగా ఇప్పుడది నలభై,యాభైకోట్లకు చేరుకున్నది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు, మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేసినా పెరుగుతున్న అవసరాలను, జనాభాను అవి అందుకోలేకపోతున్నాయి. 1951లో జనాభాలెక్కల ప్రకారం మనదేశంలో కేవలం ముప్పైఆరు కోట్లు మాత్రమే. ప్రస్తుతం మన దేశజనాభా 142కోట్ల 86లక్షలకు చేరుకొని ప్రపంచంలోనే చైనాను మించి మొదటిస్థానంలోకి చేరుకొన్నది. పెరుగుతున్న జనాభాతో పాటు సమస్యలు పెరిగిపోతున్నాయి. నగరాలపై ఒత్తిడి పెరుగుతున్నది. ఒక నిర్దిష్టమైన ప్రణాళికలంటూ ఏమీ లేకుండా ఇష్టానుసారంగా కొత్తకొత్త కాలనీలు వెలుస్తున్నాయి. దాదాపు దేశంలోని అన్ని నగరాల్లోనూ ఇదే పరిస్థితి. పాలకులు ఎంత ప్రయత్నం చేసినా వలసలను నిరోధించలేకపోతున్నారు. అమెరికాలో చదరపు మీటరుకు 34మంది ఉంటే మనదేశంలో 425మందికి పైగా ఉన్నారు. భారత్‌లో ఆరు మెట్రో నగరాల్లో హైదరాబాద్, చెన్నై,ఢిల్లీ, ముంబాయి,బెంగళూరు, కోల్‌కతాలలో ఒక ప్రైవేట్‌సంస్థ నిర్వహించిన సర్వేలో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం, గాలి, నీటి నాణ్యతలు, అటవీ విస్తీర్ణం, పచ్చదనం వాతావరణంలో మార్పులు,చెత్తనిర్వహణ ప్రాతిపదికగా ఈసర్వే నిర్వహించారు. విస్తరణ తదితర అంశాల్లో నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడంతో తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నట్లు వెల్లడయింది. ప్రధానంగా నగరాల్లో వాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తున్నదని హెచ్చరించింది.చెన్నై, కోల్‌కతా, ముంబాయిలలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉంటే తర్వాత స్థానంలో పారిశ్రామిక కాలుష్యం ఉంది. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది.పరిశ్రమల కారణంగాఅక్కడ వాయుకాలుష్యం తీవ్ర స్థాయిలోకి చేరినట్లు సర్వేలో బయటపడింది.వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలోఉంది. నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ము పేర్కొనడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ మహానగరంలో ఈ వాయుకాలుష్యంతో పాటు నీటికాలుష్యం కూడా చోటు చేసుకుంటున్నది. నగర శివారులో ఉన్నపరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకపోవడం దురదృష్టకరం. మరో పక్క విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలను శుద్ధిచేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగా ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతం కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. గతంలో పాలకుల నిర్వాకం కారణంగా మూసీతో పాటు ఎన్నో చిన్ననీటి వనరులు కాలుష్య కాసారాలుగా మారిపోయాయి.మూసీకాలుష్యం విస్తరించేకొద్దీ ముందు జల చరాలు,ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారే ప్రమాదాలున్నాయి. ఇలా ఒక్క హైదరాబాదేకాదు అటు విజయవాడ, గుంటూరు, తదితర ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. భారతదేశంలో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లుఅధికంగా ఉండడంతో శ్వాస సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక రోగాల బారినపడుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా భావితరానికి ప్రతినిధులైన బాలల బతుకులు ఈ వాయు, నీటి కాలుష్యం చిదిమేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాయుకాలుష్యం మనిషికే కాదు. దేశ సుసంపన్నమైన చరిత్ర సంస్కృతులకు ప్రతీకలుగా భాసిల్లుతున్న వారసత్వ కట్టడాలకు కూడా ముంపు ముంచుకొస్తున్నదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలుపంచుకోలేకపోతే జాతీయ మానవాభివృద్ధి పథంలో పయనం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు మనసుపెట్టి అర్థం చేసుకోవాలి.

# అవినీతి ఆరోపణలు,ప్రత్యారోపణల నిగ్గు తేలేదెలా?

**కోట్ల రూపాయల సంపదతో తులతూగుతున్న కుబేరులు, ఘోర నేరచరిత్ర కలిగిన వారే అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా ప్రవేశిస్తున్నారు.ఘోర నేరాభియోగాలను మోస్తున్న వారి నుండి నేరరహిత ఆదర్శ సమాజ నిర్మాణం ఎలా జరుగుతుందో తెలియక బుద్ధిజీవులు విస్తుపోతున్నారు. ఈ పరిణామాల పట్ల సచ్ఛీలురెంతో మంది తమకు పాలనా నైపుణ్యాలున్నా ప్రజలకు సేవ చేయాలనే బలమైన కోరిక ఉన్నా ఎన్నికల్లో గెలవడానికి అవసరమైన నేరచరిత్ర లేక, కోట్లరూపాయల సంపదలేక చట్టసభల్లోకి ప్రవేశించలేకపోతున్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్‌లో ప్రజాస్వామ్యంవైపు ధనస్వామ్యం మరోవైపు నేర ప్రపంచం చేతుల్లో బందీగా మారి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతుందేమోననే భయాందోళనలు పెచ్చుమీరుతున్నాయి.**



డాక్టర్ నీలం సంపత్

ఆధునిక ప్రపంచంలో అన్ని పాలనా విధానాలలో కెల్లా అత్యంత మేలైన పాలనా విధానం నిర్ద్వందంగా ప్రజాస్వామ్యమే. ప్రజల ద్వారా, ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజలే ఎన్నికల ద్వారా తమను తామే పాలించుకునే పాలకులను ఎంపిక చేసుకునే రాజ్యాంగపరమైన వెసులుబాటు కలిగిన ఈ పాలనా వ్యవస్థలో భాగంగా కొనసాగుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు పరస్పరం ఒకరిపై మరొకరు చేసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతి ఆరోపణల తీరుతెన్నుల్ని పరిశీలించినప్పుడు 75 వసంతాల తర్వాత ప్రజాస్వామ్యం మళ్లీ ప్రయోగశాలలలోకి నెట్టి వేయబడుతుందేమోననే భయం కలుగుతోంది. ఎన్నికల నిర్వహణ వ్యవస్థ ప్రతిష్టకు మచ్చ తెచ్చే విధంగా ఎన్నికల్లో గెలుపు కోట్లరూపాయల ఖర్చులతో కూడినదిగా చట్టసభల్లోకి నిరుపేదలూ, మధ్యతరగతుల వారికి దారులు మూసుకుపోతున్నాయి. ఫలితంగా కోట్ల రూపాయల సంపదతో తులతూగుతున్న కుబేరులు, ఘోర నేరచరిత్ర కలిగిన వారే అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా ప్రవేశిస్తున్నారు.ఘోర నేరాభియోగాలను మోస్తున్న వారి నుండి నేరరహిత ఆదర్శ సమాజ నిర్మాణం ఎలా జరుగుతుందో తెలియక బుద్ధిజీవులు విస్తుపోతున్నారు. ఈ పరిణామాల పట్ల సచ్ఛీలురెంతో మంది తమకు పాలనా నైపుణ్యాలున్నా ప్రజలకు సేవ చేయాలనే బలమైన కోరికఉన్నా ఎన్నికల్లో గెలవడానికి అవసరమైన నేరచరిత్ర లేక, కోట్లరూపాయల సంపదలేక చట్టసభల్లోకి ప్రవేశించలేకపోతున్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్‌లో ప్రజాస్వామ్యంవైపు ధనస్వామ్యం మరోవైపు నేర ప్రపంచం చేతుల్లో బందీగా మారి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతుందేమోననే భయాందోళనలు పెచ్చుమీరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంతోపాటు మరో పదమూడు రాష్ట్రాలు సాక్షాత్తూ ఈ దేశ ప్రధాని ఈ దేశ ప్రజల సంపదను ప్రైవేటీకరణ పేరుతో అంబానీ, అదానీ లాంటి తన స్నేహితులకు అప్పణంగా అప్పగిస్తున్నాడని ఆరోపిస్తున్నాయి. బిజెపి పాలనలోనున్న ఓ రాష్ట్రం 40శాతం కమిషన్‌లతో నడుస్తుందనే ఆరోపణలు వెలువెత్తడమే కాదు. సదరు ప్రజాప్రతినిధులలో ఒకరిద్దరిపై చర్యలు తీసుకోకతప్పలేదు. తెలంగాణ రాష్ట్రంలోని బిజెపిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దళితబంధు లాంటి పథకంలో 30 శాతం కమిషన్‌లతో శాసనసభ్యులే అవినీతి వ్యవహారాన్ని నడిపిస్తున్నారని సాక్షాత్తూ ముఖ్యమంత్రే ఆక్షేపించిన వైనాన్ని గమనించండంటూ చెప్పడాన్ని బట్టి ఆయా రాష్ట్రాలలో ప్రజాప్రతినిధులే ఆర్థిక అసమానతలకు పాల్పడుతూ ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారనే సంకేతాలనిచ్చేవేనని చెప్పకతప్పదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తన ప్రత్యక్ష పర్యవేక్షణలో విధులను నిర్వర్తించే ఈ.డి, సిబిఐ, ఐ.టి లాంటి నేరపరిశోధన సంస్థలతో దాడులు చేయిస్తూ అక్రమ కేసులతో తమ ప్రభుత్వాలను భయభ్రాంతులకు గురిచేస్తూ తమ పార్టీలకు చెందిననాయకులను ప్రజాప్రతినిధులను బెదిరిస్తూ, కోట్లరూపాయల ముడుపులతో ఉన్నత పదవులతో ప్రలోభపెడుతూ తమ ప్రభుత్వాలను కూలదోయడానికి కుట్ర చేస్తుందనే ప్రతిపక్ష పార్టీలు వాదిస్తున్నాయి.ఇకప్రతిపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలలో రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్న గవర్నర్లు ప్రజాప్రభుత్వాలను అస్థిరపరుస్తున్నారనే ఆరోపణలు షరా మామూలే. ఇక నిన్నటికి నిన్న కేంద్ర హోంశాఖామాత్యుల తెలంగాణ రాష్ట్ర పర్యటనను ఉటంకిస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పులివేట మొదలైందని రాష్ట్ర ప్రభుత్వం దాని వేటకు వేటు దూరంలో ఉన్నదని చేస్తున్న ప్రకటనలు ఫెడరల్ స్ఫూర్తికి భంగం కలిగించేవే.మరోవైపు ప్రధాన మంత్రి రాష్ట్రాల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, అది జరగాలంటే కేంద్రంలో,రాష్ట్రంలో ఒకేపార్టీ ప్రభుత్వం



ఉండాలని వాదిస్తుండడాన్ని బట్టి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల పట్ల కేంద్ర వైఖరి స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల నేతృత్వంలో కొనసాగుతున్న రాష్ట్రప్రభుత్వాలను కేంద్రం వేటాడుతుందో, కాపాడుతుందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఇకపోతే డబుల్ ఇంజన్ సర్కార్ కొనసాగుతున్న రాష్ట్రాలలో బుల్‌డోజర్ సంస్కృతితోపాటు పోలీస్ రాజ్యం స్వైరవిహారం చేయడం ద్వారా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని పాలనానిపుణులతోపాటు హక్కుల ఉద్యమకారులు వాపోతున్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రతిపక్షమే లేకుండా చేస్తున్న ప్రయత్నాలు ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వపెద్దలు వివిధ సందర్భాల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన అనేకమంది శాసనసభ్యులు తమతో టచ్‌లో ఉన్నారనే ప్రకటనలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పదుల సంఖ్యలో ప్రతిపక్ష శాసనసభ్యులను తమ పార్టీలో చేర్చుకుని తాముచేస్తున్న అభివృద్ధి చేత ఆకర్షితులైన వారే తమ ప్రభుత్వంలో భాగస్వాములవుతున్నారని చేస్తున్న ప్రకటనలు రాజకీయాల్లో దిగజారుతున్న విలువలకు నిలువెత్తు ఉదాహరణగా చెప్పకతప్పదు. ఈ చర్యలకు అదనంగా ఈ దేశ ప్రధాని, హోంశాఖామాత్యులతో సహా కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు తెలంగాణ రాష్ట్రంతోసహా ఇంకా అనేక ప్రతిపక్ష పార్టీల పాలనలో కొనసాగుతున్న రాష్ట్రాల్లో కుటుంబాల పాలన కొనసాగుతుందనీ, ఆయా రాష్ట్రాల ప్రజలను పాలకులే వివిధ రకాల కుంభకోణాలలో నిలువునా దోపిడీ చేస్తున్నారనీ ఆరోపిస్తూ వారి కోసం జైళ్లను సిద్ధం చేస్తున్నామని ప్రకటనలు చేస్తుండడం గమనార్హం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ పత్రికలూ, ప్రసార సాధనాలతోపాటు ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా సైన్యంతో తమకు అనుకూలమైన కథనాలను వండివారుస్తూ పరస్పరం ఒకరిపై మరొకరు ఆరోపణల బురద జల్లుకునే క్రమంలో ఉపయోగిస్తున్న భాషను సభ్య సమాజం అసహ్యించుకుంటున్నా ఆయా పార్టీల అధినేతలు మాత్రం వారిని సెహభాష్ అంటూ రెచ్చ గొడుతుండడం అత్యంత దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలకోట్ల రూపాయలు అప్పులు చేస్తూ ఈ దేశాన్ని, రాష్ట్రాలను అప్పులకుప్పగా మారుస్తుండడాన్ని అధికారిక గణాంకాలే తేటతెల్లం చేస్తున్నాయి. అప్పులతో బడ్జెటరీ ప్రొవిజన్‌లను సమృద్ధిగా సమకూర్చినా రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, ఆకలి చావులు, విద్యావైద్య సదుపాయాల కొరత, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, విధ్వంసం పాలవుతున్న పర్యావరణం, మంటగలుస్తున్న మానవ సంబంధాలు పౌర హక్కుల హననం, పత్రికాస్వేచ్ఛ పాతాళానికి చేరుకోవడం,మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ లైంగికదాడులు, మత విద్వేషాలను రెచ్చగొడుతూ భారతీయ సెక్యులర్ ఆత్మపై ముప్పేటదాడి లాంటి వాస్తవిక ప్రజాసమస్యలపై పోరాడకుండా ఈ పరిస్థితులకు కారణం మీరంటే మీరేనని పరస్పరం దుమ్మెత్తిపోసుకుంటున్నారు. ఫలితంగా సదరు ప్రజాసమస్యల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలోపడుతున్న చందంగా మారుతుండడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం న్యాయవ్యవస్థ జోక్యం అనివార్యంగా మారడం పాలకుల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. న్యాయమూర్తుల నియామకాల్లో మా పాత్ర ఉండాల్సిందేననే కేంద్ర ప్రభుత్వ వైఖరి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోంది. వేల సంఖ్యలో కోర్టుల తీర్పులను ప్రభుత్వాలే ధిక్కరిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. దీనికి అదనంగా భాగ్యలక్ష్మి టెంపుల్‌లోనో, యాదాద్రి ఆలయంలోనో తడిబట్ట ప్రమాణాలతో న్యాయాన్యాయాల నిర్ణయం జరుగుతుందనే అధికార, విపక్ష రాజకీయ పార్టీల ఒరవడి ఈ దేశ న్యాయవ్యవస్థ అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తూ మళ్లీ సమాజాన్ని మధ్య యుగాలవైపు మళ్లిస్తోంది. ఈ దేశ అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తులుగా వ్యవహరించి, ఎన్నో జాతీయ స్థాయి వివాదాలపై తీర్పులు చెప్పిన న్యాయమూర్తులు పదవీ విరమణ తర్వాత ప్రభుత్వ ప్రాపకంతో ప్రభుత్వ ప్రాయోజిత పదవుల్లో చేరడం గతంలో వారిచ్చిన తీర్పుల్లో న్యాయాత్మకతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. రాజ్యాంగ నిర్మాత స్మృతి చిహ్నాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయడం అభినందనీయమే అయితే ఈ నేపథ్యంలో ఆ మహనీయుని భావజాల వ్యాప్తి కోసం కృషి చేయకుండా అసలు ఈ రాజ్యాంగమే సరిగా లేదు దీన్ని రద్దు చేసి కొత్త రాజ్యాంగాన్ని రాసుకుందామనే పాలకుల వైఖరిని నిశితంగా పరిశీలించినప్పుడు రాజ్యాంగ నిర్మాతతోపాటు ఇతర మహనీయులు స్మృతి చిహ్నాల ఏర్పాటు ఓటు బ్యాంకును సృష్టించుకోవడం ద్వారా ఎన్నికలలో రాజకీయ లబ్ధిని పొందడం కోసం రాజకీయ పార్టీలు ఎంచుకున్న ఓ ఎత్తుగడగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. ●

> కాలం మారినా, స్థలం మారినా మనసు మారదు. దాని స్థలంలోనే అది ఉంటుంది.



మిల్టన్

> వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



## ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలి!

బీహార్ రాష్ట్ర ప్రభుత్వం 1.78లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామం. మన రాష్ట్రంలోకూడా సుమారు 50వేలపోస్టులు భర్తీ కావాల్సి ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్క ఉపాధ్యాయుని కూడా నియమించని పరిస్థితి చూస్తున్నాం. గత ప్రభుత్వంలో ఉన్న విద్యా వలంటీర్లను కూడా తొలగించారు. ఇందువలన పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు. విద్యాబోధన లోపభూయిష్టంగా ఉండడంతో మధ్యలోనే విద్యను మానివేస్తున్న వారిసంఖ్యగణనీయంగా పెరుగుతోంది. సంక్షేమం పేరుతో అన్ని శాఖల్లో సంక్షోభం నెలకొంది. ఇప్పటికైనా పాలకులు ఉపాధ్యాయ ఖాళీలను సత్వరం భర్తీ చేయాలి.

**-జి.భారతీయదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా**

## మంత్రిగారు దృష్టి పెట్టాలి!

రాష్ట్రంలో పరిశ్రమలకు ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఎన్నికల కోడ్ తొలగిపోగానే విడుదల చేస్తామని పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ గత ఫిబ్రవరి మాసంలో చెప్పారు. ఎన్నికలకోడ్ తొలగి రెండుమాసాలు అయినా ప్రోత్సాహకాలు విడుదలచేయలేదు. అప్పట్లో పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని, కోడ్ తొలగిన వెంటనే చెల్లిస్తామని మంత్రిగారు నర్మగర్భంగా చెప్పారు. పెట్టుబడులు, పరిశ్రమలు రావాలంటే విశ్వసనీయత కీలకం. పాలకులు ఆ వాస్తవాన్ని విస్మరించరాదు.

**-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం**

## ప్రభుత్వ నిర్వాకం మాటేమిటి?

రాష్ట్రంలో చిట్‌ఫండ్ సంస్థలు తమ లాభాలను వివిధ రూపాల్లో తిరిగి పెట్టుబడులు పెడుతున్నాయి. అది ఏ వ్యాపారం సంస్థకైనా వారి వ్యాపారాభివృద్ధికి కీలకం. అయితే ఎటువంటి ఫిర్యాదు లేకుండానే ప్రభుత్వం ఆయా సంస్థల కార్యాలయాలపై ఎటువంటి అర్హత, అధికారం లేని సి.ఐ.డి అధికారులచేత దాడులుచేయించడం,సిబ్బందిని, ఖాతాదారులను భయభ్రాంతులకు గురి చేయడం ఆశ్చర్యంగా ఉంది. మరి ప్రభుత్వమే ఉద్యోగులకు చెందిన జిపిఎఫ్ పొదుపు మొత్తాలను ఉద్యోగులకు తెలియకుండా మళ్లించడంతో ఉద్యోగ సంఘాల నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఇందుకు బాధ్యులు ఎవరు? ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. అధికారులు తాము చేసిన తప్పులకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

**-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా**

## ప్రజలను మభ్యపెడుతున్నారు

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖలో త్వరలోఖాళీల భర్తీ అంటూ ముఖ్యమంత్రి మరోసారి ప్రకటన చేశారు. ఇలాంటి ప్రకటనలు ప్రతి మూడు మాసాలకు ఒకసారి వస్తున్నాయి. అయినా ఖాళీలు భర్తీ కావడం లేదు. ప్రభుత్వ టెండర్లకు గుత్తేదార్లు ముందుకు రానట్లుగా వైద్యశాఖలో పని చేయడానికి వైద్యులు ఆసక్తి చూపడంలేదన్నది స్పష్టమవుతున్నది.నిశితంగా పరిశీలిస్తే వైద్య, ఆరోగ్యశాఖలో పని చేయడానికి అనువైన పరిస్థితులు లేవు. మౌలిక వసతుల లేమి, సిబ్బంది, మందుల కొరత, వేతనాలు, ఇతర బకాయిల చెల్లింపులో అంతులేని జాప్యం,ఆ పైన రాజకీయ జోక్యంతో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావడం లేదు. పాలకుల్లో కూడా ఈ సమస్య తెలిసీ, ప్రజలను మభ్యపెట్టడానికి ఖాళీల భర్తీ అని ప్రకటనలతో సరిపెడుతున్నారు. వైద్య,ఆరోగ్యశాఖలో ఇది కూడా విప్లవంగా అర్థం చేసుకోవాలి.

**-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా**

## చేతలు శూన్యం

ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పేదరికంప్రభుత్వ తప్పిదాల గురించి చట్టసభల్లో మాట్లాడారు. సభ్యులు అడిగినా జవాబు చెప్పరు. ప్రతీనెల రేడియోలో ప్రసారమవుతున్న మన్ కీ బాత్‌లోనూ వాటి ఊసు ఎత్తరు మోడీ. ఎక్కడో ఎవరో ఏదో సాధించారని వారిని ప్రశంసిస్తుంటారు. వారి వ్యక్తిత్వం గురించి గొప్పగా చెబుతుంటారు. 99ఎపిసోడ్లను ఇలానే పూర్తి చేశారు. ఇప్పుడు మన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ అంటూ నిమిష నిమిషానికి చెప్పడం, పాతవి రిపేట్ చేయడం చేస్తున్నారు. 100వ మన్ కి బాత్ ఎపిసోడ్ కోసం విపరీతంగా ప్రచారం అందిస్తున్నారు. అయితే ప్రజలకు ఉపయోగపడని ఇలాంటి కార్యక్రమాలు ఎన్ని ఎపిసోడ్‌లు ప్రసారమయినా ఏముంది? ఇలాంటివి ఎన్ని ఎపిసోడ్‌లు ప్రసారం చేసినా ఎవరికి ఏమీ లాభం ఉండదు.

**-మిథునం, హైదరాబాద్**

## దళితుల సమస్యలు పట్టించుకోండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తుంది. అందులో దళితులకు ఉన్న భూములకు సరిహద్దులు, సర్వే నంబర్లు, రైతుకు పాసుబుక్కులు, వారసత్వచట్టాలు,అసైన్మెంట్ భూముల యాజమాన్య హక్కుల గురించి నూతనచట్టాలు అమలుచేయాలి. దళితుల భూములను వారికే చెందేలా చట్టాలు చేయాలి. దళితుల కు సంబంధించిన అన్నిసమస్యలను పరిష్కరించేలా చూడాలి.

**-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా**

# పోడు పట్టాలపై ప్రభుత్వం తీరు మారదా?

పి.క్రాంతి

ఫిబ్రవరి నెలాఖరులోగా పోడు భూములకు పట్టాలు ఇస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా సాగుదారులకు ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం మర్చిపోయినట్లేనా అన్న అనుమానం పోడుసాగుదారుల్లో కలుగుతుంది. ప్రస్తుతం ఏప్రిల్ నెలచివరి రోజుల్లో ఉండటం దీనికి కారణంకావచ్చు. ఎన్నికలముందు ఇచ్చిన అనేక హామీల మాదిరిగానే ఈ హామీ కూడా మరుగునపడుతుందేమో నన్న భయం కూడా గిరిజన రైతుల్లో వ్యక్తమవుతున్నది.ఆదివాసీ రైతుల అనుమానానికి కారణం లేకపోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రత్యేకించి ఆదివాసీలకు చేసిందికూడా ఏమీలేదు. ఇంకా గట్టిగా చెప్పాలంటే ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఇతరప్రాంతాల్లో ఖర్చు చేయబడ్డాయి. యేటా ట్రైకార్ పేరుతో ఆదివాసీలకు ఇచ్చే రుణాలు కూడా పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోయింది. అనేకచోట్ల బ్యాంకర్లు ట్రైకార్ లబ్ధిదారులకు ఏదోఒక కారణంచూపి రుణాలు ఇచ్చేందుకు అంగీకరించకపోవడంతో ఎవరితో చెప్పుకోవాలో అర్థంకాక నిస్సహాయులుగా ఉండి పోయారు.ముఖ్యంగా ఐటిడిఏలు నిర్వీర్యం అయ్యాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి అనేక కారణాలతో తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల నమ్మకాన్ని కోల్పోయిందనే చెప్పాలి. పోడు వ్యవహారం మరీ ముఖ్యంగా అటవీశాఖ అధికారులకు ప్రాణ సంకటంగా మారింది. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం పోడుభూములకు పట్టాలు ఇస్తామని చెప్పడంతో ఆదివాసీల్లో ఆ భూమిపై ఆశ కలిగి పెద్ద మొత్తంలో అడవి ధ్వంసానికి గురై పోడు పెరిగింది. మరోపక్క అటవీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, ఆక్రమణకు గురైన అటవీ భూములు గుంజుకొని వాటిల్లో తిరిగి అడవులు పెంచాలని ఒత్తిడితీసుకువస్తుంది. అనేకచోట్ల పేదలు సాగు చేస్తున్న పోడు భూములు గుంజుకొని వాటిల్లో ప్లాంటేషన్లు ఏర్పాటు చేశారు. ఇంకో పక్క హరితహారాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు




చేస్తూ అటవీ అధికారులకు టార్గెట్లు ఇస్తుంది. దీంతో ఓవైపు పోడుసాగుదారులను పట్టాల పేరుతో ప్రోత్సహిస్తూ ఇంకో పక్క అటవీ అధికారులకు అటవీ విస్తీర్ణం పెంచాలని ఆర్డర్లు వేయడంలో ప్రభుత్వఆంతర్యం ఏమిటో అంతుపట్టడంలేదు.ప్రస్తుతం తిరిగి వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతుంది. వ్యవసాయం కోసం ఆదివాసీలు తమ పోడు భూములను సిద్ధం చేస్తున్నారు. ఎప్పటి మాదిరిగానే అటవీశాఖ పోడువ్యవసాయాన్ని అడ్డుకుంటూనే ఉంది. వ్యవసాయ సీజన్ మొదలైందంటే ఇటు పోడు సాగుదారులు అటవీ అధికారులకు మధ్య రోజుల తరబడి ఆదివాసీ గ్రామాల్లో పెద్దయుద్ధమే జరుగుతుంది. అనేకసార్లు కొట్లాటల్లో రెండువైపుల నుంచి తీవ్ర గాయాలు కావడం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు అనేక చోట్ల చేసుకున్నాయి. ఇస్తానన్న పట్టాలు ఇంతవరకూ పత్తాలేవు. పైగా ఇస్తారన్న గ్యారంటీ లేదు.ఈ క్రమంలోనే తిరిగి వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. ఇప్పుడు క్షేత్రస్థాయిలో అటవీ అధికారులు ఏం చేయాలో, ఎలా ముందుకు సాగాలో అర్థంకావట్లేదు. పోడు సాగును అడ్డుకుంటే అధికారపార్టీనుంచి తీవ్రస్థాయిలో బెదిరింపులు ఎదురవుతున్నాయి.పోడుసాగు ఆపకుంటే ఉన్నతాధికారుల నుంచి తీవ్రస్థాయిలో ఒత్తిడి ఎదురవుతుంది.ఈ యేడాది వ్యవసాయ సీజన్‌లో పోడు సాగుదారుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.కెసిఆర్ కానీ, బిఆర్‌ఎస్‌పార్టీ కానీ పోడుభూముల సమస్యను ఆశామాషీగా తీసుకొని మాట తప్పితే ఆదివాసీలు కెసిఆర్‌ను ఎప్పటికీనమ్మరు.తెలంగాణలోఉన్న ఆదివాసీసమాజం బిఆర్‌ఎస్ పార్టీకి దూరంకాక తప్పదు. రాష్ట్రంలో 12 గిరిజన అసెంబ్లీ స్థానాలపై ఆప్రభావం ప్రత్యక్షంగానో,మరికొన్ని స్థానాల్లో పరోక్షంగానో పడనుంది. ఆదివాసీలను మోసం చేసిన చరిత్రలో కెసిఆర్ నిలిచిపోతారు.ఇప్పటికే అనేక సామాజికవర్గాల్లో ఆ పార్టీ అప్రతిష్టలను మూటగట్టుకుంది.ఏపథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలుచేయలేని ప్రభుత్వంగా ముద్రపడినమాట వాస్తవం. వర్షాకాలం మొదలు కాకముందే, ఎలాంటి భయం లేకుండా హక్కు పత్రాలతో తమ పోడు భూముల్లోకి ఆనందంగా అడుగు పెట్టి వ్యవసాయం చేసుకునేలా ప్రభుత్వం మాట నిలుపుకోవాలి. ●

# ఎన్నికలవేళ వాగ్దానాల జోరు

రావుశ్రీ

గత మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్, వివిధ రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకునే క్రమంలో రాజకీయ పార్టీ లు, వివిధ రకాల పథకాలు, వాగ్దానాలతో ఓటర్ల ముందుకు వస్తూ ఒకరికి మించి ఒకరు సాధ్యం కాని ఆ మాటకొస్తే ఆదా యానికి మించి అప్పులు చేసే విధంగా వాగ్దానాలు ఇస్తూ అధి కారం చేపట్టడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ నవరత్నాలు పేరుతో అధికారం చేపట్టిన ప్రస్తుతం ప్రభు త్వం ఆ వాగ్దానాలు అమలు కొరకు గత నాలుగేళ్లుగా ఎన్నివేల కోట్ల రూపాయలు అప్పులు చేస్తున్నారో అందరం చూస్తూనే ఉన్నాం.సంక్షేమపథకాలు అర్హులైన పేదలకు అందించుట మంచిదే.కానీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ముఖ్యంగా చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధిఅశకాశాలు కల్పించకుండా,పరిశ్రమలు స్థాపించకుండా, కేవలం వచ్చిన ఆదాయం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు, రుణాల ద్వారా వచ్చిన సొమ్ము అంతా ఉచితాలకు ఖర్చు చేసుకుంటూపోతే భవిష్యత్తు ఏమిటి? ఆలోచన చేయాలి.ఇటీవలకాలంలో పంజాబ్‌లో జరిగినఎన్నికల్లో కూడా ఎన్నిపథకాలు, వాగ్దానాలు ఇస్తూ ఆప్ పార్టీఅధికారంలోకి వచ్చిందో మనం అందరం చూస్తూనేఉన్నాం. ప్రస్తుతంఅధికారంలో ఉన్న వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు అన్నీ ఆయా ప్రజలకు అనేక ఉచిత పథకాల హామీల ద్వారా అధికారంలోకి వచ్చాయి. సంక్షేమ పథకాలు అమలు ద్వారా సమాజంలో అసమానతలు తొలగించేందుకు ప్రయత్నాలు చేయాలి. సంక్షేమ రాజ్యస్థాపనకు కృషి చేయాలని రాజ్యాంగం కూడా సూచిస్తుంది. కానీ ప్రజలను ప్రలోభాలకు గురి చేయకూడదు. ముఖ్యంగా ప్రజలను, యువతను తమకాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితికి ప్రభుత్వాలు కృషిచేయాలి.దానికి అనుగుణంగా విద్య, నైపుణ్యాలు అందించాలి. పరిశ్రమలు స్థాపించి ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించాలి. అప్పుడు మాత్రమే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేద,మధ్యతరగతి ప్రజల జీవితాలు మెరుగుపడుతుంది. రాష్ట్ర, దేశ జిడిపి వృద్ధి చెందుతుంది. వస్తు ఉత్పత్తి, రవాణా ఎగుమతుల ద్వారా ఆదాయం సమ కూర్చుకుంటూ రాష్ట్రాలు, దేశం కూడా పురోభివృద్ధి సాధిస్తాయి. ఆ విధంగా పార్టీలు తమ ఎజెండాతో ఎన్నికలవేళ ప్రజలముందుకు రావాలి. ఇక ప్రస్తుతం



జరుగుతున్న కర్ణాటక రాష్ట్ర ఎన్నికలవేళ ఆయాపార్టీలు ఎన్నెన్నో వాగ్దానాలు ఇస్తూ అధికారం చేపట్టడానికి విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. దేశానికి స్వాతంత్య్రం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాలు పూర్తయినా,అనేక సంవత్సరాలుగా అనేక వర్గాల ప్రజలకు అనేక రాయితీలు ఇస్తున్నా నేటికీ చాలామంది పేదరికంలో ఉండటానికి కారణం ఏమిటి?ఈ వాస్తవాన్ని అందరూ ఆలోచన చేయాలి. ప్రజల అందరికీ విద్య, వైద్యం అందించకుండా, వీటి కొరకు తగిన నిధులు మంజూరు చేయకుండా ఎన్ని పథకాలు, అమలు చేసినా దేశంలోని పేదరికం నిర్మూలించడం అసాధ్యం అని పార్టీలు,ప్రభుత్వాలు ఇకనైనా గ్రహించాలి. చదువుకున్న యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా ప్రభుత్వాలు ఉత్పాదక రంగాలకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. మేధోవలసలు అరికట్టాలి. ప్రతీ సంవత్సరం మనదేశం నుంచి అనేక లక్షలమంది దేశ పౌరసత్వం వదులుకుని, ఇతర దేశాలకు శాశ్వతంగా వెళ్లిపోవడం దేనికి సంకే తమో ఇకనైనా పాలకులు గ్రహించాలి.ధరల పెరుగుదల ముకుతాడు వేయాలి. వ్యవసాయ రంగానికి, రైతులకు ప్రభుత్వాలు భరోసా కల్పించాలి. కేవలం ఉచితాల ద్వారా వాస్తవ పరిస్థితిని మార్చలేం అని గ్రహించాలి. ఇటీవలకాలంలో ప్రతీనెలా పేద మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి ద్వారా ప్రభుత్వానికి జిఎస్టీ రూపంలో వస్తున్న లక్షల కోట్ల రూపాయలు ఏయే రంగాలకు ఖర్చు చేస్తున్నారో ప్రజలందరికీ తెలియాలి. గతనెల ఏప్రిల్ నెలలో రికార్డుస్థాయిలో 1.87లక్షల రూపాయలు జిఎస్టీ రాబడివచ్చింది అని గణాంకాలు చెబుతున్నాయి. ఈ రాబడులతో వ్యవసాయం, పారిశ్రామికరంగాల్లో ఎక్కువగా ఖర్చు చేయుటద్వారా దేశం స్వావలంబన దిశగాఅడుగులు వేస్తోంది. అంతేకానీ అనుత్పాదకరంగాల్లో ఖర్చుచేయడం ద్వారా ఫలితాలు శూన్యం అని గ్రహించాలి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అనేక లక్షల కోట్లరూపాయల అప్పులఊబిలో కూరుకుపోయింది. అదేబాటలో వివిధ రాష్ట్రాలు ఉన్నాయి. ఎఫ్‌ఆర్‌బియం పరిధి దాటి అనేక వేల కోట్లరూపాయల అప్పులు చేస్తున్నాయి. కావున ఎన్నికలవేళ పార్టీలు ప్రజల వాస్తవజీవితాల్లో వెలుగులు నింపేందుకు అవసరమైన విద్య,వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే వాగ్దానాలు ఇస్తూ అధికారం చేపట్టడానికి ప్రయత్నాలు చేయాలి.అదేవిధంగా ప్రజలు కూడా తమ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పార్టీలకు అండగానిలవాలి. తాత్కాలిక ఉపశమనం పొందే ఉచితాలకు లొంగరాదు. కుల,మత, వర్గప్రాంతీయ భాషా లింగ వంటి సంకుచిత భావాలకు లొంగకుండా తమకు తమపిల్లల భవిష్యత్తుగురించి ఆలోచించే పార్టీలకు అండగాఉండుట ద్వారానే భారత్ భవిష్యత్తులో అభివృద్ధిచెందిన దేశాల జాబితాలో చేరుతుందని గ్రహించాలి. ఎన్నికలవేళ అప్రమత్తంగా ఉండాలి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## వైభవంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి సహస్ర
# దీపాలంకరణ సేవ



తుని, మే 3, ప్రభాతవార్త : తుని మండలం ఎస్.అన్నవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం స్వామివారికి నిర్వహించిన సహస్ర దీపాలంకరణ సేవ నయనానందకరంగా జరిగింది. దేవస్థాన కమిటీ పాత సంచులు వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. భక్తుల గోవింద నామాస్మరణ నడుమ దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించిన స్వామి వారి సహస్ర దీపాలంకరణ సేవను వీక్షించిన భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించు కుని స్వామివారిని దర్శించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## అమలాపురంలో
# మంత్రుల సందడి

- విశ్వరూప్ గృహప్రవేశానికి హాజరు
- ఎమ్మెల్యేలతో మిథున్ రెడ్డి సమీక్ష





కోనసీమ బ్యూరో, మే 3,( ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ నూతన గృహప్రవేశానికి బుధవారం పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. అమలాపురం మండలం భట్లపల్లి గ్రామంలో మంత్రి విశ్వరూప్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మంత్రి తనయుడు పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. డిప్యూటీ సీఎం కె నారాయణస్వామి, రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జిల్లా ఇంచార్జ్ మంత్రి జోగి రమేష్, మంత్రి అంజద్ భాషా, ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎంపీలు వంగా గీత, చింతా అనురాధ, మార్గాని భరత్, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్ కుమార్, పర్వత పూర్ణ చంద్ర వరప్రసాదరావు, కొండేటి చిట్టిబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ముదునూరి ప్రసాద్ రాజు, చిర్ల జగ్గిరెడ్డి, పేర్ని నాని, మేక వెంకట ప్రతాప్ అప్పారావు,

⏭ తరువాయి 6లో..



## 2023-24 సంక్షేమ
# క్యాలెండర్ ను ఆవిష్కరణ

- హెూం మంత్రి వనిత

**రాజమండ్రి బ్యూరో మే 3 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృతక్వంలో రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా ఏ నెలలో ఏ సంక్షేమ పథకం లబ్ది అందిస్తున్నామన్నది, సంక్షేమ క్యాలండరీ ద్వారా ముందుగానే ప్రకటించి, తదానుగుణంగా సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా అర్హులైన లబ్దిదారుల ఖాతాలకు జమ చేస్తున్నారని రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. బుధవారం స్థానిక హెూమ్ మంత్రి క్యాంపు కార్యాలయంలో 2023-24 ప్రభుత్వ సంక్షేమ క్యాలెండరీని మంత్రి తానేటి వనిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డా. తానేటి వనిత మాట్లాడుతూ అధికారం లోనికి వచ్చిన 45 నెలల్లోనే రు.2,96,148.09 కోట్ల మేర సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని నేరుగా అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారన్నారు.ఆమేరకు ఏ నెలలో ఏ సంక్షేమ పథకం అందించనున్నామో వార్షిక ప్రణాళిక సిద్ధం చేసి ప్రజల ముందు ఉంచడం జరిగిందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరపు సంక్షేమ క్యాలెండరీ అందులో భాగంగా 2023 - ఏప్రిల్ జగనన్న వసతి దీవెన, వైయస్సార్ ఈ బీసీ నేస్తం (రెండో ఏడాది ) ఇప్పటికే

⏭ తరువాయి 6లో..

## ధాన్యం తడిసి మొలకెత్తుతుంటే ప్రభుత్వానికి
# కనపడటం లేదా..?

మరెడ్డి శ్రీనివాసరెడ్డి,జ్యోతుల నెహ్రూ





**రాజమండ్రి బ్యూరో మే 3 (ప్రభాతవార్త):**

నిడదవోలు నియోజకవర్గం లో అకాల వర్షాలతో నీటిలో మునిగి మొలకలు వచ్చి అపార నష్టంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు.. అని రాష్ట్ర తెలుగు రైతు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర తెలుగు రైతు స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో.అకాల వర్షాలు కారణంగా ధాన్యం కల్లాల్లో తడిసి మొలకలు వచ్చిన రంగు మారిన పరిస్థితులలో రైతుకు జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. 4 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వర్షాలపై ముందస్తు సమాచారం, తగు ఏర్పాట్లు ప్రభుత్వం చేయకపోవడంతో రైతులు ఎక్కువగా నష్టపోయారు. అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అని వారన్నారు.

⏭ తరువాయి 6లో..



## అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని
# ఆదుకోవాలి

- తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి
- ఎమ్మెల్యే వేగుళ్ళ డిమాండ్

6 లో..

## కిమ్స్‌లో అరుదైన
# శస్త్ర చికిత్స

6 .9. కిలోల అండాశయ కణితి తొలగింపు



**అమలాపురం,మే3,ప్రభాతవార్త :** అమలాపురం కిమ్స్ హాస్పిటల్ లో కిమ్స్ లో అరుదైన శస్త్ర చికిత్స జరిగింది.59 ఏళ్ల మహిళ అండాశయం నుండి షుమారు 6.9 కిలోల బరువున్న అరుదైన కణితిని కిమ్స్ వైద్య బృందం విజయవంతంగా తొలగించారని

⏭ తరువాయి 6లో..



## గ్రామీణ యువతకు స్కిల్ డెవలప్మెంట్‌లో
# అరబిందో ఫార్మా ఫౌండేషన్ కృషి

శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం

6 లో..

# ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించిన శ్రీనివాస్

- నా చిరకాల స్వప్నం నెరవేరింది
- డైరీ యాజమాన్యం ప్రోత్సాహంతోనే






**శంఖవరం మే 3 ప్రభాత వార్త :** ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ను చీపురుపల్లి కి చెందిన యువకుడు అధిరోహించారు. ఎప్పటినుంచో ఉన్న ఆశ ఈ సంవత్సరం తీరిందినీ, నా కల నెరవేరిందిఅని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ను అధిరోహించిన కానూరు శ్రీనివాస్ పేర్కొన్నారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా కత్తిపూడి లో నివాసం ఉంటూ చే%శీ%దుర్తి పరిధిలోగల దొడ్ల డైరీలో విధులు నిర్వహిస్తూ యాజమాన్యం ప్రోత్సహంతో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (5364) ను అధిరోహించడం జరిగింది ఈ సందర్భంగా బుధవారం ప్లాంట్లో మేనేజర్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నీ ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విధులు నిర్వహిస్తూ ఉదయం .సాయంత్రం సుమారు నాలుగు గంటల పాటు ఎక్సర్సైజులు వాకింగ్ నిరంతరం చేపట్టేవాడినని, పర్వతాలు అధిరోహించడం ఎలాంటి అనుభవం లేకపోయినప్పటికీ అధిరోహించిన పలువురిని ప్రత్యక్షంగా కలిసి వారి అనుభవాలు అక్కడ పరిస్థితులను తెలుసుకోవడం జరిగిందని, స్వప్నం నెరవేర్చాలని పట్టుదలతో ముందుకు సాగానని తెలిపారు.. మరో శిఖరాన్ని ఎక్కడానికి ఉత్సా హంగా ఉన్నాను'అంటూ సంతో షం వ్యక్తం చేశారు . ఏప్రిల్ 16వ తేదిన నేపాల్

తరువాయి 6లో..

## ప్రతిపాడు సబ్ ట్రెజరీ పరిధిలో పెన్షన్ దారులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలి..

**ప్రత్తిపాడు మే 3 ప్రభాతవార్త:** ప్రత్తిపాడు సబ్ ట్రెజరీ పరిధిలో ఉన్న పెన్షన్ ధారులు, ఫ్యామిలీ పెన్షన్ దారులు ఈనెల తొమ్మిదో తేదీలోపు ఈ కేవైసీ చేయించుకోవాలని ప్రతిపాడు మండల పెన్షనర్ల సంఘం కార్యదర్శి మద్రిపూడి సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు సబ్ ట్రెజరీ అధికారి వారి ఆదేశాల ప్రకారం పింఛన్దారులు ఫ్యామిలీ పింఛన్దారులు అందరూ కూడా తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకొని వారి తాలూకా పెన్షన్ పునర్వ్యవస్థీకరణ తీసుకోవాలని లేకుంటే పింఛన్లు నిలుపుదల చేసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు.

## బలభద్రపురం గ్రామ దేవత గుబ్బాలమ్మ తీర్ధ మహోత్సవం



**బిక్కవోలు ప్రభాత వార్త మే 3 :** బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ దేవత గుబ్బాలమ్మ తల్లి తీర్ధ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ ఓ తెలిపారు.ప్రతీ సంవత్సరం గ్రామ దేవత తీర్థం ఘనంగా నిర్వహిస్తారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కు చెందిన ఈ అమ్మ వారిని గ్రామస్తులు గ్రామ దేవత గా కొలుస్తారు. పెళ్లి పేరంటలకు మొదటి మొక్కులు గ్రామ దేవత కు చలివిడి పానకములు సమర్పించి మిగిలిన కార్యక్రమం లు పూర్తి చేస్తారు. గ్రామ నడి బొడ్డు లో కొలువు వుండే ఈ దేవత ఉగ్రం తట్టుకోలేక ఆ రోజులలో ప్రస్తుతం వున్న చోట ఆలయం నిర్మించి ప్రతిష్ట చేశారు అని చెబుతారు. సుమారు 6ఎకరాముల వరి పండే కాలువ కింద భూమి గల రైతు ఈ గ్రామ దేవత. ఈ సంవత్సరం ఈ రోజు గురువారం రాత్రి జాతర మరునాడు తీర్థం నిర్వహించడానికి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఎంతో శక్తివంతమైన గుబ్బాలమ్మ తల్లి ని గ్రామస్తులు భక్తి శ్రద్ధల తో కొలిచి తీర్థం రోజున మొక్కులు చెల్లించుకొంటారు. వచ్చే భక్తుల కు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

## పిల్లంక క్రాస్ బండ్ పనులు పరిశీలించిన పరిపాలనఅధికారి మునిస్వామి



**యానం మే 3, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానంలో తాగునీరు ప్రవహించే పిల్లంక - బ్రహ్మపురి మధ్యన ఉన్న ఫ్రెంచి కెనాల్ వద్ద నిర్మాణం చేస్తున్న క్రాస్బండ్ పనులను బుధవారం పరిపాలన అధికారి మునిస్వామి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆవిధంగా ఫ్రెంచికెనాల్ నుంచి వచ్చే నీరు ప్రవాహం బాగా తగ్గిందని ఈ నేపథ్యంలో పిల్లంక వద్ద క్రాస్ బండ్ నిర్మిస్తున్నామని అక్కడ నుంచి మోటార్ల ద్వారా నీటిని ఫ్రెంచ్ కెనాల్ కాలువలోనికి ఎత్తిపోస్తామన్నారు. దీంతో కీలకమైన సుంకరపాలెం-యానాం బైపాసు చేర్చియున్న 55 ఎకరాల చెరువులను పూర్తిస్థాయిలో నింపుతున్నట్లు తెలిపారు. అక్కడ నుంచి నల్లచెరువు, దరియాలతిప్ప తదితర ప్రాంతాల్లోని రక్షితమంచినీటి చెరువులకు వెళుతుందన్నారు. ఫ్రెంచి కెనాల్నుంచి నీటిని తరలించేందుకు ఇప్పటికే ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్, తాను ఇరువురం ధవిళేశ్వరం సూపరిండెంట్ ఇంజనీరును కలిసి సమస్యను తెలిపామన్నారు. ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించిన శ్రీనివాస్

లోని లుక్ల నుండి ట్రెక్కింగ్ మొదలు పెట్టి. 23వ తేదిన ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కు మిత్ర బృందంతో కలిసి చేరుకోవటం జరిగిందినీ ,ఎవరెస్ట్ బేస్ క్యాంపు వద్ద జాతీయ జెండా ప్రదర్శించానని. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ నీ అధిరోహించిన అనంతరం నేపాల్ లోని బేస్ క్యాంపుకు చేరుకొని అక్కడ నుండి స్వగ్రామం కి చేరుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్ల డైరీ ప్లాంట్ మేనేజర్ ఎల్.సదాశివం.ప్లాంట్ హెచ్ఆర్ సుధాకర్ వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## కడియపులంకలో మార్గాని కన్వెన్షన్ హాల్ నిర్మాణం

### నేడు ప్రజలకు అంకితం



**రాజమండ్రి బ్యూరో మే 3 (ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక నిర్మించిన మార్గాని శేషయ్య సావిత్రమ్మల పేరున నిర్మించిన కన్వెన్షన్ హాల్ గురువారం ప్రజలకు అంకితం ఇస్తున్నారు. 300 నుంచి 400 మందితో వివాహాది శు భకార్యాలు నిర్వహించడానికి ఇది ఎంతో దోహదపడుతుంది. నాలుగు లైన్ల జాతీయ రహదారిని అనుకుని ఉన్న ఈ కళ్యాణ మండపం పేద,మధ్యతరగతి వారికి ఎంతో అందుబాటులోకి రానుంది. ఎలాంటి లాభా పేక్ష లేకుండా కేవలం ఈ కళ్యాణ మండపం నిర్వహణ ఖర్చులకు మాత్రమే తీసుకునే విధంగా మార్గాని ట్రస్ట్ పేరుతో దీన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నారు.ప్రముఖ నర్సరీ రైతులు మార్గాని సోదరులు సత్యనారాయణ,ఏడుకొండలు, గోవిందు, వీరబాబు తమ తల్లిదండ్రుల పేరిట ఈ అద్భుతమైన కళ్యాణ మండపాన్ని(జి ప్లస్ టు) నిర్మించారు.అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తూ ఈ కల్యాణ మండపాన్ని తీర్చిదిద్దారు. వ్యాపార దృక్పథం కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఉద్దేశంతో ఈ కళ్యాణ మండపంలోని కుర్చీలు, టేబుల్స్, వంటి సామాగ్రి కూడా కొనుగోలు చేసి అప్పగించారు. విద్యుత్ బిల్లులు, క్లీనింగ్, పనిచేసే వారి జీతాలు ఇతర నిర్వహణ ఖర్చులకు మాత్రమే తీసుకుని అన్ని వర్గాల వారికి శుభకార్యాలకు ఈ కళ్యాణ మండపాన్ని ఇవ్వనున్నారు. ఈ కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలు,ఎంపీలు ఇతర ప్రజాప్రతినిధులు విచ్చేయనున్నారు. ఇటువంటి కళ్యాణమండపాన్ని అందుబాటులో తీసుకొచ్చిన మార్గాని సోదరులను కడియపులంక పరిసర గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

# తూర్పుగోదావరి జిల్లాకు గవర్నర్ అవార్డ్

- మే 8 న విజయవాడలోఅవార్డ్ ప్రధానం
- కలెక్టర్ ను అభినందించిన జేసీ భరత్, కమిషనర్ దినేష్

**రాజమండ్రి బ్యూరో మే 3 (ప్రభాతవార్త) :** తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ శాఖ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ డా. కె మాధవీలత ప్రతిష్ఠాత్మక రెడ్ క్రాస్ విభాగం కు చెందిన గవర్నర్ అవార్డు సొంతం చేసుకున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, సామాజిక చైతన్య వంతమైన కార్యక్రమాలు అమలు నేపథ్యంలో గవర్నర్ చేతుల మీదుగా ప్రతి ఏటా అవార్డులను ప్రధానం చెయ్యడం జరుగుతుందని తేజ్ భరత్ తెలిపారు. ఆమేరకు జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.40 లక్షల మేర విరాళాలు సేకరణ చెయ్యడం జరిగిందన్నారు. జిల్లా రెడ్ క్రాస్ శాఖ ద్వారా సేవా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక అంశాలపై అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 జిల్లాల కలెక్టర్లకు మాత్రమే దక్కిన అరుదైన గౌరవం మన జిల్లాకు దక్కిందని , ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె మాధవీలత దిశా నిర్దేశనం చేసినట్లు రెడ్ క్రాస్ విభాగం జిల్లా చైర్మన్ వై. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడ లో మే 8 వ తేదీన గవర్నర్ బంగ్లాలో జరిగే అవార్డు వేడుకల కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ శాఖ అధ్యక్షులు మరియు జిల్లా కలెక్టర్ డా. కె మాధవీలత గవర్నర్ వారి చేతుల మీదుగా ఈ అవార్డ్ స్వీకరిస్తారని ఆయన తెలిపారు. రెడ్ క్రాస్ విభాగం ద్వారా జిల్లాలో మానవతా స్ఫూర్తిని , సేవా భావాన్ని పెంపొందించు కునేలా ప్రోత్సహించే ఉద్దేశంతో జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ విభాగాలు పని చేస్తున్నాయన్నారు. రూ.18 లక్షలతో నగరంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ భవన నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. బుధవారం రెడ్ క్రాస్ తూర్పు గోదావరి జిల్లా ఆధ్వర్యం లో కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ కె మాధవిలత వారి సూచన మేరకు కలెక్టరేట్ వెనుక డాక్టరు బీ ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులం నందు హైజీన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు నరేష్ రాజు, అనంత రావు, డాక్టర్ మహా లక్ష్మి, కో ఆర్డినేటర్ ప్రకాష్ పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ కు అభినందనలను తెలిపిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, కమిషనర్ కె. దినేష్ కుమార్ , డి ఆర్వో నరసింహులు, జిల్లా చైర్మన్ వై. మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి జక్కంపూడి విజయలక్ష్మి, వైస్ చైర్మన్ దాల్ సింగ్, సభ్యులు గొట్టిముక్కల అనంతరావు, నరేష్ రాజు, సత్యనారాయణ, కె.వి. రమణ, మహాలక్ష్మి ఇతర జిల్లా అధికారులు ఉన్నారు.

## 2023-24 సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరణ

అందజేసినట్లు హెూం మంత్రి పేర్కొన్నారు. మే నెలలో వాలంటీర్లకు వందనం, వైయస్సార్ రైతు భరోసా పిఎమ్ కిసాన్ (మొదటి విడత), ఉచిత పంటల భీమా, జగనన్న విద్యా కానుక (మొదట విడత), వైయస్సార్ కళ్యాణమస్తు / షాదీ తోఫా (మొదటి త్రైమాసికం), వైయస్సార్ మత్స్యకార భరోసా, జూన్ నెలలో జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి, వైయస్సార్ లానేస్తం (మొదటి విడత), డిసెంబర్ నుండి మే వరకు అమలైన పథకాల్లో మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ధి,జూలై మాసంలో జగనన్న విద్యా దీవెన (మొదటి విడత) వైయస్సార్ నేతన్న నేస్తం, ఎం.ఎస్.ఎం.ఈ లకు ప్రోత్సాహకాలు, జగనన్నతోడు (మొదటి విడత) వైయస్సార్ సున్నావడ్డీ (మహిళలు)వైయస్సార్ కళ్యాణమస్తు/ షాదీ తోఫా (రెండో త్రైమాసికం).ఆగస్టు నెలలో జగనన్న విద్యా దీవెన ( రెండో విడత)కాపు నేస్తం వైయస్సార్ వాహన మిత్ర, సెప్టెంబర్ నెలలో వైయస్సార్ చేయూత,అక్టోబర్ నెలలో వైయస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ (రెండో విడత), జగనన్న వసతి దీవెన ( మొదటి విడత),నవంబర్ నెలలో వైయస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు, వైయస్సార్ కళ్యాణమస్తు/షాదీ తోఫా (మూడవ త్రైమాసికం), జగనన్న విద్యాదీవెన (మూడో విడత),డిసెంబర్ నెలలో జగనన్న విదేశీ విద్యా దీవెన (రెండవ విడత) జగనన్న చేదోడు, జూన్ నుండి నవంబర్ వరకు అర్హులైన లబ్ధిదారుల్లో మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ధి,2024 జనవరి నెలలో వైయస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ (మూడో విడత) వైయస్సార్ ఆసరా, జగనన్న తోడు (రెండో విడత) వైయస్సార్ లానేస్తం (రెండో విడత) వైయస్సార్ పెన్షన్ కానుక,ఫిబ్రవరి నెలలో జగనన్న విద్యాదీవెన (నాల్గవ విడత), వైయస్సార్ కళ్యాణమస్తు/షాదీ తోఫా (నాల్గవత్రైమాసికం), వైయస్సార్ ఈ బీసీ నేస్తం (మూడో విడత),మార్చి నెలలో జగనన్న వసతి దీవెన (రెండో విడత) మరియు ఎం.ఎస్.ఎం.ఈలకు ప్రోత్సాహకాలను లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## కిమ్స్ లో అరుదైన శస్త్ర చికిత్స

స్త్రీల వ్యాధుల వైద్య విభాగాధిపతి డా.అల్కా డానీ తెలిపారు. అంబాజీపేటకు చెందిన 59 ఏళ్ల మహిళ ఏప్రిల్ 24 వతేదీ కడుపు నొప్పి,ఆకలి లేకపోవుట,బరువు తగ్గుట,రక్త హీనత మొదలగు లక్షణాలతో కిమ్స్ హాస్పిటల్ కు చికిత్సకై వచ్చారు. చూడడానికి నిండు గర్భిణిలా ఉన్న ఆమెకు వైద్యులు తగిన పరీక్షలు చేసిన అనంతరం ఆమె అండాశయంలో షుమారు 27 సెం.మీ.వ్యాసం గల గోళాకార కణితి ఉన్నట్లు గుర్తించారని తెలిపారు.ణ్ణఆమెకు 20 సంవత్సరాల క్రితం సర్జరీ ద్వారా గర్భాశయం తొలగించడం జరిగిందని తెలిపారు.రక్త హీనత కారణంగా 3యూనిట్ల రక్తం ఎక్కించినట్లు తెలిపారు. అనంతరం గైనకాలజిస్టులు డా.అల్కా డానీ, డా.వరద, డా.అనూష, డా.వసుధ లు , జనరల్ సర్జన్ డా.తారక్ కృష్ణ, మత్తు వైద్యులు డా.పద్మ అమర్ విశాల్ లతో కూడిన వైద్య బృందం ఆ మహిళకు మే 2 వ తేదీన సర్జరీ చేశారు. 6 .9కేజీల బరువు గల కణితిని ఆమె అండాశయం నుండి సమర్ధవంతంగా తొలగించారు. సర్జరీ అనంతరం ఆ మహిళ క్షేమంగా ఉన్నారని, కోలుకుంటు న్నారని డాక్టర్లు తెలిపారు. కడుపు ఉబ్బరం,పొత్తికడుపు నొప్పి,తిన్న వెంటనే బరువుగా ఉన్నట్లుగా అనిపించడం,తరచూ మూత్రవిసర్జన చేయాలనే కోరిక, అలసట,మలబద్ధకం,వెన్నునొప్పి, ఋతు మార్పులు మొదలగు లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యుని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని గైనకాలజిస్ట్ డా వరద తెలిపారు. అవసరమైతే తొలిదశ లోనే శస్త్ర చికిత్స చేయించుకోవాలని తెలిపారు.ఇటువంటి క్లిష్ట తరమైన, అరుదైన సర్జరీ విజయవంతంగా చేసిన వైద్య బృందాన్ని కిమ్స్ చైర్మన్ కె.వి.వి. సత్యనారాయణ రాజు,ఎం.డి. రవి కిరణ్ వర్మ, కిమ్స్ డీన్ డా. ఆనంద్ ఆచార్య అభినందించారు.

## గ్రామీణ యువతకు స్కిల్ డెవలప్మెంట్ లో అరబిందో ఫార్మా ఫౌండేషన్ కృషి

**శంఖవరం.మే3.ప్రభాతవార్త :** మండలం లోని అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభ మరియు మహిళా అభివృద్ధి నైపుణ్య కేంద్రం లో శిక్షణ పూర్తిచేసుకున్న 61 మంది అభ్యర్థులకు మండల అభివృద్ధి అధికారి వి.అబ్రహీంలింకన్ మరియు ఎ శ్రీనివాస రావు, మేనేజర్, పి ఆర్ ట్రెనింగ్స్ లైఫియస్ ఫార్మా చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది.కాకినాడ సెజ్ పరిధిలోగల గ్రామీణ యువతి యువకులకు "అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఉచితంగా నిపుణలైన కంప్యూటర్ ఫ్యాకల్టీ ద్వారా కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం విద్య, కెరీర్ ప్లానింగ్ మరియు కోచింగ్‌లపై మార్గ నిర్దేశం చేయడం ద్వారా స్థానిక యువతి యువకులకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చి వారిని ప్రైవేట్ %డ% ప్రభుత్వ రంగాలలో అవకాశాలకు పోటీపడేలా ప్రతిభ సెంటర్ మరియు మహిళా నైపుణ్య అభివృద్ధి కేంద్రం ద్వారా స్థానిక మహిళలకు తగిన నైపుణ్యాన్ని అందించే ఉదేశ్యంతో కుట్టుపని, చీర పెయింటింగ్, డిజైనర్ బ్లౌజ్‌లు కుట్టడం మొదలైన వాటిలో శిక్షణను ఇచ్చి వారి ఆర్థిక స్వాతంత్ర్యానికి, సమాజంలో స్వతంత్రులుగా ఎదగడానికి, స్వావలంబన కలిగి, స్వంత వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఈ కేంద్రం





ద్వారా అరబిందో ఫార్మా ఫౌండేషన్ కృషిచేస్తున్నరు. గ్రామీణ ప్రాంత యువతగా తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి ఎటువంటి సౌకర్యాలు లేని తమకు అన్ని సౌకర్యాలు కల్పించి నిపుణులైన శిక్షకులచే ఏంతో నాణ్యమైన శిక్షణను అందించి తమలో ఆత్మ విశ్వాసాన్ని నింపిన అరబిందో ఫౌండేషన్ వారికి ఈ సందర్భంగా మహిళలు, యువత తమ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు భారీ విరాళాలు

**ఆత్రేయపురం, మే 3, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు ఏలూరు కు చెందిన దాతలు రమేష్ దత్, శ్రీమతి తిరుమల దేవిల కుమారుడు చిలకలపాటి శ్రీనివాసరావు రూ రెండు లక్షల 50 వేల రూపాయలు విరాళం అందించారు. కాగా స్వామి ఆలయాన్ని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు డి ఐ జి రవి కిరణ్ ఐపీఎస్ దర్శించారు. హైదరాబాద్ కు చెందిన నల్లాని చక్రవర్తుల వెంకట రామకృష్ణమాచార్యులు, శ్రీమతి అచ్యుత వేదవల్లి దంపతులు పదివేల 116 రూపాయలు, సకిలం శ్రీధర్ శ్రీమతి స్రవంతి దంపతులు ఆలయ అభివృద్ధి పనులకు పదివేల 116 రూపాయలు, శ్రీమతి చక్రపాణి గోదాదేవి నరసింహాచారి, రామనారాయణ పదివేల ఒక రూపాయి విరాళంగా అందించారు. అలాగే ఊబలంక గ్రామానికి చెందిన కోణాల నాగిరెడ్డి శ్రీమతి లక్ష్మీ దంపతులు ఆలయ ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ రమా సత్యనారాయణ స్వామి కల్యాణోత్సవాల నిమిత్తం 17800 రూపాయలు విలువైన 9 కిలోలు ఇత్తడి మకర తోరణం అందించారు. అలాగే విశాఖపట్నం కు చెందిన వర్రీ అర్జునరావు శ్రీమతి వెంకట పద్మ దంపతులు పదివేల 116 రూపాయలు, కాకినాడకు చెందిన బోనాల విద్య సుబ్బలక్ష్మి పదివేల 116 రూపాయలు, ఆత్రేయపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మంతెన రుక్మిణి ఆనంద రాజు పదివేల 116 రూపాయలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ ఈవో కృష్ణ చైతన్య, ఆలయ అర్చకులు సిబ్బంది దాతలకు



స్వామి ఫోటో, చరిత్ర పుస్తకం, ఆశీస్సులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో వై శ్రీనివాస్, లొల్ల శ్రీనివాస్, ఆలయ అర్చకులు పెద్దింటి శ్రీనివాసాచార్యులు, వాడపల్లి శేష ఆచార్యులు, వాడపల్లి సాయిరాం, వేద పండితులు టిఫన్ కుమార్ ఆలయ సిబ్బంది

### ధాన్యం తడిసి మొలకెత్తుతుంటే ప్రభుత్వానికి

## కనపడటం లేదా..?

అనంతరం నీట మునిగిన ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి,జ్యోతులనెహ్రూమాట్లాడుతూతడిచిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది... కళ్లాల్లో ఆరబోసిన పంట దెబ్బతింది. రైతులకు గోనె సంచులు కూడా సరఫరా చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది. మరోవైపు పండించిన పంటలకు మద్దతు ధర దక్కకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

**రైతులను ఆదుకోవాలి...** నష్టపోయిన వరి రైతుకు ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం అందజేయాలి. అకాల వర్షాలకు దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. రైతులకు తగినన్ని నాణ్యమైన గోనె సంచులు సరఫరా చేయాలని కోరుతున్నాం.... అని అన్నారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం సంచులు అందిస్తామని అన్యాయం చేశారని నాలుగు రోజులుగా సంచుల కోసం తిరుగుతున్న ఇవ్వడంలేదని వారికి కావలసిన వారికి ఇచ్చుకుని మిగతావారిని అన్యాయం చేస్తున్నారని ఎక్కడ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి, అనపర్తి మాజీ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆకుల రామకృష్ణ రాష్ట్ర రైతు స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కుప్రైవే టీకరణకు వ్యతిరేక నిరశన

**అమలాపురం,మే3,ప్రభనితవార్త :** స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై పెద్ద ఎత్తున అమలాపురం లో అఖిలపక్షం ఆద్వర్యంలో ఆందోళన చేపట్టారు.ధర్నా,బైఠాయింపులతో బిజెపి వ్యతిరేక ప్రదర్శన నిర్వహించారు.ఎందరో వీరుల ప్రాణాలు బలిదానం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కుకర్మాగారాన్ని కాపాడు కోవాలని పలువురు నేతలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా ప్రైవేటీకరణ చేయడాన్ని అడ్డుకుని స్టీల్ ప్లాంట్ ని కాపాడుకోవాలని,మరోసారి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు,ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సిపిఐ,సిపిఎం,కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీలు,సిఐటియు ఏఐటీయూసీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బుధవారం స్థానిక గడియార స్తంభం సెంటర్లో నిరసన ప్రదర్శన చేశారు.ప్రాణ త్యాగాలతో పోరాడి నిర్మించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందాం అని, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే విడనాడాలి కోరుతూ ఆందోళన లో డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాఉద్యమం ద్వారా విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడు కోవాలని అన్నారు.విశాఖ ఉక్కు ఉద్యమంలో ప్రజలు కలిసి రావాలని అన్నారు.సిపిఐజిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు మాట్లడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచన తక్షణం విరమించుకోవాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు పరం చేస్తే చూస్తూ ఊరుకోబోమని తగిన మూల్యం కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ లో ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారని ప్రైవేటీకరణ ద్వారా వీళ్లంతా నిరాశ్రయులు అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బివివి కొండలరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దుర్గాప్రసాద్,ప్రజా సంఘాల నాయకులు రేవు తిరుపతిరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్య ప్రకాషరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రేస్, తెలుగుదేశం, సిఐటియు, ఏఐటియుసి, టిఎన్ టియుసి, వ్యవసాయకార్మిక సంఘం, ప్రజాసంఘాల నాయకులు, కుడిపూడి రాఘవమ్మ, అయితాబత్తుల సుబాషిణి, కుడుపూడి శ్రీనివాస్,రాయుడు వెంకటరమణ,దోనిపాటి విజయలక్ష్మి,మాచవరపు శివన్నారాయిణ,వడ్డినాగే శ్వరరావు తదితరులు పాల్గోన్నారు

## అమలాపురంలో మంత్రుల సందడి

రాపాక వరప్రసాదరావు, నిమ్మకాయల చినరాజప్ప, ఉన్నమట్ల ఏలిజా, తలారి వెంకటరావు, కురసాల కన్నబాబు, పెండెం దొరబాబు, జక్కంపూడి రాజా, కొఠారి అబ్బాయి చౌదరి, పి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, బొమ్మి ఇశ్రాయిల్, కుడుపూడి సూర్యనారాయణ రావు, మాజీ ఎంపీ జివి హర్ష కుమార్, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, మాజీ ఎమ్మెల్యేలు దాట్ల సుబ్బరాజు, కిమ్స్ అధినేత చైతన్య రాజుతోపాటు గంటి హరీష్ మాధుర్, మెట్ల రమణబాబు, పాముల రాజేశ్వరి, ఐఏఎస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మంత్రి విశ్వరూప్, బేబీ మీనాక్షి దంపతులు వేదమంత్రాల నడుమ గృహప్రవేశం చేశారు. తొలుత ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ స్వగృహంలో ఎమ్మెల్యేలతో ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి తీసుకోవలసిన చర్యపై సమీక్షించారు. ఈ సందర్భంగా అమలాపురం నియోజకవర్గంలో చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్ చురుకైన పాత్ర పోషిస్తున్నారంటూ అభినందించారు.

# గండేపల్లి స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ



**గండేపల్లి మే 3 (ప్రభాతవార్త):** స్థానిక పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్ లోని పరిస్థితులపై జగ్గంపేట సీఐ బి. సూర్య అప్పారావు, ఎస్ఐ వై గణేష్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గండేపల్లి స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ విషయాలపై చర్చించి, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపాలని రాత్రి వేళల్లో గస్తీ పెంచి దొంగతనాలను నియంత్రించాలని ఎస్పి సూచించారు. ఈయన వెంట అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## శంకవరంలో వరి పంటలు పరిశీలించిన వ్యవసాయ అధికారి



**శంఖవరం మే 3 ప్రభాతవార్త :** మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారి పి గాంధీ సూచించారు.శంఖవరం, కొంత0గి లో రైతులతో వరి పంటను పరిశీలించి సూచనలు ఇచ్చారు.మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి రైతులు వరి కోతలు వాయిదా వేయాలని, పొలంలో నీరు నిల్వ లేకుండా చూడాలని,వాలిన పంటను నిల దొక్కెలా చేయాలని తెలిపారు.కోసిన పనలను గట్లపై వేసి అటు ఇటు తిరగేసి 5శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి అని వివరించారు. నూర్చిన ధాన్యం మొలక రాకుండా క్వింటా ధాన్యంలో కిలో ఉప్పు మరియు 20కిలోల పొడి ఊక కలపడం వల్ల రంగు మారకుండా, చెడు వాసన రాకుండా నివారించవచ్చు అని వివరించారు. వ్యవసాయ,ఉద్యాన సహాయకులు వికాస్,బిందు,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్తమ్మ తల్లి అమ్మవారి ప్రతిష్ట మహోత్సవము



**కొత్తపేట మే 3(ప్రభాత వార్త) :** కొత్తపేట మండల పరిధిలోని బిళ్లకుర్రు శివారు వాకాడ వారి పాలెం గ్రామంలో నూతనముగా నిర్మించిన ఆలయములో ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు వాకాడ శేష గోవిందరావు (చిన్న) ప్రోత్సహంతో పొలంలో ఉన్న అమ్మవారికి గ్రామస్తులు సహాయ సహకారాలతో నూతన ఆలయాన్ని నిర్మించి బుధవారం ఉదయం గంటల నుండి అమ్మవారిని బాణసంచి కాల్పులు, మేళ తాళాలతో ఊరేగింపుగా నూతన ఆలంలోనికి తీసుకుని వచ్చి వాకాడ వీర వెంకట సత్యనారాయణ మాస్టారు వెంకటలక్ష్మి దంపతులు విగ్రహ ప్రతిష్ట , వాకాడ సుబ్బారావు శిఖర ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామ ఆడపడుచులు శిక్రమంపై బూరెలు వేసి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భారీ అన్న సమాధాన కార్యక్రమాన్ని గ్రామస్తులు పాల్గొని వైభవంగా నిర్వహించారు.

## మే 9 నుంచి వానపల్లి పల్లాలమ్మ జాతర ఉత్సవాలు

### గోడ పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



**రావులపాలెం, మే 03 (ప్రభాతవార్త ) :** కొత్తపేట మండలం వానపల్లిలో వేంచేసియున్న శ్రీ పల్లాలమ్మ అమ్మ వారి ఆలయంలో మే 9 నుంచి జూన్ 9 వరకూ జరిగే జాతర, తీర్థ మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం మండలం గోపాలపురంలో తన స్వగృహం వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాల గోడ పత్రికలను దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కామిశెట్టి అమ్మన్ననాయుడు, సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట ఏర్పాట్లు చేయాలని ధర్మకర్తల మండలి సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదరికనికి పెద్ద కష్టం సహాయం కోసం ఎదురుచూపులు

**రాజమండ్రి బ్యూరో,మే3.ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండల పరిధిలోగల సూర్యారావుపేట గ్రామానికి చెందిన వాసంశెట్టి సుబ్బారావు శ్యామల దంపతులు పొట్టకూటి కోసం హైదరాబాద్ వలస వెళ్లి భార్యాభర్తలు కుమార్తెలతో జీవనం సాగిస్తున్నారు ఈ తరుణంలో సుబ్బారావు కుమార్తె వసంతలక్ష్మి, ప్రమాదవశాస్తూ రెండో అంతస్తు భవనం నుంచి కింద పడడంతో వసంత లక్ష్మికి తీవ్ర గాయాలు పాలయ్యింది ప్రస్తుతం ఈ అమ్మాయి రాజమహేంద్రవరం దానవాయిపేట విజయ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నది వసంత లక్ష్మి కాలు రెండు మూడు చోట్ల ఫ్రాక్చర్ అయింది మొఖం కింద భాగం గట్టిగా దెబ్బతినడంతో వైద్యులు వైద్య ఖర్చులు నిమిత్తం సుమారు ఎనిమిది లక్షలూ ఖర్చు అవుతుందని తెలిపారు, నిరుపేద కుటుంబం కావడంతో ఏమిచెయ్యలేని నిస్సాయ స్థితిలో అమ్మాయి తల్లిదండ్రులు దాతలను వేడుకుంటున్నారు. ఈ అమ్మాయి తండ్రి ఫోన్ పే నెంబర్ 900089850. దయచేసి ఆమె వైద్యం నిమిత్తం దాతలు మానవతా హృదయంతో సాయం చేయగలరని ఆమె తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి
- ఎమ్మెల్యే వేగుళ్ళ డిమాండ్



**రాజమండ్రి బ్యూరో. మే 3.ప్రభాత వార్త :** అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు డిమాండ్ చేశారు. గత వారం రోజుల నుంచి వర్షాలు కురిసి మండపేట నియోజక వర్గంలో పంటలన్నీ నీట మునిగాయన్నారు. వరి పంట తయారై కోతలు కోసి ధాన్యాన్ని కళ్ళాల్లోను, ఖాళీ స్థలాల్లోను ఆరబెట్టు కుంటే ధాన్యం రాసులు కూడా పూర్తిగా నీట మునిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మండలంలోని జెడ్ మేడపాడు, ద్వారపూడి గ్రామాల్లో బుధవారం పర్యటించారు. పంట గింజలు చేతికి అందొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోవడానికి పరామర్శ జరిపారు. పంట ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని పదే పదే గొప్పలు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్న వైసీపీ ప్రభుత్వానికి రైతులు గోడు పట్టడం లేదని ఆరోపించారు. ఇటువంటి సమయాల్లో గత తెలుగుదేశం పాలనలో రైతులకు టార్పాలిన్స్ అందజేసే వారమన్నారు. కానీ ఈ వైసీపీ ప్రభుత్వంలో బరకాలు కాదు కదా రైతులకు ఏ విధమైన సహాయం చేయడం లేదని విమర్శించారు. అడుగు లోతు నీళ్లలో ధాన్యం రాసులు, బరకాల కింద కప్పబడి ఉన్న ధాన్యం మొలకలు రంగు మారి మొలకలు కూడా వచ్చేయడం చూస్తుంటే తనకు ఎంతో బాధగా ఉందన్నారు. రైతు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం అన్నారు. అలాగే పొలాలలో పండించిన పంట ఎక్కడికక్కడ కుప్పలుగా ఉండి పోయిందన్నారు. కళ్ళాల్లో దాన్యం కళ్ళాల్లోనే ఉండిపోయిందన్నారు. ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ రోజు మాన్సూన్ అయిన ధాన్యాన్ని ఆ రోజునే రైతు భరోసా కేంద్రాలు కొనడానికి సిద్ధపడితే రైతులు ఇంత ఇబ్బంది పడేవారు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు పడటానికి 4 రోజుల ముందు నుంచే ధాన్యం మిల్లర్ల వద్దకు తరలించడానికి సరైన విధానాన్ని అధికారులు చేపట్టలేదని మండి పడ్డారు. వారం క్రితం బుధవారం రోజున తాపేశ్వరం రైతు భరోసా కేంద్రం నుంచి ఒక రైతు ధాన్యం తోలడానికి అనుమతి తీసుకున్నా, వారు తీసుకోక పోవడంతో ధాన్యానికి వర్షం దెబ్బ తగిలిందన్నారు. రైతులతో మాట్లాడేటప్పుడు 20 టన్నుల ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రం ద్వారా రైసు మిల్లుకు పంపితే ధాన్యంలో నూకలు శాతం ఎక్కువ ఉందని 47 వేలు ఇస్తేనే ధాన్యం దిగుమతి చేసుకున్నారని మీడియా సాక్షిగా రైతు బొల్లి పోతురాజు వాపోయారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి 47 వేలు డిమాండ్ చేయడం సబబు కాదన్నారు. రైతు ఈ విషయంపై రైతు భరోసా కేంద్రంలో ఫిర్యాదు చేస్తే అక్కడ కూడా వారికే వత్తాసు పలకడం దారుణం అన్నారు. దాంతో దిక్కుతోచక ఆ రైతు అప్పుచేసి ఆ డబ్బు చెల్లించారని వివరించారు. అలాగే ప్రతీ రైతు నుండి కూడా తూకంలో 5 నుండి 7 కేజీల వరకు ధాన్యాన్ని తగ్గించి తీసుకుంటున్నారని రైతులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలని హితవు పలికారు. నేడు రాష్ట్రంలో రైతు పరిస్థితి నిద్రలేని రాత్రులతో గడుపుతూ ఆందోళనలో ఉన్నారన్నారు. కుంటి సాకులతో ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. ఇదే విషయం టెలికాన్ఫరెన్స్ లో నారా చంద్రబాబునాయుడు దృష్టిలో పెట్టడం జరిగిందన్నారు. తమ నాయకుడు చంద్రబాబు నాయడు రెండు రోజుల్లో ఉభయగోదావరి జిల్లాల్లో పర్యటించనున్నట్లు చెప్పారు. ఆయన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

# ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రణాళికతో అమలు చేయాలి

### రాష్ట్ర ఫ్యామిలీ కాన్సెప్ట్ నోడల్ అధికారి డా. రమేష్



**రాజమండ్రి బ్యూరో మే 3 (ప్రభాతవార్త):** ఫ్యామిలీ పిజిషన్ కార్యక్రమం షెడ్యూలు ప్రకారంగా ప్రతి సచివాలయాల్లో పరిధిలో కార్యచరణ ప్రణాళికతో అమలు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఫ్యామిలీ ఫిజీషియన్ నోడల్ అధికారి మరియు జాయింట్ డైరెక్టర్ డా. టి. రమేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి కార్యాలయము నందు ప్రోగ్రాం ఆఫీసర్స్ వైద్యులు, వైద్య సిబ్బందితో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యాచరణ పై పై సమీక్ష నిర్వహించి తగిన సూచనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ పిజిషన్ కార్యక్రమం షెడ్యూలు వేయబడిన ప్రకారంగా ప్రతి సచివాలయాల్లో జరిగించాలన్నారు. అదేవిధంగా వైద్య సేవలు, 63 రకాల వైద్య పరీక్షలు 105 రకాల మందులు తో ప్రజలకు సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సేవలు అందించిన పిదప ఆ వైద్య సేవలను పోర్టల్ నందు నమోదు చేయాలన్నారు. వెబ్ పోర్టల్ నందు నమోదు చేయడం వలన జిల్లా ప్రగతి పోర్టల్ నందు ప్రదర్శించబడుతున్నదని తెలియజేశారు.ఫ్యామిలీ కాన్సెప్ట్ ప్రతి వైద్యాధికారి స్థానికముగా ఉన్న రోగుల పేర్లతో సహా గుర్తుపెట్టుకుని వారిని పేర్లతో పలకరించే విధముగా ఆ ప్రదేశములలో వైద్య సేవలు అందించాలన్నారు. ఈ విధంగా గ్రామాలలో వైద్య సేవలందించడం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. వైద్యాధికారులు వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రజా ఆరోగ్య రక్షణకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే. వెంకటేశ్వరరావు, డాక్టర్ వసుందర, డాక్టర్ టి రాజీవ్ ఫ్యామిలీ ఫిజీషియన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక , శ్రీ సుధీర్ ఇతర వైద్య అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ



**గోకవరం మే3 (ప్రభాతవార్త ) :** గోకవరం డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ డిపో మేనేజర్ యు రామన్న అధ్యక్షతన నిర్వహించారు. నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ జిల్లా డి.పి.టి.ఓ కుమారి షర్మిళ అశోక, ఐ.ఓ. సి.యల్ సేల్స్ మేనేజర్ లు పాల్గొని డ్రైవర్ ఉద్యోగులను ఘనంగాసత్కరించారు.2022-23 సవంత్సరం అత్యధిక ఆయిల్ సేవ్ చేసినందున 41 మంది డ్రైవర్లకు సర్టిఫికేట్ తో పాటు, బహుమతులుఇచ్చి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపో సూపరిండెంట్ అప్పారావు, ఎం.ఎఫ్ బ్రహ్మం , డిపో ఆయిల్ డి సిలు రాజు,శివాజీ, యూనియన్ నాయకులు పైడిమళ్ల లక్ష్మణ్ రావు, ప్రగడ ప్రసాద్, మేడా మురళీ శ్రీనివాస్, కొమరం శ్రీనివాస్, అవార్డ్ గ్రహీతలు బూసి గంగరాజు, ఎ.జి. ఎస్.రావు, బి. కె.పాదం, టి వి అర్ రెడ్డి, ఆర్. బి దొర,పి వి చలం,గ్యారేజీసిబ్బంది ఫణి,అబ్బులు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## 4,5 తేదీలలో గోదావరి జిల్లాల్లో చంద్రబాబు పర్యటన

**రాజమండ్రి బ్యూరో మే 3 (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మే 4,5 తేదీలలో పూర్వపు ఉభయ గోదావరి జిల్లాలలో పర్యటించనున్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఈ పర్యటనలో చంద్రబాబు నాయుడు పరామర్శిస్తారు. చంద్రబాబు నాయుడు పర్యటన వివరాలను బుధవారం సాయంత్రం టిడిపి రాష్ట్ర కార్యాలయం విడుదల చేసింది. మే 4వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుండి చంద్రబాబు బయలుదేరి 12 గంటలకు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం బెండపూడి కాలువ గట్టు రోడ్డుకు చేరుకుంటారు. అక్కడ 1.30 గంట వరకూ వర్షం ముంపునకు గుర్కెన వరి చేలను ఆయన పరిశీలిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2.45 గంటలకు పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం నందమూరు గ్రామానికి చేరుకుని ముంపునకు గుర్కెన పొలాలను పరిశీలిస్తారు. అక్కడ నుండి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం చేరుకుని చంద్రబాబు రాత్రికి ఎన్.వి.ఆర్. ఫంక్షన్ హాలులో బస చేస్తారు. 5వ తేదీ ఉదయం ఎన్.వి.ఆర్ ఫంక్షన్ హాలు నుండి బయలుదేరి ఉదయం 10.15 గంటలకు రామచంద్రపురం మండలం వెంగయ్యమ్మపేటకు చేరుకుని అక్కడ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను చంద్రబాబు పరిశీలిస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు కడియంలో పంట పొలాలను పరిశీలిస్తారు. సాయంత్రం 4 గంటలకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు చేరుకుని రిమాండ్ ఖైదీలుగా ఉన్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ లతో చంద్రబాబు ములాఖత్ అవుతారు. అనంతరం రాజమహేంద్రవరం నగరం తిలక్ రోడ్డులోని ఆదిరెడ్డి నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, మాజీ మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మలను పలుకరించి చంద్రబాబు వారికి ధైర్యం చెబుతారు. సాయంత్రం 6.45 గంటలకు మధురపూడి ఎయిర్ పోర్టుకు చేరుకుని విమానంలో హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

## తడిసి ముద్దైన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : జనసేన



**అయినవిల్లి,మే 3 (ప్రభాత వార్త ) :** గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తడిసి ముద్దైన ధాన్యాన్ని తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేయాలని , పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.అయినవిల్లి మండలంలోని అయినవిల్లి,నేదునూరు గ్రామాలలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన వరి పంటలను, తడిసి ముద్దైన ధాన్యాన్ని జనసేన పార్టీ బృందం బుధవారం పరిశీలించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకే రైతుల బాధలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నామని ఉభయ గోదావరి జిల్లాల జనసేన పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ కడలి ఈశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బొండాలు రకాలు ధాన్యాన్ని ఆర్బికే సెంటర్ల ద్వారా కొనుగోలు చేయాలని కోరారు.రైతులను పరామర్శించిన వారిలో మద్దా చంటిబాబు , శిరిడి వెంకటేశ్వరరావు , వాసంశెట్టి కుమార్ , అడపా నాగభూషణం , సలాది బుచ్చిరాజు , తోలేటి ఉమా, సిక్కం సత్యనారాయణ , అరిగెల నాని , ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే కొండేటి



**అంబాజీపేట,మే 03, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట సొసైటీ కార్యాలయంలో సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ దొమ్మేటి సత్యమోహన్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చిట్టిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్బీకేల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రతీ వరి గింజను కొనుగోలు చేస్తామన్నారు. దళారులను ఆశ్రయించకుండా నేరుగా దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, సొసైటీ సీఈవో కుంపట్ల అయ్యప్ప నాయుడు,సొసైటీ మాజీ అధ్యక్షులు కొర్లపాటి కోటబాబు, వైసిపి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజు, త్రి సభ్య కమిటీ సభ్యులు నందెపు సూరిబాబు, గోసంగి గంగిశెట్టి, నాయకులు విత్తనాల శేఖర్, సూదాబత్తుల రాము, రాయుడు కృష్ణమహేష్, మట్టపర్తి హరి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయినరైతులకు మద్దతుధరకల్పించిఆదుకోవాలి



**కోరుకొండ మే 3 (ప్రభాతవార్త)** అకాల వర్షాల కారణంగా కోరుకొండ మండలంలో వరి పంట, మొక్కజొన్న తడిసి ముద్దయిన కారణంగా నష్టపోయిన రైతులకు సరైన మద్దతు ధర కల్పించి రైతులనుఆదుకోవాలని, జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి మేడ గురుదత్త ప్రసాద్ తెలిపారు.జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకునియోజకవర్గంలోకోరుకొండ మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను జనశ్రేణులతో రైతుల దగ్గరికి వెళ్లి నష్టాన్ని పరిశీలించామని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మానవతా దృక్పథంతో రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం కోరుకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు మండపాక శ్రీను,చదువు నాగేశ్వరరావు, కొచ్చర్ల బాబి,పార్టీ కో-కన్వీనర్ నాగవరుపు భానుసంకర్, నాయకులు చదువు ముక్తేశ్వరరావు, పెద్ద కాపు, చల్లా ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## ఓనువులమ్మ తల్లి పూజాలో పాల్గొన్న : బత్తుల

**రాజానగరం మే 3 (ప్రభాత వార్త) :** దివాన్ చెరువు గ్రామం సాకేత్ నగర్ నందు తూర్పు గోదావరి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఓనువులమ్మ తల్లి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించిన జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారికి 5000/- రూపాయలు విరాళం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి శ్రీను, నాగేశ్వరరావు,అక్కిరెడ్డి వేణు, స్టాలిన్,ముక్కోటి గోపాలం, నల్లమల్ల సోమన్న, పోలారావు పాల్గొన్నారు.



## ఘనంగా గరుడేశ్వర స్వామి రథోత్సవం



**పి గన్నవరం మే 3 (ప్రభాతవార్త) :** ప్రసిద్ధిగాంచిన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత గరుడేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని శివాలయం సర్కిల్ లో భక్తుల కోలాహలం మధ్య రథోత్సవం నిర్వహించారు. శివాలయం దగ్గర నుండి వైనితీ నది వరకు రథోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముత్యాల వినాయకరావు. కర్రీబాబురావు.పెరుమాల పెద్దిరాజు.సుం కరవినయ్. అన్నబత్తుల కళ్యాణ్. తానంకినాగరాజు.అడ్డగల పండు. అల్లాడితేజ. ఆదిమూలంరఘు. అడబాలనాగబాబు.శిరం కిరణ్.కర్రీశ్రీనివాసరావు. యర్రంశెట్టి బాబి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రాజగోపాల్ స్వామి ఆలయంలో సంగీత కచేరి



**పి గన్నవరం,మే3, ప్రభాత వార్త :** ఆంధ్రుల అన్నపూర్ణమ్మ శ్రీమతి డొక్కా సీతమ్మ గ్రామం లంకల గన్నవరం లో సంగీత కచేరి నిర్వహించారు. వశిష్ట మహర్షిచే ప్రతిష్టింపబడిన శ్రీ రాజగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా సంగీత కచేరి ఏర్పాటు చేసి, వేద పండితులతో వేదాశీర్వచనం అందించారు., టీం సభ్యులందరికీ డొక్కా సీతమ్మ కుటుంబీకులు మరియు గ్రామ ప్రజలచే పట్టు వస్త్రాలు, శాలువాలతో సన్మానం సత్కారం చేయించిన ఎంతో ఆప్తులు ఆత్మీయులైనటువంటి మిర్తిపాటి రామం , ఆలయ ఇ ఓ వెంకటేశ్వరరావు కి ఎప్పటికి రుణపడి ఉంటానని తెలుపుతూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కళ్యాణం సందర్భంగా 2వ తారీకున.. లంకల గన్నవరం లో వేం చేసి కొలువై వున్న వశిష్ఠ ప్రతిష్ట, ద్వాదశి గోపాలలో ఒకటైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ రాజ గోపాల స్వామి వారి ఆలయంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన జేసు దాస్ భక్తి పాటలతో స్వరార్చన అందర్నీ విశేషంగా కట్టుకుంది.

## అరుణాచల గిరి దర్శనం ప్రత్యేక బస్సు ప్రారంభం

**అమలాపురం, మే3,ప్రభాతవార్త :** అమలాపురం డిపో అరుణాచల గిరికి బస్సు ను ఆర్టీసీ అదికారులు ప్రారంభించారు. 36 మంది భక్తులతో అరుణాచల గిరి ప్రదర్శన కొరకు ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక బస్సు బయలుదేరినది. ఈ టూరులో కాణిపాకం, శ్రీపురం మీదుగా అరుణాచలం పుణ్యక్షేత్రం చేరుకుంటారు.పౌర్ణమి నాడు గిరి ప్రదక్షిణ పూర్తి అయిన తరువాత తిరుగు ప్రయాణంలో కంచి, శ్రీకాళహస్తి క్షేత్రాలు దర్శించుకుని అమలాపురం చేరుకుంటారు. భక్తులు సౌకర్యార్థం ప్రతీ నెల అమలాపురం డిపో నుండి పౌర్ణమి నాడు అరుణాచల గిరి ప్రదర్శన కొరకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించారు.మరల జూన్ 1వ తేదీన డిపో నుండి ప్రత్యేక బస్సు బయలుదేరుతుందని,ఆన్ లైన్ లో అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం, సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణ చార్జి నిమిత్తం పెద్దలకు రూ.2950. పిల్లలకు రూ.2000 లు గా నిర్ణయించారు.అలాగే ఇంద్ర ఎ.సి బస్సులో పెద్దలకు రూ 4000లు పిల్లలకు రూ. 3000 లని, ఆసక్తి గల ప్రయాణికులు సంప్రదించాలని తమను అమలాపురం డిపో మేనేజర్ మూర్తి తెలిపినారు.

## నేడు వెంకన్న స్వామికి ప్రత్యేక పూజలు



**పెదపూడి, మే 3, ప్రభాతవార్త :** గొల్లల మామిడాడ శివారు సూర్యనారాయణపురంలో వేంచేసి ఉన్న అలమేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి 4వ తేదీ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆరోజు ఉదయం ఏడు గంటలకు పంచామృత అభిషేకం జరుగుతుందన్నారు. అభిషేక ద్రవ్యాలను సమర్పించే భక్తులు ఆరోజు ఉదయం 6:30 గంటలకు ముందుగా ఆలయం వద్ద అందజేసి స్వామి అభిషేకం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. అభిషేక ద్రవ్యాలు ఆవు పాలు, ఆవు పెరుగు, తేనె, పంచదార, పండ్ల రసాలు, గంధం, పసుపు, పచ్చ కర్పూరం తదితర వాటిని ఆలయంలో అందజేయాలన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం : జిల్లా ఎస్పీ



**జగ్గంపేట మే 3 ప్రభాతవార్త :** అసంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను నూతన ఎస్పీ ఎస్ సతీష్.. సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని పరిస్థితులపై జగ్గంపేట సీఐ బి. సూర్య అప్పారావు, ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జగ్గంపేట స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ విషయాలపై చర్చించి అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపాలని రాత్రి వేళల్లో గస్తీ పెంచి దొంగతనాలను నియంత్రించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమానికి ముందుగా జగ్గంపేటలోని జాతీయ రహదారిని పరిశీలించారు. ఈయన వెంట అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అన్నదాత విలవల..కల్లాల్లో చేరిన నీరు

### తడిసి ముద్దైన ధాన్యం



**అయినవిల్లి,మే 3 ( ప్రభాత వార్త ) :** మండుటెండల సమయంలో రోజుల తరబడి అకాల వర్షాలు కురుస్తూ అన్నదాతలను కుదురుకోనీయకుండా చేస్తున్నాయి.అన్ని రకాల పంటలు చేతికందే తరుణంలో వర్షం, ఈదురుగాలులు విరుచుకుపడి రైతులకు తీరని నష్టాన్ని మిగులుస్తుండగా ధాన్యం సేకరణలో జాప్యం అన్నదాతలను మరింతగా వేధిస్తోంది.”తొలకరి పంట పోయింది... ఈ పంటైనా చేతి వస్తుందని అనుకున్నాం... చేతికి వచ్చే సమయంలో వానలు వచ్చాయి...కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.చేతికందిన పంట కళ్లముందే తడిసిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.అకాల వర్షాలకు పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత పంట కాలం ఆశించినా దిగుబడులు రాక నష్టాన్ని చవిచూశామని.. ఈ సారి పంటలైనా నష్టాల నుంచి గట్టెక్కిస్తాయని అనుకుంటే వర్షాలు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికి అందిన పంట, కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం భారీ వర్షాలకు తడిసిపోయింది. ఆరబెట్టటానికి వీలు లేకుండా ఆకాశంలో మబ్బులు, వానతో ధాన్యం ఆరటం లేదని రైతులు వాపోతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలో లక్షల ఎకరాల్లో వరి పంట కోత దశకు చేరుకున్నాయి.40 శాతం వరకు రైతులు పంటలను కోసి కల్లాల్లో ఆరబెట్టినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.అకాల వర్షాలతో ధాన్యం కల్లాల్లోనే తడిసిపోయింది. కోయకుండా మిగిలిన పంటలు పొలాల్లోనే తడిసి ముద్దయ్యాయి. చేతికి అందిన పంట కళ్ల ముందే తడుస్తున్నా ఏమి చేయలేని పరిస్థితిలో రైతులు ఉన్నారు.నిల్వ చేయటానికి సరైన సౌకర్యాలు లేకపోవటంతో వర్షానికి ధాన్యం తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం వర్షానికి తడవకుండా ఉండేందుకు పరదాలు దొరకటం లేదని.. ప్రభుత్వం కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయటం లేదంటున్నారు. ఈ అకాల వర్షాల వల్ల ఏం చేయాలో అర్థం కావటం లేదని ఆందోళన చెందుతున్నారు.కూలీలకు అధిక డబ్బులు చెల్లించి పంటలు పండించాం... ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు భూ యాజమానులకే వర్తిస్తున్నాయని కౌలు రైతులు ఆరోపిస్తున్నారు. 90 శాతం వరకు కౌలు రైతులే పంటలు పండిస్తున్నారని.. ప్రభుత్వం అందించే ఒక్క రూపాయి కౌలు రైతులకు అందటం లేదని వాపోతున్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోకపోవటంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.దళారులు క్వింటాలుకు 1100 రూపాయల నుంచి 1200 రూపాయల వరకు కొంటామంటున్నారని వాపోతున్నారు.కౌలు రైతు నాశనమైపోతున్నాడు... ఈ సంవత్సరం పంటలు నష్టపోయాం...ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం ఆనందరాజు ఆదేశాలు





**ఆత్రేయపురం, మే 3, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వివిధ గ్రామాల పాఠశాలలో నాడు నేడు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం ఆనందరాజు ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మండల ఇంజనీరింగ్ అధికారి డి వీరభద్ర రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ ఆనంద రాజు మాట్లాడుతూ అందరూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అన్ని కాంపోనెంట్స్ పనులు సోమవారం, గురువారం ఫొటోలు అప్లోడ్ చేయాల్సిందిగా కోరారు. పాఠశాలల్లో మరమ్మత్తులు, ఎలక్ట్రిక్ ఫికేషన్ పనులు వెంటనే పూర్తి చేయాల్సిందిగా కోరారు. మండల ఇంజనీరింగ్ అధికారి డి వీరభద్రరావు రెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి పి వరప్రసాదరావు, ఏఈ హౌసింగ్ వి వెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ పంట పొలాలు నీటి ముంపుకు గురికాకుండా పనులు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు ప్రథమ చికిత్సకి అనువుగా ఫస్ట్ ఎయిడ్ బాక్సులు పని ప్రదేశంలో ఉంచాలన్నారు. పని కొలతల ప్రకారం వేతనదారులకు 272 రూపాయలు అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఏపీవో విజయభారతి, సాంకేతిక సహాయకులు సత్యనారాయణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తడిసిన ధాన్యాన్ని సంరక్షించే చర్యలు తీసుకోవాలి

### కలక్టర్ హిమాశు శుక్లా

**అమలాపురం, మే 03 ప్రభాతవార్త :** డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఈ దాళ్వా సీజన్ లో ఒక లక్షా డెబ్బై రెండు వేల ఎకరాలలో వరి సాగు చేయబడిందని ఇప్పటివరకు డెబ్బై ఏడు వేల ఏకరాలో వరి కోతలు పూర్తి అయ్యాయని ,గత 4 రోజులుగా పడుతున్న అకాల వర్షాల వల్ల పనల మీద ఉన్న వరి సంరక్షించడం కళ్ళా లలో ఉన్న ధాన్యాన్ని మిల్లులకి తరలించడం కోసం చర్యలు తీసుకోవడం జరిగిందని, పనల మీద ఉన్న ధాన్యం మొలకెత్తకుండా మరియు రంగు మారకుండా ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయడానికి అవసరమైన స్ప్రేయింగ్ మిషన్స్ ను ఆర్బికే స్థాయిలో అందుబాటులో ఉంచామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వున్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వరి సంరక్షరణ లో పాల్గొనాలని ఆదేశించడం జరిగిందన్నారు. గత రెండు రోజులుగా ఉపాధి కూలీలను ఉపయోగించి పనలు మీద ఉన్న ధన్యాన్ని సంరక్షించడం జరిగిందన్నారు. తడిసిన ధాన్యాన్ని సంరక్షించే చర్యలలో భాగంగా ఉప్పు ద్రావణాన్ని వరి పనులపై పడేవిధంగా పిచికారి చేయడానికి జిల్లా లో ప్రైవేటు వ్యక్తుల నుంచి స్ప్రేయింగ్ మిషన్స్ ను తీసుకుని ఆర్ బి కే స్థాయిలో అనుసంధానించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు అమలాపురం డివిజన్లో 646 స్ప్రేయింగ్ మెషిన్ లు, కొత్తపేట డివిజన్లో 472 స్ప్రేయింగ్ మెషిన్ లు, రామచంద్రపురం డివిజన్లో 651 స్ప్రేయింగ్ మెషిన్ లు వెరసి జిల్లా లో మొత్తం మీద 1769 స్ప్రేయింగ్ మెషిన్ లు ఆర్ బి కే స్థాయిలో రైతులకుఅందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో ఉన్న రైతులు అందరూ ఆర్ బి కే స్థాయిలో అందుబాటులో ఉన్న స్ప్రేయింగ్ మిషన్స్ ని వినియోగించి ఉప్పు ద్రావణాన్ని వరి పనలపై మరియు ధాన్యంపై పిచికారి చేసి తమ ధాన్యాన్ని కాపాడుకోవాలని కోరారు.

# అన్నదాత గోడు ఆలకించేదెవరు?





**బిక్కవోలు ప్రభాత వార్త మే 3 :** బిక్కవోలు మండలం లో మామిడి, వరి, పంట రైతులు అకాల వర్షం లకు విపరీతంగా నష్టపోయారు. వరి పంట కు ఎకరాకు 40వేలకు పైబడి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి వర్షం వచ్చి పంట పాడు అయ్యి రైతు కంట నీరు మిగిల్చింది. భూమి ని నమ్ముకొని రైతుల వద్ద కౌలుకు తీసుకొని ఆరుగాలం శ్రమించిన కౌలు రైతులు ఈ రకంగా నష్టపోవడం తో చేసిన అప్పులు ఎలా తీర్చుకోవాలో అర్థం కాక తల పట్టుకొంటున్నారు.చేలో వున్న పంట చేలో, కళ్ళం లో ధాన్యం కళ్ళంలో తడిసి ముద్ద అవుతుంటే ఏమీ చెయ్యలేని నిస్సహాయ పరిస్థితి లో రైతు వున్నాడు.ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా నిబంధన లు సడలించి, ఆర్థికంగా రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు నాలుగు రోజులు గా కురుస్తున్న వర్షం అన్ని రకాల పంటలను నష్ట పరచింది. అసలే అంతంత మాత్రం గా వున్న కౌలు రైతుల జీవితాలు ఇప్పుడు రైతులకు నష్టాలు ఎలా చెల్లించాలని ఆందోళన చెందుతున్నారు.

## రైతులుఎవ్వరు అధైర్యపడవద్దు



**గోకవరం మే3(ప్రభాతవార్త)** అకాల వర్షాల కారణంగా కళ్ళాలలో ధాన్యం తడిసి ముద్దయిన కారణంతో, రైతులు అధైర్య పడవద్దని, వైయస్సార్ సిపి మండల సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్ భరోసా ఇచ్చారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు అండగా ప్రభుత్వంతరుపుననియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఉన్నారని అన్నారు. రైతులు వరికోతలు కోసి, నూర్చి, కళ్లాల్లో ధాన్యం ఆరబెట్టుకున్న సమయంలో తుఫాను రావడంతో రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చిందని అన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకున్నారని, ధాన్యం తడిచినా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారన్నారు. ప్రస్తుతం కళ్లాల్లో తడిచి ఉన్న ధాన్యాన్నికూడా అధికారులు కొనుగోలు చేస్తున్నారని, ఎవరు అధైర్య పడవద్దని అన్నారు. దీనికి సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే ఎమ్మెల్యే చంటిబాబుతో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలిపారు.

## విద్యుత్తు షాక్ గుర్రై ఒకరు మృతి

**పి.గన్నవరం మే 3,ప్రభాతవార్త :** మండలం లోని మండంగి గ్రామానికి చెందిన బీర రాంబాబు అనే వ్యక్తి విద్యుత్ షాక్ కు గుర్రై మృతి చెందాడు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి కో కన్వీనర్ నామన రాంబాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, ఎంపీపీ అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిండి వరదరాజు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## జనన గణన నిధులు వినియోగంపై సమీక్ష

### ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ కుమార్

**అమలాపురం, మే 3 ప్రభాతవార్త :** జనాభా గణనకు సంబంధించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల కేటాయించిన నిధులు వినియోగంపై బిల్లులు సమర్పిస్తూ యుటిలైజేషన్ సర్టిఫికెట్లు వెంటనే జారీ చేయాలని రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కె ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నందు జనాభా గణన గూర్చిన అంశాలపై ఆయన రెవెన్యూ అధికారులతో సమీ క్షించారు. కేటాయించిన నిధులు ఎప్పటికప్పుడు వినియోగిస్తూ మిగులు నిధులు ఉన్నట్లయితే సరెండర్ చేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో నిధులు కావని ఆయన స్పష్టం చేశారు. ఖర్చు చేసిన మేరకు ఎప్పటికప్పుడు బిల్లులు సమర్పించి మంజూరు కోరాలన్నారు అదేవిధంగా యుటిలై జేషన్ ధ్రువపత్రాలు సమర్పించాల న్నారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు మున్సిపల్ కమిషనర్ వీఐపీ నాయుడు కలెక్టరేట్ పరిపాల నాధికారి కాశీ విశ్వేశ్వర రావు తాసిల్దార్ పి శ్రీ పల్లవి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ రమణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### హెచ్ఎం హనుమంతరావు




**అంబాజీపేట,మే 03, ప్రభాతవార్త :** విద్య,క్రీడలకు సంబంధించిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకో వాలని హెచ్ఎం.బీర హనుమంతురావు చూసించారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ కు చెందిన శ్రీ వినాయక యాడ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ తరగతులను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం హెచ్ఎం హనుమంతరావు మాట్లాడుతూ 30 రోజులు పాటు నిర్వహించనున్న శిక్షణ శిబిరాన్ని మండల పరిధిలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో ఉన్నత స్థానానికి ఎదిగిన వారికి సమాజానికి సేవ చేయాలనే దృక్పథం రావడం పట్ల వినాయక యాడ్స్ అధినేత బి.వినాయకరావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అంబాజీపేట మండలంలోని విద్యార్థులు ఈ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పిఎంసి చైర్ పర్సన్ అరిగెల రామ తులసి, అశ్వా చైర్మన్ కామిశెట్టి మధుబాబు, బొక్కా అర్జునరావు, బొంతు రమేష్, జె.సతీష్ లు విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు.

## మినీ మహానాడు వాయిదా

**అమలాపురం, మే3,ప్రభాతవార్త :** భారీ వర్షాలకు దెబ్బతిన్న రైతాంగాన్ని పరామర్శించేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మే 4,5 తేదీలలో ఉభయ గోదావరి జిల్లాలలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో మే 5వ తేదీన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో అమలాపురంలో నిర్వహించ తలపెట్టిన స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు (టిడిపి మినీ మహానాడు) వాయిదా వేసినట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు తెలిపారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# గిన్నిస్ వరల్డ్ రికార్డులో అతి పెద్ద విగ్గు..



ఈ రోజుల్లో తమదైన ప్రతిభను ప్రదర్శించి రికార్డులు సృష్టించేవారి సంఖ్య పెరిగిపోతోంది. ఇందులో ఎక్కువభాగం మహిళలే ఉంటున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన డానీ రెనాల్డ్స్ కూడా ఇదే కోవకు చెందుతుంది. 2017లో అమెరికా తార డ్రూ బ్యారీమోర్ ఓ టివి కార్యక్రమంలో 7 అడుగుల 4 అంగుళాల వెడల్పు గల విగ్గు ధరించి రికార్డు సృష్టించింది. ఆమెను స్ఫూర్తిగా తీసుకున్న డానీ తను కూడా అంతకంటే పెద్ద విగ్గు తయారుచేసి ధరించాలనుకుంది. ఈ క్రమంలో ఇటీవలే 8 అడుగుల 6 అంగుళాల విగ్గు ధరించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఆమె గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం..

**ఆ కార్యక్రమం చూసి..** అమెరికా తార డ్రూ బ్యారీమోర్ 2017లో ఓ కార్యక్రమంలో 7 అడుగుల 4 అంగుళాల విగ్గు ధరించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఈ విగ్గును నిపుణులైన కెల్లీ హాన్సన్, రాండీ కార్చాగ్నోలు తయారుచేశారు. ఆస్ట్రేలియాకు చెందిన డానీ రెనాల్డ్స్ ఈ కార్యక్రమాన్ని చూసి ఎంతో స్ఫూర్తి పొందింది. తను కూడా పెద్ద విగ్గు తయారు చేసి ధరించానలుకుంది. అయితే స్వతహాగా ఆర్టిస్ట్ అయినా దానీకి ఇలా విగ్గు తయారు చేయడంలో ఎలాంటి అనుభవం లేదు. కానీ, తను అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలనుకుంది.

**రెండు నెలలు శ్రమించి...** డానీ తన లక్ష్యాన్ని చేరుకోవడానికి పక్కా ప్రణాళికను రూపొందించుకుంది. విగ్గు డిజైన్ కోసండ్రూ ధరించిన విగ్గునే స్ఫూర్తిగా తీసుకుంది. అందులో చిన్న చిన్న మార్పులు చేస్తూ ఒక డిజైన్‌ను రూపొందించింది. ఇందుకు కావాల్సిన సింథటిక్ జుట్టు, పెద్ద రిబ్బన్లు, ఫ్యాబ్రిక్‌ను సిద్ధం చేసుకుంది. అయితే విగ్గు తయారు చేయడంలో ఇంతకు ముందు ఎలాంటి నైపుణ్యం లేకపోవడంతో విగ్ ఆర్టిస్ట్ మెగ్ విల్సన్ సహాయం తీసుకోవాలనుకుంది. అయితే విగ్గు తయారు చేసే క్రమంలో ఆమెకు ఒక సవాలు ఎదురైంది. రికార్డు సాధించాలంటే పెద్ద విగ్గు తయారు చేయడమే కాకుండా దానిని ఎలాంటి ఇబ్బంది లేకుండా ధరించాలి. అప్పుడే సాధ్యమవుతుంది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని మెగ్‌తో కలిసి రెండు నెలలు నిర్విరామంగా శ్రమించి విగ్గు తయారు చేసింది. ఇందుకోసం దాదాపు నాలుగు వేల ఆస్ట్రేలియా డాలర్లు ఖర్చు పెట్టిందట. అంటే మన కరెన్సీలో సుమారు 2.20 లక్షలు అన్నమాట.

**ప్రదర్శన కూడా భారీగానే...** రెండు నెలల పాటు శ్రమించి తయారు చేసిన విగ్గుకు అంతే స్థాయిలో ప్రచారం కల్పించాలనుకుంది డానీ. ఇందుకోసం అడిలైడ్‌లోనే అతి పెద్ద గ్యాలరీ అయిన 'ఎస్ గ్యాలరీ'ని ఎంచుకుంది. ఇటీవలే జరిగిన ఓ ఎగ్జిబిషన్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల ముందు దీనిని ప్రదర్శించింది. ప్రదర్శనకు ముందు డ్రూ రికార్డును ప్రస్తావిస్తూ మెగ్‌తో కలిసి తాను స్వయంగా పెద్ద విగ్గు తయారుచేశానని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత అభిమానుల చప్పట్ల నడుమ ఆ విగ్గును ధరించింది. ఈ కార్యక్రమంలో సెలబ్రిటీ విగ్ మేకర్ మ్యాట్ జాన్సన్ కూడా ఉన్నారు. ఆ తర్వాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు ఆమెకు ప్రశంసాపత్రాన్ని అందించారు. అయితే దీనికి సంబంధించిన వీడియోని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు ఇటీవలే తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీనికి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. ❑



# మీ పట్ల మీకు శ్రద్ధ అవసరం



కుటుంబ సభ్యుల నుంచి కొంచెం ప్రేమ, కాస్త గౌరవం.. మహిళలు ఆశించేవి ఇవే కదా! మరి మీ సంగతేంటి? మీపై మీకు ప్రేమ, గౌరవం ఉన్నాయా? ముందు మన గురించి మనం శ్రద్ధ తీసుకోవాలి. అప్పుడే సంతోషంగా సాగగలమం టున్నారు మానసిక నిపుణులు.

1. మీకు మంచి అనిపించింది చేయండి. ప్రతిదీ ఇతరులు ఆమోదించాలని ఆశించొద్దు. అన్నీ అందరికీ నచ్చాలని లేదు. అంత మాత్రాన మీ ఇష్టాలను వదిలేసు కోవడం న్యాయం కాదు గదా! మీ కోసం మీరు కొంత సమయం కేటాయించు కోండి. అలాగే మీ ఆరోగ్యాన్నీ మీరే చూసు కోవాలి. ఇంటి పనులతోనే అలుపొచ్చే సింది. ఇక వ్యాయామం ఏం చేస్తానులే అనుకోవద్దు. రోజులో కొంతసేపైనా వ్యాయామం చేయండి.
2. పనుల ఒత్తిడితో అలసటగా అనిపిస్తే కాసేపు పక్కన పెట్టేసి నచ్చిన సినిమానో, కార్యక్రమమో చూడండి. సేదతీరినట్లు వుతుంది. ఎన్ని పనులున్నా కాసేపు ఏకాంతంగా గడపండి. మీ గురించి మీరు విశ్లేషించుకోండి. మీ వల్ల ఏదైనా పొరపాటు జరిగి వ్యధ చెందినా అవ తలి వారికి కారణం వివరించి, మరోసారి జాగ్రత్తగా ఉండండి, సరిపోతుంది. 3. బంధువులను కలవడం, దూర ప్రాంతాలకు వెళ్లడం లాంటి కోరికలను సంవత్సరాల తరబడి వాయిదా వేయొద్దు. అలాంటివి జీవితంలో నిరాసక్తతని తప్పించి ఉత్తేజాన్ని నింపుతాయి. 4. వారానికోసారి అయినా మీకు తెలిసిన ఆటలు ఆడండి. నైపుణ్యాలు లేవని వెనకడుగు వేయొద్దు. ఒలింపిక్స్‌లో పోటీ ఏం పడట్లేదుగా! ప్రయత్నిం చండి. సరదాగా ఉంటుంది. అలాగే.. ఎప్పుడూ ఏ విషయం లోనూ ఇతరు లతో పోల్చుకోకండి. మీకు మీరే పోటీ, మీకు మీరే సాటి! అది గుర్తుంచుకోండి. సగం నిరాశ దూరమవు తుంది. ❑


# ఆధునిక ఇయర్ కఫ్స్







ఇయర్ కఫ్స్... అచ్చమైన ఆధునికతకు ప్రతిరూపాలు కదూ! సంప్రదాయ వస్త్రధారణకీ దీన్ని జత చేస్తే ఇంకా బాగుంటుంది అనుకున్నారేమో! ఈ విధంగా బంగారంతో తీర్చిదిద్దేశారు. కాసులు, బుట్టలను జోడించేశారు. పచ్చలు, కెంపులు, రంగురాళ్లే కాదు. వజ్రాలతోనూ తీసుకొచ్చేశారు. చెవికి నిండుగా.. ముఖానికి ప్రత్యేక అందాన్ని తేవడమే కాదు..సంప్రదాయ వస్త్రధారణకు సరైన జతగా నిలుస్తూ బాగున్నాయి కదూ!











# సోడాతో సౌందర్య మెరుపు

పెళ్లిళ్ల సీజన్‌లో, పండుగల్లో పార్లర్లకు వెళ్లే సమయం ఉండక పోవచ్చు. అలాంటప్పుడు ఇంట్లో ఉండే పదార్థాలతోనే అందంగా మెరవటం ఎలాగో చూద్దాం. మనం వంటసోడాని నిత్యం ఏదో ఒక వంటలో ఉపయోగిస్తుంటాం. దీన్ని చర్మానికి ఉపయో గించి అందంగా మెరిసిపోవచ్చు కూడా. అదెలాగో చూద్దాం...

**తలుకుమనేలా..** చెంచా బేకింగ్ సోడాతో రెండు చెంచాల కమలా రసం కలపాలి. దీన్ని ముఖానికి మెడకు రాయాలి. 15 నిమిషాలపాటు అలాగే వదిలేసి తర్వాత నీళ్లలో ముంచిన దూదితో తుడిచాక చన్నీళ్లతో కడగాలి. కమలాల్లో విటమిన్ సి ఉంటుంది. ఇది చర్మంపై కొలాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. అలాగే చర్మంపై ఉండే మలినాలను తొలగించి చర్మాన్ని మెరిపిస్తుంది.

**మొటిమలను తొలగిద్దాం.....** ముఖంపై మొటిమలను మచ్చలను తొలగించేందుకు సోడా చక్కటి ప్యాక్‌లా ఉపయోగపడుతుంది. చెంచా వంటసోడాతో రెండు చెంచాల నీటిని కలిపి పేస్ట్‌లా తయారుచేయాలి. దాన్ని ముఖానికి రాసి రెండు నుంచి మూడు నిమిషల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. దీంతో చర్మంపై ఉండే రంధ్రాలు తెరుచుకుంటాయి. ఐస్‌క్యూబ్‌తో కొద్దిసేపు మర్దనా చేయాలి. తరచూ ఇలా చేస్తే మొటిమలు తొలగిపోవడమే కాకుండా చర్మం కాంతులీనుతుంది.

**పెదాల కోసం..** లిప్‌స్టిక్‌ని గంటల తరబడి అలాగే ఉంచటం వల్ల పెదాలు సహజ సౌందర్యాన్ని కోల్పోయి నిర్జీవంగా మరతాయి. ఇలాంటి సమయంలో బేకింగ్‌సోడా, తేనె సమపాళ్లలో ఒక చెంచా చొప్పున తీసుకొని కలపాలి. పెదాలు మరీ పొడిబారి ఉంటే సోడా కంటే ఎక్కువ మోతాదు లో తేనె తీసు కోవాలి. దీన్ని పెదాలకు రాసి సున్నితంగా వ్యతిరేక దిశలో మర్దన చేయాలి. ఈ మిశ్రమం పెదాలపై మృతకణాలు తొలగిపోయి. తేమ అందేలా చేస్తుంది. కొద్ది నిమిషాల తేడాతో దీన్ని రెండు సార్లు రాసి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకొని ఎస్‌పిఎఫ్ ఉన్న లిప్‌బామ్‌ని రాసుకోవాలి. తరచూ ఇలా చేస్తుంటేచక్కని గులాబీరంగు పెదాలు మీ సొంతం.

**దుర్వాసన లేకుండా..** శరీరాన్ని తాజాగా ఉంచటమే కాకుండా చెమట వాసన రాకుండా ఉంచేందుకు వంటసోడా చక్కగా పనిచేస్తుంది. తాజా నిమ్మరసంతో, వంటసోడాని సమపాళ్లలో తీసుకొని ఈ మిశ్రమాన్ని బాగా కలపాలి. దీన్ని మెడ, చెమట ఎక్కువగా ఉండే బాహుమూలల్లో రాయాలి. 15 నిమిషాల తర్వాత స్నానం చేయాలి. ఒక వారం ఇలా ప్రతిరోజూ చేసి చూడండి శరీరం తాజాగా ఉంటుంది. తేడా మీరే గమనిస్తారు. ❑




**చెలి చిట్కా**

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.

## మిమిడిపోహా

**కావాల్సినవి :** తురిమిన పచ్చి మామిడి - ఒక కప్పు, పోహా (అటుకులు)- 2 కప్పులు, సెనగపప్పు-1 టీస్పూను, మినపప్పు 1 టీ స్పూను, జీడిపప్పు-10, సన్నగా తరిగిన పచ్చిమిర్చి - 4, ఎండుమిర్చి - 1, ఆవాలు-అరటీస్పూను, పసుపు-అర టీ స్పూను, కరివేపాకు-ఒక రెబ్బ, నువ్వుల నూనె-2 టీస్పూన్లు, ఉప్పు-తగినంత.

**తయారీ :** ముందూ అటుకులను నీళ్లలో పోసి, రెండు నిమిషాలాగి నీళ్లు వడకట్టి, అటుకులు పిండాలి. ఒక బాండీలో నూనెవేసి, వేడైన తర్వాత ఆవాలు, కరివేపాకు, ఎండుమిర్చి వేయాలి. అవి వేగిన తర్వాత సెనగపప్పు, మినపప్పు, జీడిపప్పు, పచ్చిమిర్చి పసుపు వేసి, దోరగా వేగిన తర్వాత తురిమిన మామిడి కాయ వేయాలి. బాగా కలిగి ఉప్పు, నీళ్లలో పిండిన అటుకులు వేసి కలిపితే పోహా రెడీ. పుల్లగా, కారంగా ఉంటే ఈ స్నాక్ హెల్దీ కూడా. ఇంటిల్లిపాది ఇష్టంగా తినొచ్చు. ❑



# దుష్టులకు దూరంగా ఉండాలి !

**వ్యధ**

**ప్రశ్న:** నేను కాలేజీలో చదివేటప్పుడు నా స్నేహితురాలు ఒక అబ్బాయిని ప్రేమించింది. అతను నమ్మించి వెంట తిప్పుకుని ఆఖరికి మోసం చేశాడు. దీంతో తట్టుకోలేక ఆమె ఆత్మహత్య చేసుకున్నది. నేను ఒక అబ్బాయిని ఇష్టపడ్డాను. అయితే మా తల్లిదండ్రులు వేరొకరికి ఇచ్చి పెళ్ళి చేశారు. నా భర్త పెళ్లయిన మూడునెలలకంతా అనారోగ్య కారణంగా చనిపోయారు. ప్రస్తుతము మా అన్న కుమారుడు విశాఖ పట్నంలో ఇంటర్ చదువుతున్నందున అతనికి తోడుగా ఉంటున్నాను. అతను కాలేజికి వెళ్లిన తరువాత రోజంతా ఇంట్లో ఒక్కతినే ఉండాలంటే బోరుగా ఉంది. అలా అని ఎవరంటే వారితో మాట్లాడాలన్నా స్నేహం చేయాలన్నా భయంగా ఉంటుంది. అందుకని మీతో రోజు ఛాటింగ్ చేయాలని భావిస్తున్నాను అంటూ ఒక అమ్మాయి నాకు వాట్సప్ మెసేజ్ చేసింది. మీరు ఎవరో వివరాలు తెలియకుండా స్నేహం చేయలేను కాబట్టి మిమ్మల్ని గూర్చి తెలుపగలరు అని మెసేజ్ పెట్టాను. నా పేరు కీర్తి (మార్చాను) డిగ్రీవరకు చదువుకున్నాను మాది విజయనగరం మా అన్న కుమారునికి తోడుగా విశాఖ పట్నంలో ఉంటు న్నాను. నా వయస్సు 29 సంవత్సరాలు. అందంగా ఉంటాను. అవసరమైతే నా ఫోటోలు కూడ పెడతాను. అంటూ తిరిగి మెసేజ్ చేసింది. అందం, ఫోటోలు అన గానే నాకు అనుమానం వచ్చింది. నేను ఎవరో మీకు తెలుసా అంటే తెలుసని, మా వారిపేరు, వృత్తి చెప్పింది. దీంతో నా అను మానం బలపడింది. నాఫోన్ మావారి పేరుతో ఉంటుంది అలాగే వాట్సప్ స్టేటస్ లో ఆయన ఫోటో ఉంటుంది. కాబట్టి ఆమె నన్ను మా ఆయన అనుకుని ఏదో ఆశించి స్నేహం పేరు చెపుతుందని అర్థమయ్యింది. దీంతో ఇంకొంత సమా చారం సేకరిద్దామని భావించాను. మీరు ఒంటరిగా ఉండటం ఎందుకు మళ్ళీ పెళ్లిచేసుకోవచ్చు కదా అని ప్రశ్నిం చాను. దానికి ఆమె సమాదానం చెపుతూ, ప్రేమ పెళ్ళి అంటే భయమని అందుకే నాతో (మా ఆయనతో) ప్రేమ పూర్వక స్నేహం చేయాలని ఉందని చెప్పింది. దీంతో నాలో ఆసక్తి పెరిగి అలాగే రేపు మాట్లాడుదామని చెప్పి ఆపేశాను. మరుసటి రోజు ఆమె అందమైన ఫోటోలు పంపింది. ఆ రోజు తన పుట్టిన రోజు అని ప్రేమ పూర్వకంగా ఐదువేలు ఫోన్ పే చేయమని మెసేజ్ పెట్టింది. దీంతో ఆ అమ్మాయి ఎలాంటిదో అర్థమయ్యింది. అమ్మా నేను మీరనుకున్న ఆయన భార్యను ఇలాంటి నీతిమాలిన జీవితం మంచిది కాదంటుమందలించాను. దీంతో ఆమె భయపడి మెసేజ్‌లు అన్నీ డిలీట్ చేసి నా నెంబర్ బ్లాక్ చేసింది. ఈ విషయం సమాజానికి తెలిపి జాగృతి కలిగించాలని రాసాను. అలాగే ఇలాంటి వారిని మార్చాలంటే ఏమి చేయాలో చెపుతారని ఆశిస్తాను.

- ఒక సోదరి, విశాఖ పట్నం.




డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**జవాబు:** అమ్మా, సమాజం లో వివిధ రకాల మనస్తత్వం ఉన్న వారు ఉన్నారు. కొంత మంది అడ్డ దారిలో డబ్బు సంపాదించాలని ప్రయత్ని స్తుంటారు. ఏమార్చడం, మోసలు చేయడం కొందరికి అలవాటుగా మారుతుంది. కొందరు దిగజారిన పనులు చేస్తుంటారు. ఇలాంటి ప్రవర్తన ఉన్నవారిని అసాంఘిక ప్రవృత్తి కలవారుగా చెప్పవచ్చు. దీనిని కాండక్టు డిజార్డర్ అని కూడ అనవచ్చు. ఆ అమ్మాయి మీ వారిని వలలో వేసుకుని, తన సరదాలు తీర్చు కోవాలని భావించి వుండవచ్చు. లేదా పేరు, డబ్బు ఉన్న వారు కాబట్టి బ్లాక్ మెయిల్ చేయాలని భావించి ఉండవచ్చు. సోషియల్ మీడియా ద్వారా కొంత మంది, అశ్లీల, అసాంఘిక, అసభ్య పనులకు అలవాటుపడుతున్నారు. వారిలో పరివర్తన తీసుకరావడం అంతసులభం కాదు. అలాంటి వారు అసలు సైకాలజిస్టులను కలవడానికే ఇష్టపడరు. అందరిని ఎలా మార్చాలని ఆలోచించడం కంటే దుష్టులకు దూరంగా ఉండడమే మంచిది. కాబట్టి సోషియల్ మీడియా మోసాల పట్ల జాగ్రత్త పాటించడమే సరైనది. ❑



# పురస్కారం



**ఆధ్యాత్మికం**

**సాయిబాబా జీవిత చరిత్రలో** ఎందరో భక్తులు, సందర్శకులు ఒకొక్కరు ఒకొక్క విధంగా సాయి సాహిత్యంలో దర్శనమిచ్చారు. సాయి పిలిపించు కొన్న వారొకరకంగా ఉంటారు. సాయి తిరస్కరించిన వారూ ఉన్నారు. అయితే ఆ తిరస్కారంతో కథ అయిపోయి నట్లేనా? అవుననవచ్చు కాదన వచ్చు. ఒక ఆంగ్లేయుడు వచ్చాడు. షిరిడీలో సాయిని దర్శించాలని, ఆయన హస్తాన్ని చుంబించాలని అతని కోరిక. ఆ కోరిక అతనికి న్యాయబద్ధముగా కన్పించవచ్చును. కాని సనాతన హిందువులకు అలా అనిపించదు. ఎవరికి ఎలా అనిపించినా సాయికి లెక్కలేదు. సాయి మాటే సుగ్రీవాజ్ఞ. అతనిని లోనికి రానీయలేదు. కారణం తెలియదు. అయినా అతనిపై సాయికి అనుగ్రహం లేదన కూడదు. అతడు షిరిడీని విడిచి వెళ్లటానికి అనుమతి కోరినప్పుడు సాయి అనుమతివ్వలేదు. సాయి మాట కాదని ప్రయాణం కట్టాడు. ఆసుపత్రి పాలయ్యాడు. సాయి తన దర్శనాన్ని కోరిన కర్టిన్ దంపతులను దర్శనాన్ని తిరస్క రించ లేదుకాని, ఎప్పటిక ప్పుడు 'ఇప్పుడు కాదు, కాసేపయిన తరువాత' అనే వాడు. అది వారు తమను పరీక్షిస్తు న్నారని గ్రహించలేక దర్శనం చేసుకోకుండానే వెళ్లిపోయారు. హరివినాయక సాఠే అనే సాయి భక్తుడు తన వంటవాడైన మేఘశ్యాముడిని సాయి వద్దకు పంపాడు. అతనిచే సాయికి శివుని చేసే అభిషేకం చేసినట్లు చేయిద్దామనే తలంపుతో కాని సాయిబాబా ముస్లిం అని తెలియటంతో మేఘుడు తన గురువైన సాఠే వద్దకు వెళ్లి సాఠేను 'ఇల్లా మశీదు, తలకా సెల్లాముడి కట్టు జడగా, చేత సటకా మే నెల్లా కఫ్నీ! జపమా 'అలా మాలిక్'.. శివుడగు నెట్ల య్యా'? అని ప్రశ్ని స్తాడు. త్రయం బేకేశ్వ రం లోని శివలింగానికి బదులు సాయిని చూచి చకితుడవు తాడు. సాయియే తన శివుడని గ్రహిస్తాడు. ఒక షిరిడీకి వెళ్లిన తరువాత అతడు తన జీవిత కాలమతా సాయి శివ సేవలోనే ఉండి పోయాడు. సాయే ఈశ్వరుడని గ్రహించిన మేఘుడు ప్రతి నిత్యము ఒంటి కాలిపై నిలబడి, ఏకాగ్ర దృష్టితో సాయికి ఆరతులిచ్చేవాడు. ప్రతి రోజు మైళ్లదైరం నడిచి బిల్వ పత్రాలను సేకరించి వాటితో సాయికి పూజ చేసేవాడు. మేఘుడు సాయి వైపు ఎన్ని వేల అడుగులు వేశాడో ఊహించ లేము. ఫలితం గా సాయి సాయి జ్యాన్ని పొం దాడు. రాముడు సీతకై విలపిస్తాడు అరణ్యం లో, సాయి కూడా మేఘుని మృతి పట్ల విలపి స్తాడు, మేఘశ్యాముడు సాయి శివునిలో ఐక్యమైన రోజు 19, జనవరి 1912 ఈనాడు మేఘుని, సాయి శివుని స్మరిద్దాం తరిద్దాం.

- యం.పి.సాయినాథ్

# నాకు డబ్బు ప్రాధాన్యత కాదు.. పాత్ర ముఖ్యం..

స్టార్ హీరో గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'రామబాణం'.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో ప్రముఖ నటుడు జగపతిబాబు విలక్షణ పాత్రలో కన్పించనున్నారు. మే 5న ఈచిత్రం విడుదల సందర్భంగా **జగపతిబాబు**తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..



**'రామబాణం' కథ ఒప్పుకోవటానికి కారణం?**
ఇపుడనీన హారర్, యాక్షన్, థ్రిల్లర్స్ ఎక్కువగా వస్తున్నాయి.. ఫ్యామిలీ డ్రామా వచ్చి చాలా కాలమైంది.. అలాగే గోపీచంద్, శ్రీవాస్, నేను కలిసి లక్ష్యం మూవీ చేశాం. ఇది మెయిన్ ఎట్రాక్షన్.. అలాగే రామబాణం లో అన్నదమ్ముల కాన్సెప్ట్ అద్భుతంగా కుదిరింది.. గతంలో చేసిన శివరామరాజు కూడ అన్నదమ్ముల కథే. ఈసినిమా చూసి విడిపోయిన కొన్ని కుటుంబాలు కలిశాయి.. రామబాణం కూడ చాలా మంచి ఉద్దేశ్యంతో చేసిన సినిమా.. సింగిల్ సెన్సార్ కట్ లేకుండా హాయిగా ఓ మంచిసినిమా చూశామనే అనుభూతిని కల్గిస్తుంది రామబాణం.

**జగపతిబాబు పాత్ర బావుండాలని హీరోలు కూడ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కదా.. ఆ కోణంలో చూసుకుంటే రామబాణంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
ఇప్పటి వరకు దాదాపు 70కి పైగా క్యారెక్టర్ రోల్స్ చేశాను.. అయితే ఇందులో చెప్పుకోవటానికి ఏడెనిమిది సినిమాలే ఉన్నాయి.. కొన్ని సరిగ్గా వాడుకోలేదని చెప్పాలి.. రామబాణంలోగోపీచంద్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి.. అన్నదమ్ముల కథ కావాలి.. ఇద్దరి పాత్రలు పండితేనే సినిమా ఆడుతుందని గోపీచంద్ కచ్చితంగా ఉన్నారు. అది క్లైమాక్స్‌లో తెలుస్తుంది.. ఈ విషయంలో గోపీచంద్‌ను మెచ్చుకోవాలి.. సెంటిమెంట్ తగ్గిపోయిన రోజుల్లో ఇలాంటి కథలు రావటం చాలా అవసరమని నా భావన.

**నెగిటివ్ రోల్స్ బలంగా చేస్తున్న సమయంలో మళ్లీ పాజిటివ్ రోల్స్ వైపు రావటానికి కారణం?**
నేను యాక్టర్‌ని.. అందులోనూ డైరెక్టర్ యాక్టర్‌ని, డైరెక్టర్‌కి ఏం కావాలో వాళ్ల కళ్లతో చూస్తే అర్ధమవుతుంది. ఆ ఫీల్ వచ్చినపుడు పెర్ఫామెన్స్ కూడ బాగుంటుంది.. ఇపుడు మంచి డైరెక్టర్లు ఉన్నారు. కొన్నిటికి కాంబినేషన్ కుదురుతుంది..

**అన్నీ న్యూక్లియర్ ఫ్యామిలీలు అయిపోతున్నాయి? ఫ్యామిలీ కథలు జనాలు చూడటం లేదనే అభిప్రాయం కూడ ఉంది.. ఇలాంటి సమయంలో రామబాణం రావటం ఎలా అన్పిస్తోంది?**
రామబాణం గొప్పదనం అదే.. ఇపుడు సెంటిమెంట్ తగ్గిపోయింది. నెగిటివిటీ పెరిగిపోయింది.. సినిమా ఎంత క్రూరంగా ఉంటే అంత బాగుంటుంది.. ఆందుకే నేను సక్సెస్ అయ్యాను (నవ్వుతూ).. అయితే అంత నెగిటివిటీలో కూడ పాజిటివిటీ ఉందని చెప్పటానికి వస్తుంది రామబాణం.

**ఖుష్బూగారితో కలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**
ఖుష్బూకి నాకు స్నేహం చిన్నప్పటి నుంచి ఉంది.. కానీ ఎపుడూ సినిమా చేయటం కుదరలేదు.. తనుమంచి కంఫర్టబుల్ ఆర్టిస్టు.. తనతో కచ్చితంగా మళ్లీ మళ్లీ వర్క్‌చేస్తా..

**ఇపుడు ఏదైనా పాత్ర నచ్చకపోతే నో చెప్పగలుగుతున్నారా?**
కాంబినేషనన ఉంటే చాలు.. సెట్ ప్రాపర్టీగా కావాలనుకునే పాత్రలు చేయటం లేదు. ఒక రిచ్‌నెస్ కావాలి.. జగపతిబాబు ఉన్నాడు. పెట్టేయండనే సినిమాలకు నేను రాను.. గతంలో అలాంటివి తప్పక చేశాను.. కానీఇపుడు అలాంటి వాటికి నో చెబుతున్నా.

**బాలీవుడ్ వలన మైలేజ్ వస్తుందా?**
వందశాతం వస్తుంది.. అందులో సల్మాన్‌ఖాన్‌తో చేసిన సినిమాతో డౌట్ లేకుండా వచ్చింది.. ఇపుడు బాలీవుడ్ నుంచి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

**మీ సెకండ్ ఇన్నింగ్స్‌లో మార్కెట్, స్టార్‌డమ్ పెరిగాయి కదా.. ఎలా అన్పిస్తోంది?**
నా జీవితమే పెరిగింది. (నవ్వుతూ).. ఈ ఫేజ్ అన్ని రకాలుగా బావుంది.. హీరో అనేది పెద్ద బాధ్యత.. ఇపుడా ఒత్తిడి లేకపోవటంతో దర్శకుడు కోరుకునే పెర్ఫామెన్స్ డెలివరీ చేయటం ఇంకా సులువవుతుంది..

**సెకండ్ ఇన్నింగ్స్‌లో మీకు బాగా నచ్చిన పాత్ర?**
లెజెండ్‌లో చేసిన పాత్ర.. అది అన్‌బిలీవిబుల్ క్యారెక్టర్. తర్వాత అరవింద సమేత.. రంగస్థలం కూడ తృప్తినిచ్చాయి.


**రామబాణంలో ఆర్గానిక్ ఫుడ్ అనే పాయింట్ ఉంది.. మీరు ఆర్గానిక్ ఫుడ్ ఇష్టపతారు దాని గురించి?**
ఆర్గానిక్ ఫుడ్ అనేది లేదు.. మనం తినే రైస్‌లో కూడ లేదు.. చద్దన్నం యుఎస్‌లో కూడ హెల్తీఫుడ్.. ఆ సెన్స్ వస్తుంది.. కానీ ఎవరూ సరిగా ఫాలో కావటం లేదు.. నాకు చద్దన్నం, పప్పుచారు అన్నం చాలా ఇష్టం.. ఇప్పటికీ అదే తింటాను.

**సముద్రం అనే వెబ్‌సిరీస్ అనుకున్నారు కదా.. ఏమైంది?**
మెటీరియల్ షూట్ చేశాం. కానీ మేం అనుకున్నట్టు రాలేదు.. దీంతో నా లైబ్రరీలోనే ఉంచేశాను.. అలాంటి కంటెంట్ తీసే సెన్సిబులిటీ ఉన్న దర్శకుడు దొరికినపుడు దాని గురించి ఆలోచిస్తాను.

**చిన్న సినిమాలు, యువదర్శకులు మిమ్మల్ని అప్రోచ్ అవ్వాలంటే వారి కోణం ఎలా ఉంది?**
చిన్న సినిమా అనేది ఉండదు. సినిమా హిట్ అయితే పెద్ద సినిమా అవుతుంది.. కలర్‌ఫొటో, కేరాఫ్ కంచరపాలెం, బలగం సినిమాలు చూశాను.. నాకు చాలా నచ్చాయి.. అందులో నేను నేను అనే బాధ కూడ ఉంది.. అయితే నేను చిన్న సినిమాలు చేయను, వారికి అందనని ఫిక్స్ అయిపోయారు. రెండూ తప్పే... నాకు డబ్బు ప్రాధాన్యత కాదు.. పాత్ర సినిమా ముఖ్యం.. నాకు రెమ్యూనరేషన్ కంటే ప్యాషన్ ముఖ్యం.


**చాలా పాత్రలు చేశారు కదా.. ఇంకా చేయాలనుకునే పాత్ర ఉందా?**
నాకు గాడ్‌ఫాదర్ లాంటి పాత్ర చేయాలని ఉంది.. అలాగే 'గాయం'కు మరోస్థాయిలో ఉండే పాత్ర చేయాలని ఉంది.

## 'భువన విజయమ్' రిలీజ్ డేట్



సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిశోర్, ధనరాజ్ ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు యల మంద చరణ్ దర్శకత్వంలో హిమాలయ స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా బ్యానర్లపై కిరణ్, వి ఎస్కె నిర్మిస్తున్న చిత్రం భువన విజయమ్. ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇప్పటికే టీజర్, థీమ్‌సాంగ్ బర్త్ ఆఫ్ భువన విజయమ్. సినిమాపై ఆసక్తిని పెంచాయి... తాజాగా మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు.. మే 12న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబో తోంది.. శ్రీమతి లక్ష్మి సమర్పిస్తున్నారు.శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు..

## పదేళ్ల కష్టం 'బలగం'తో ఫలించింది: సంజయ్ కృష్ణ



పదేళ్ల కష్టం బలగం సినిమాతో ఫలించిందని యాక్టర్ సంజయ్ కృష్ణ అన్నారు. ఆయన ఇండస్ట్రీ లోకి ఎలా వచ్చారో ఆయన మాటల్లోనే.. మే 5న ఆయన పుట్టిన రోజు సందర్భంగా సంజయ్ కృష్ణ చిట్‌చాట్... బలగంలో నటించి సక్సెస్ సాధించాను.. ఇంటర్ వరకు నా ఎడ్యుకేషన్ అంతా విజయవాడలోనే జరిగింది.. తర్వాత హైదరాబాద్‌లోని అరోరా డిగ్రీ కళాశాలలో చదివాను.. తర్వాత అమెరికాలో ఎంబిఎ పూర్తి చేశాను.. ఇండియాకు వచ్చి ఎల్ఎల్‌బి చేశాను.. ఇక్కడకు వచ్చాక సినిమాల్లో ట్రై చేశా.. ఆడిషన్స్‌కువెళ్లి అక్కడ రూ.50, 000 పోగొట్టుకున్నాను.. తర్వాత 2013లో రిలీజ్ అయిన కాలిచరణ్ మూవీలో అవకాశం వచ్చింది. తర్వాత సాగర్‌కి చంద్ర పరచయం అవ్వటంతో అప్పట్లో ఒకడుండేవాడు అనే సినిమాలో మంచి క్యారెక్టర్ దొరికింది.. అది నాకు ప్లస్ అయ్యింది. తర్వాత కాటమరాయుడు లో చేశాను.. అలా 32 సినిమాల్లో నటించాను. ఆచార్య, గని, అఖండ, భీమ్లానాయక్ చిత్రాల్లో నేనున్నాను.. దీంతో ఇక సెట్ అయ్యింది. బ్రేక్ వచ్చేసింది అనుకున్నా.. కానీ మళ్లీ ఇంట్రడక్షన్ చేసుకోవాల్సి వచ్చేది.. ఆశలు వదులుకుని ఆల్‌రెడీ చదువుతున్నాను.. కాబట్టి ఏడాది నుంచి అడ్వకేట్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో బలగం రావటం జరిగింది.. అది పెద్ద హిట్ కావటంతో యాజ్ ఎ యాక్టర్ నాకది సక్సెస్.. ఇన్నేళ్ల కష్టం ఇపుడిలా సక్సెస్ వచ్చింది.




## విజయ్ దేవరకొండ కొత్తచిత్రం ప్రారంభం



విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి ఓచిత్రాన్ని రూపొందించ నున్న సంగతితెలిసిందే. విజయ్ దేవరకొండ కెరీర్‌లో 12వ చిత్రంగా తెరకెక్కనున్న ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమ ర్పణలో ఎస్.నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత ఎస్.రాధాకృష్ణ (చినబాబు) తన చేతులమీదుగా స్క్రిప్టును యూనిట్‌కు అందజేశారు.. తొలి సన్నివేశానికి ప్రగతి ప్రింటర్స్ ఎండి పరుచూరి మహేంద్ర కెమెరా స్విచ్చాన్ చేయగా, హాన రరీ కౌన్సిల్ జనరల్ ఆఫ్ సౌత్ కొరియా చుక్కపల్లి సురేష్ క్లాప్ ఇచ్చారు. అభిమానులు, ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రాన్ని అందిస్తామని యూనిట్ నమ్మ కంగా చెబుతోంది.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్.అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానుంది.

## ఆ లోటుని 'రామబాణం' భర్తీ చేస్తుంది: దర్శకుడు శ్రీవాస్

లక్ష్యం,లౌక్యం వంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత... గోపీచంద్ సరసన డింపుల్ హాయతి నటిస్తోఆది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా **దర్శకుడు శ్రీవాస్** మీడియాతో మాట్లాడారు.



**'రామబాణం' ట్రైలర్ చూస్తుంటే మీ స్టయిల్‌లో మాస్ స్టైలిష్ యాక్షన్ కన్పిస్తోంది.. ఇప్పటి ప్రేక్షకుల ట్రెండ్‌కు తగ్గ అంశాలు ఇందులో ఎలా ఉండబోతున్నాయి?**
గోపీచంద్‌గారు నేను కలిసి మళ్లీ సిఇమా చేయాలని అనుకున్నపుడు ఒక మంచి యాక్షన్ సినిమా చేయాలని అనుకున్నాను.. అయితే లక్ష్యం, లౌక్యం ఫ్యామిలీఆడియెన్స్‌తో పాటు మాస్ క్లాస్ అందరూ లైక్ చేసిన కథలు, మళ్లీ కలిసి చేస్తున్నపుడు మన నుంచి ప్రేక్షకులు అలాంటి సినిమా కోరుకుంటారు.. అని గోపీచంద్‌గారు నేను భావించాం... ఆయనకి ఉండే యాక్షన్, ఎమోషన్స్ అన్నీ చక్కగా కుదిరేలా అదే సమయంలో మంచి ఉద్దేశ్యం ఉన్న కథ చేయాలని అనుకున్నాం.. అన్నదమ్ముల అనుబంధం మీద ఓ కొత్త పాయింట్ దొరికతే దాన్ని అన్ని ఎమోషన్స్ ఎలిమెంట్స్ ఉన్న కథ చేయటం జరిగింది.

**ఈసినిమాకు మొదట లక్ష్యం 2 అనే టైటిళ్నుఉ అనుకున్నారట.. బాలకృష్ణగారు రామబాణం టైటిల్‌ను సూచించారని విన్నాం?**
గోపీచంద్, జగపతిబాబు గారు మళ్లీ కలిసి చేస్తున్నారు కాబట్టి కొన్ని రోఉలు లక్ష్యం2 అని వర్కింగ్ టైటిల్ అనుకున్నాం. అయితే ఈసినిమా వచ్చి చాలా ఏళ్లు గడిచింది. మళ్లీ ఆ కథకు సీక్వెల్ అనుకునే ఛాన్స్ ఉంది కాబట్ట ప్రత్యామ్నాయం చూశాం..

**ఆర్గానిక్ ఫుడ్ అనేది చాలా పెద్ద సబ్జెక్టు కదా.. దాని మూలాల్లోకి వెళ్లారా?**
ఆర్గానిక్ ఫుడన పాయింట్‌ను కథకు ఎంత అవసరమో అంత వాడాం.. ఏ కథ చేయాలన్నా కాన్ఫ్లిక్ట్ కావాలి.. కాన్ఫ్లిక్ట్ గురించి ఆలోచించినపుడు కరోనా తర్వాత జనాల్లో ఫుడ్‌పై అవగాహన పెరిగింది.. దాని రిలేట్‌గా పెడితే ఇంకా కనెక్టింగ్‌గా ఉంటుందని అన్పించింది.. ఆర్గానిక్ ఫుడ్ పెద్ద సబ్జెక్టు.. ఈసినిమా కథకు ఎంత కావాలో అంతవరకు చెప్పాం.

**ప్రేక్షకుల అభిరుచి మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతున్న సమయంలో రామబాణం లాంటి కథలు చేయటం రిస్కఅన్పించలేదా?**
హారర్, డార్క్, రగ్గడ్ మూవీస్ విడుదలై విజయం సాధిస్తే.. అందరూ అవే సినిమాలు చూస్తారని అనుకుంటాం కానీ, నాకున్న అనుభవం అవగాహన ప్రకారం.. కటుంబం అంతా కలిసి వెళ్లి చూడ టానికి ఒక మంచి సినిమా కావాలి.. అందరూ కూర్చుని హ్యాపీగా చూసే సినిమా అవసరం.. ఫ్యామిలీ అంతా కూర్చుని చూసే సిఇమా రావటం లేదనే వెలితి ఎపుడూ ఉంటుంది. ఆ వెలితిని రామబాణం భర్తీచేస్తుంది.

**మీరు ఎక్కువ ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న చిత్రాలు చేస్తారు కదా.. ఇది మీ సేఫ్ జోన్ అని భావిస్తారా?**
ఫ్యామిలీ ఎమోషన్స్ తీయటం అంత తేలిక కాదండి.. అది సేఫ్‌జోన్ జోనర్ కూడా కాదు.. హారర్, థ్రిల్లర్స్ యాక్షన్, కొరియన్, ఇంగ్లీషు చిత్రాలు చూసి ప్రేరణ పొందే అవకాశం ఉంది. కానీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ అలా కాదు. కథ పాత్రలు మన జీవితం నుంచి రావాలి.. మనం నిత్యం చూసే పాత్రలోనే కొత్తదనం చూపించటం అంత తేలిక కాదు. నేను ఇలాంటి తరహాసినిమాలు చేయటానికి నేను వచ్చిన నేపథ్యం కారణం కావచ్చు. అలాగే ఇలాంటి చిత్రాల్లో నాకు ప్రేక్షకుల నుంచి ఆదరణ లభించింది.. అయితే దర్శకుడిగా అన్ని రకాల చిత్రాలు చేయటానికి సిద్ధం

**సొంత కథ, బయటి కథ ..ఈ రెండింటిలో ఏది చేయటానికి ఇష్టపడతారు?**
నేను రెండూ చేయగలను... దాసరి గారిలా సొంతగా కథ రాసుకుని డైరెక్టు చేయగలను. అలాగే రాఘవేంద్రరావుగారిలా ఎవరైనా మంచి పాయింట్ చెబితే దాన్ని స్క్రిప్టుగా మలచుకోగలను.. అయితే రెడీమేడ్‌గా ఉన్న మంచి కథలను ఎంచుకుని దర్శకత్వంవైపు ఎక్కువ దృష్టి పెట్టాలనేది నా వ్యక్తిగత అభిప్రాయం.

**పాన్‌ఇండియా సినిమాలు చేసే ఆలోచన ఉందా?**
మనం చేసేసినిమా పాన్‌ఇండియా వెళ్లాలి కానీ,, పాన్‌ఇండియా సినిమా అనుకుఇ చేస్తే కుదరదని నా అభిప్రాయం.

**గోపీచంద్‌తో రెండు సినిమాలుచేశారు కదా.. ఆ అనుబంధం రామాబాణంలో ఎంత హెల్ప్ అయ్యింది?**
గోపీచంద్‌గారి బాడీ లాంగ్వేజ్‌పై ముందే ఒక అవగాహన ఉంది.. ఆయనకి ఎలాంటి సీన్స్ నప్పుతాయనేది స్క్రిప్ట్‌లెవల్‌లోనే ఫిల్టర్ అయిపోతాయి.. తర్వాత వర్క్ చేయటం చాలా తేలికగా ఉంటుంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతల గురించి?**
రామబాణం లాంటి సినిమాలు గ్రాండ్ స్కిల్ చేయాలని అనుకున్నపుడు కథను అర్ధం చేసుకుని అన్నీ సమకూర్చే నిర్మాతలు కావాలి.. రామబాణం సినిమా ఇంత గ్రాండ్‌గా రావటానికి కారణం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌గారు.. వివేక్‌గారు. ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. రామబాణం చూస్తున్నపుడు ప్రేక్షకులకు ఫుల్‌మీల్స్‌లా ఉంటుంది.. ఈ సమ్మర్‌కి ప్రేక్షకులకు మంచి అనుభూతి ఇస్తుంది.

# 60 సినిమాలు అద్భుతమైన ప్రయాణం..



'నాంది'తో విజయవంతమైన చిత్రాన్ని అందించిన హీరో అల్లరి నరేష్.. దర్శకుడు విజయ్ కనకమేడల మరో యూనిక్ ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో రాబోతున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్‌పెద్ది నిర్మించారు. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటించింది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరో **'అల్లరి' నరేష్** మీడియాతో మాట్లాడారు.

**'ఉగ్రం'పై చాలా నమ్మకంగా కన్పిస్తున్నారు?**
అవునండీ... చాలా నమ్మకంగా ఉన్నాను.. ఉగ్రం సిఇమా చూసిన తర్వాత ప్రతి క్రాఫ్ట్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు.. శ్రీచరణ్ దాదాపు రెండున్నర నెలలు కష్టపడి చాలా కొత్త సౌండ్ చేశాడు.. అలాగే బ్రహ్మకడలి సిద్ ఎడిటర్ ప్రసాద్, అబ్బూరి రవిగారు ఇలా అందరం కలిసి టీం వర్క్‌చేశాం.. నాంది తర్వాత టీం అందరిపై అంచనాలు పెరిగాయి.. ఆ అంచనాలు అందుకోవటం కోసం పదింతలు కసిగా పనిచేశాం..

**'నాంది', మారేడుమిల్లి, ఉగ్రం మూడు సిరియస్ కథలే చేశారు కదా.. అదే జోనర్‌లో వెళ్లాలని అనుకుంటున్నారా?**
నాందికి ముందు రచయితలు నన్ను దృష్టిలోపెట్టుకుని ఒక తరహా కతలు రాసేవారు. మహర్షి తర్వాత ఇలాంటి సినిమాలు కూడ చేయగలను అని కొత్త కథలు రాయటం మొదలుపెట్టారు.. ఉగ్రం తర్వాత మరిన్ని కొత్త కథలు రాస్తారనే నమ్మకం ఉంది..

**కామెడీ పాత్రలు సునాయాసంగా చేశారు కదా..యాక్షన్ రోల్ చేయటం సవాల్‌గా అన్పించిందా?**
కామెడీ చేయటం చాలా కష్టం.. కామెడీ చేసేవారు ఏదైనా చేయగలుగుతారు.. రంగమార్తాండలో బ్రహ్మానందంగారు, విడుదలలో సూరి అని అందరూ వెల్‌కమ్ చేశారు. ఇపుడు ట్రెండ్ మారు తోంది.. ఉగ్రం విషయానికొస్తే దర్శకుడు విజయ్ నా ప్లస్సుల కంటే మైనస్సులు ముందుగా చెప్పే శాడు.. పోలీసు పాత్రకు నా ఎత్తు పొడుగు ఒకే. అయితే నా కంటే ఎత్తు తక్కువ ఉన్న వాళ్లతో చేసినపుడు నేను ఒంగి మాట్లాడతానని, వరుసగా కామెడీ సినిమాలు చేయటం వలన వీటన్నిటినీ అధిగ మించాలని ముందే వివరంగా చెప్పాడు.. చాలా జాగ్రత్తలు తీసుకుని కంట్రోల్ చేసి ఉగ్రం చేశాను.. క్రిష్‌గారి నమ్మకంతో గమ్యం వచ్చింది. సముద్రఖని గారి నమ్మకంతో శంభో శివ శంభో వచ్చింది. ఇపుడు విజయ్ నమ్మకంతో నాంది, ఉగ్రం వచ్చాయి. దర్శకుడు నమ్మితే రిజల్ట్ వేరేలా ఉంటుంది.. ఇంత ఇంటెన్స్ రోల్ చేస్తానని కలలో కూడ అనుకోలేదు. ఈ క్రెడిట్ అంతా విజయ్‌కి వెళుతుంది.

> **నాన్నగారి పేరు కాపాడుకుంటే చాలు.. పరిశ్రమలో వివాదాల జోలికి వెళ్లొద్దు.. ఎవరి గురించి చెడుగా మాట్లాడొద్దని ఆయన చెప్పారు.. నాన్నగారు చెప్పినట్టు నా పని తప్ప నాకు మరో ఆలోచన లేదు.**

**ఈచిత్రంలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**
ఇందులోమూడు వేరియేషన్స్ ఉండే పాత్రలో కన్పిస్తాను. ఐదేళ్ల టైం లిమిట్‌లో జరుగుతుంది.. ఎస్ ఐ శిక్షణ ఉండగా, ఒక అమ్మాయిని ప్రేమించటం, తర్వాత పెళ్లి , ఒక కూతురు ఉంటుంది.. పెళ్లి తర్వాత బరువు పెరుగుతారని నా బరువు కూడ కాస్త పెంచాడు విజయ్ (నవ్వుతూ), మొదట సిఐ, తర్వాత ఎస్ఐ, చివర్లోషార్ట్ హెయిర్ పాత్ర చేయటం జరిగింది.

**యాంగ్రీ మ్యాన్ పాత్రలో కూడ మిమ్మల్ని ప్రేక్షకులు ఇష్టపడుతున్నారని అర్ధమవుతోంది. ఎలా అన్పిస్తోంది?**
ప్రేక్షకులు ఎక్కడా ఒక్క నెగిటివ్ కామెంట్ కూడ చేయలేదు. ఒక్కసారి యాక్షన్‌లోకి మారినపుడు నాకూ ఓ చిన్న భయం ఉండేది.. కానీ ప్రేక్షకులు పాత్రకే కనెక్ట్ అయ్యారు. నిజాయితీని చూశారు. ఇందులోయాక్షన్ కూడ సహజంగానే చేయటం జరిగింది.

**హీరోయిన్ మిర్నా ఎంపిక ఎవరి ఛాయిస్?**
విజయ్‌దే... ఇందులో చాలా కష్టమైన ఒక సన్నివేశం ఉంది.. అందులో కోసం, ఏడుపు , బాధ ఇలా అన్నీ కన్పించాలి.. ఆ సీన్ ఆడిషన్‌ని చాలా చక్కగా చేసింది..

**యాక్షన్ సీన్స్ చేయటం ఎలా అన్పించింది?**
ఇది వరకూ యాక్షన్ సీన్స్‌చేశాను. అవి కామెడీగా ఉంటాయి..నాకు రోప్, ఫైట్లు కొత్త కాదు.. అయితే ఇందులో ఎమోషన్ కొత్త ఫైట్లు కోసం రిహార్సల్స్ చేయటం కలిసొచ్చింది.. యాక్షన్ సీన్స్ అన్నీ డూప్ లేకుండా చేశాను..

**మీకు ఇది 60వ చిత్రం.. ఈ ప్రయాణం ఎలా అన్పిస్తోంది?**
ఇది అద్భుతమైన ప్రయాణం.. ఎత్తుపల్లాలు ఉన్నాయి... గెలుపు, ఓటములని ఎలా బ్యాలెన్స్ చేసు కోవాలో నేర్చుకున్నాను. 60 సినిమాలు చేయటం అంత సులభం కాదు. ప్రేక్షకుల ఆదరణ వలనే ఇది సాధ్యపడింది.. ఈ ప్రయాణంలో బాపుగారు, విశ్వనాథ్‌గారు, పెద్ద వంశీ, కృష్ణవంశీ గారు లాంటి లెజెండరీ దర్శకులతో పనిచేసే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నా..

**ఇవివి గారి వారసత్వాన్ని మీరు ఎలా కంటిన్యూ చేయాలని అనుకుంటున్నారు?**
ఆయన్ని మించి చేయటం కష్టం. ఆయన పేరు కాపాడుకుంటే చాలు.. పరిశ్రమలో వివాదాల జోలికి వెళ్లొద్దు.. ఎవరి గురించి చెడుగా మాట్లాడొద్దని ఆయన చెప్పారు.. నాన్నగారు చెప్పినట్టు నా పని తప్ప నాకు మరో ఆలోచన లేదు.

**ఇవివిలో సినిమాలు చేసే ఆలోచన ఉందా?**
ఉంది. ఆ బ్యానర్‌లో నాన్నగారి మార్క్ సినిమాలు చేయాలి..అలాంటి కథలు కోసం ఎదురుచూస్తు న్నాను. కథ దొరికితే నేనే నిర్మాణం చేస్తాను. దర్శకత్వం చేసే ఆలోచన ఉంది. కానీ ఇపుడు కాదు దానికి చాలా సమయం ఉంది.. నేను దర్శకత్వం చేస్తే మాత్రం ఆందులోనటించను.

**ఉగ్రం 2 ఉంటుందా?**
లేదండీ.. కానీ నరేష్ విజయ్ 3 మాత్రం ఉంటుంది.. దానికి ఒక లుక్ కూడ అనుకున్నాం. వచ్చే ఏడాది అది జరగొచ్చు.ఈ సినిమా తర్వాత ఒక కామెడీ సినిమా చేస్తున్నాను.. కామెడీ వదలటం లేదు.నేను ఆడా ఉంటా,, ఈడా ఉంటా.. (నవ్వుతూ)

**కొత్త సినిమా విశేషాలు?**
నేను ఫరియా అబ్దుల్లా కలిసి ఒక సినిమా చేస్తున్నాం.. సబ్బుగారి దర్శకత్వంలోసినిమా చేస్తు న్నా. జెండా అనే కథను కొనుకున్నాను.. నేనే నిర్మాతగా చేస్తాను.. దర్శకుడు పేరు ఖరారు కాలేదు.

## 26న నరేష్, పవిత్ర లోకేష్ 'మళ్లీ పెళ్లి'



నవరసరాయ డాక్టర్ నరేష్ వికె. గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి.. హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది.. యూనిక్ కథతో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ కథానా యిక... మెగా మేకర్ ఎంఎస్ రాజు రచన, దర్శకత్వం వహిస్తు న్నారు. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా దీన్ని నిర్మిస్తున్నారు. తాజాగా బుధవారం మేకర్స్ సినిమా విడుదల తేదీని ప్రకటించారు.. మళ్లీ పెళ్లి వేసవిలో మే 26న విడుదల కానుంది.. విడుదల తేదీ పోస్టర్‌లో నరేష్,పవిత్ర లోకేష్ తమ అనురాగబంధాన్ని పంచుకునానరు.. పోస్టర్‌లో ఒకరినొకరు ప్రేమగా కౌగిలించుకుంటూ కన్పించారు. సురేష్ బొబ్బిలి, అరుల్‌దేవ్ కలిసి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. జయసుధ, శరత్‌బాబు కీలక పాత్రల్లో కన్పించనున్నారు.. వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్ యండమూరి, మధు తదితరులు నటిస్తున్నారు.

## పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో 'అధర్వ'



ప్రేక్షకుల ముందుకు త్వరలో 'అధర్వ' చిత్రం రాబోతోంది.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యువ హీరో కార్తీక్ రాజు, సిమ్రా న్ చౌదరి, ఐరా నటీనటులుగా తెరకెక్కుతున్న కొత్త చిత్రమిది.. డిఫరెంట్ కాన్సెప్ట్ టచ్ చేస్తూ క్రైమ్ థ్రిల్లర్ మూవీగా రూపొం దుతున్న ఈసినిమాకు మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తు న్నారు. సుభాష్ నూతలపాటి నిర్మాత బాధ్యతలు చేపట్టారు.. విజయ్, ఝాన్సీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం చివరి దశలోఉన్నాయి. జూన్‌లోఈచిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు.

# రెజ్లర్ల దీక్షకు ఒలింపిక్ సంఘం చీఫ్ పిటి ఉష మద్దతు

**న్యూఢిల్లీ, మే 3:** రెజ్లింగ్ సమాఖ్యచీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని నిరసన తెలుపుతూ గడిచిన పదిరోజులుగా జంతర్‌మంతర్‌వద్ద దీక్ష చేస్తున్న రెజ్లర్ల శిబిరానికి భారత్ ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్, ఎంపి పిటి ఉష వెళ్లి బాధితులను పరామర్శించారు. దీక్షచేస్తున్న రెజ్లర్లకు తన మద్దతును ప్రకటించారు. మొదట తాను అథ్లెట్‌ను అని తర్వాతనే ఒలింపిక్ అసోసియేషన్‌ఛైర్మన్ అని ఆమె చెప్పారు. గతనెల 23వ తేదీనుంచి నిరవధిక నిరసన దీక్షలునిర్వహిస్తున్న రెజ్లర్లకు తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలిపారు.



మీడియాలో తన వ్యాఖ్యలను తప్పుగా ప్రచారంచేసారని ఆమె పేర్కొంటూ రెజ్లర్లకు తన మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఆమె ఛైర్మన్ హోదాలో దీక్షచేస్తున్న రెజ్లర్లు క్రమశిక్షణ తప్పారని, ముందు ఐఒఎను సంప్రదించి ఉంటే చర్యలకు సిఫారసు చేసే వారమని ముందు ఆటపై దృష్టిసారించాలని వ్యాఖ్యలుచేయడంతో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తుననిరసనలు వెల్లువెత్తాయి. తాజాగా శిబిరంలో పిటి ఉష సుమారు గంటపాటు రెజ్లర్లతో గడిపారు. ప్రభుత్వంపై పోరాటం తమ లక్ష్యం కాదని, తమకు న్యాయం జరగాలన్నదే తమ అభిమతమని రెజ్లర్లు పిటి ఉషకు స్పష్టంచేసినట్లు రెజ్లర్ బజరంగ్‌పూనియా తెలిపారు.

# అధ్వాన్న స్థితిలో భారత్ పత్రికాస్వేచ్ఛ




## 180 దేశాల్లో భారత్‌కు 161వ ర్యాంకు

## రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ నివేదిక

**న్యూఢిల్లీ, మే 3:** పత్రికా స్వేచ్ఛపరంగా ప్రపంచంలోని 180 దేశాల్లో భారత్ 161వ స్థానంలో ఉంది. ప్రపంచ పత్రికాస్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా విడుదలయిన 2023 పత్రికాస్వేచ్ఛ సూచీని ప్రపంచ ఫోరమ్ విడుదలచేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భాసిల్లుతున్న భారత్‌లో జర్నలిస్టులపై హింస పెరిగిందని, రాజకీయంగా మీడియాపట్ల వివక్ష కొనసాగుతోందని రాజకీయ నేతలచేతుల్లో మీడియా యాజమాన్యాలు చేరుకోవడం వల్లనే భారత్‌లో పత్రికాస్వేచ్ఛపై ఆంక్షలు ఉన్నట్లు తేలింది. 2014లో ప్రధాని నరేంద్రమోడీ పాలనప్పటినుంచి బిజెపి తన హిందూ జాతీయ వాదహక్కులపైనే పని చేస్తున్నట్లు రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్(ఆర్ఎస్ఎఫ్) నివేదిక విడుదలచేసింది. గడచిన కొన్నేళ్లుగా పత్రికాస్వేచ్ఛలో భారత్ రాంకు పడిపోతోంది. 2019లో 140వ స్థానంలో ఉంటే 2020లో 142, 2021లో కూడా అదే ర్యాంకులో కొనసాగితే 2022లో మాత్రం 150వ ర్యాంకుకు దిగజారింది. భారత్‌కు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మాత్రం పత్రికాస్వేచ్ఛపరంగా కొంత మెరుగైన స్థానంలో ఉంది. 2022లో 157వ ర్యాంకులో ఉంటే 2023లో 150వ ర్యాంకుకు చేరింది. ఆర్ఎస్ఎఫ్ విశ్లేషణ ప్రకారం సమా చార ప్రసారాన్ని భారత్ లో ప్రమాద కరమైన ఆంక్షలతో తొక్కి పెడు తున్నట్లు వెల్లడించింది. రాజకీయ నాయకులతో సన్నిహిత సంబంధాలున్న వాణిజ్యవేత్తలచేతుల్లోకి మీడియా సంస్థలు వెళ్లడం వల్లనే ఈ విధాన ంకొనసాగుతోందని, ప్రధాన మీడియా స్రవంతి మొత్తం ఇపుడు సంపన్న వ్యాపార వేత్తలచేతుల్లోకి వెళ్లినట్లు అందులోనూ వారంతా ప్రధాని నరేంద్రమోడీకి సన్నిహితంగా ఉంటున్నవారి చేతుల్లోకి వెళ్లాయని ఆర్ఎస్ఎఫ్ వెల్లడించింది. పెరుగుతున్న ఆంక్షల కారణంగా అనేక మంది జర్నలిస్టులు తమపై వస్తున్న ఒత్తిళ్లకు లొంగిపనిచేయాల్సి వస్తోందని వారంతటవారే సెన్సార్ చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడినట్లు ఆర్ఎస్ఎఫ్ వెల్లడించింది. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 130 కోట్లరూపాయలు ప్రింట్, ఆన్‌లైన్ మీడియాకోసం వ్యాపా ప్రకటనలు జారీచేస్తోందని, ఇటీవలి కాలంలో గోడీ మీడియా కూడా పెరిగిందని ఆర్ఎస్ఎఫ్ వెల్లడించింది.మీడియా ఔట్‌లెట్లు టైమ్స్‌నౌ, రిపబ్లిక్ టివి వంటివి ఇపుడు బిజెపి సానుకూల సంస్థలుగా మారినట్లు ఆర్ఎస్ఎఫ్ వివరించింది. ఇపుడు దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో జర్నలిస్టులు భౌతిక దాడులకు ఎక్కువ గురవుతున్నారని పోలీస్ హింసకూడా వీరిపై పెరిగిందని అలాగే రాజకీయ కార్యకర్తలు కూడా విరుచుకుపడుతున్నట్లు రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వెల్లడించింది. వీటికి తోడు క్రిమినల్ గ్యాంగులు, అవినీతి స్థానిక అధికారులు, హిందూత్వ మద్దతుదారులునుంచి కూడా భౌతిక హింస పెరుగుతోందని వీటన్నింటికంటే ఇపుడు వేతనాల కోత ఆంక్షలు కూడాపెరిగినట్లు వెల్లడించింది. సోషల్‌మీడియాలో బెదిరింపులు, హత్యలు చేస్తామన్న హెచ్చరికలు పెరుగుతున్నట్లు గుర్తించింది. మహిళా జర్నలిస్టులను టార్గెట్‌చేస్తూ వారి వ్యక్తిగత డేటా మొత్తం ఆన్‌లైన్‌లో ఉంచుతూ అదనపు ఒత్తిడి, హింసకు గురిచేస్తున్నారని వివరించారు. కాశ్మీర్‌లో ఇప్పటికీ విలేకరులపరిస్థితి అధ్వాన్నంగా ఉందని పోలీస్, పారామిలిటరీ అధికారులే వీరిని ఎక్కువ హింసిస్తున్నట్లు ఆర్ఎస్ఎఫ్ వివరించింది. ప్రత్యేకచట్టాలమాటున ఏళ్లతరబడి వీరిని డిటెన్షన్ సెంటర్లకు బదలీచేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని 31 దేశాల్లో తీవ్రస్థాయి ప్రమాదంలో పత్రికాస్వేచ్ఛ ఉన్నదని, 42 దేశాల్లో కష్టమైన పరిస్థితులు, 55 దేశాల్లో సమస్యాత్మక పరిస్థితుల్లో పని చేయాల్సి వస్తున్నట్లు వెల్లడించింది. మరో 52 దేశాల్లో పత్రికాస్వేచ్ఛ సంతృప్తికరమైన స్థాయిలో ఉందని వివరించింది. మొత్తంగా చూస్తే ప్రతి పదిదేశాల్లో ఏడింట పత్రికాస్వేచ్ఛ అధ్వాన్నంగా ఉందని, ప్రతి పదిదేశాల్లో మూడు చోట్ల మాత్రమే సంతృప్తికరంగా ఉందని వెల్లడించింది.

## మహారాష్ట్ర వ్యవసాయ కమిటీ ఎన్నికల్లో

# ఏక్‌నాథ్‌షిండేకు షాక్

## ఎంవిఎ కూటమికి మెజార్టీ కమిటీలు

**ముంబయి, మే 3:** మహారాష్ట్రలో మార్కెట్ కమిటీలకు జరిగిన ఎన్నికల్లో మహావికాస్ అగాఢి అత్యధిక స్థానాలను గెలుచుకుని తన సత్తాను చూపించింది. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కమిటీలకు ఇటీవలే మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరిగిన ఎన్నికలు ఎంవిఎ కూటమికి పట్టం కట్టాయి. కాగా షిండేకు ఇదొక షాక్ అనే చెప్పాలి. ఉద్ధవ్‌థాకరే శివసేన, శరద్‌పవార్ నేతృత్వంలోని నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీ సంగ్లీలో 18 స్థానాలు గెలిచింది. మొత్తం 148 ఎపిఎంసి స్థానాలు ఎన్నికలకు రాగా బారామతి ఎపిఎంసి ఎన్‌సిపి 18 స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ మాజీ సిఎం అశోక్‌చవాన్ స్వస్థలం పార్లి, నాందేడ్‌లలో కూడా గణనీయంగా ఎపిఎంసి స్థానాలు గెలిచినట్లుప్రకటించారు. పూణెలో మొత్తం 18 స్థానాల్లో బిజెపి అధీనంలోని ప్యానెల్ 13స్థానాలు గెలిచింది. బారామతి ఎపిఎంసి ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారు. 20 ఏళ్ల తర్వాత పూణె ఎపిఎంసికి ఎన్నికలు జరిగాయి. అన్నాసాహెబ్ మగర్ షెత్కారీ వికాస్ ప్యానెల్‌కు బిజెపి మద్దతుఇవ్వడంతో 13స్థానాలు గెలిచింది. ఎన్‌సిపికి ఈ స్థానిక పార్టీకి గట్టిపోటీ ఎదురయింది. బారామతి ఎపిఎంసిలో ఎన్‌సిపి అభ్యర్థులు అన్నినాలుగుస్థానాలు గెలిచారు. బారామతి ఎమ్మెల్యే అజిత్‌పవార్ మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ సొసైటీలు మంచి తీర్పును ఇచ్చారన్నారు. బారామతిలో ప్రతిసారి 80 నుంచి 85శాతం ఓట్లుస్థాఇస్తామని, కొత్తగ ఆఎన్నికైన అభ్యర్థులు మార్కెట్ల వృద్ధికి కృషిచేస్తారని హామీ ఇచ్చారు. శరద్‌పవార్ మార్గదర్శకత్వంలో బారామతిలో పటిష్టంగా కృషిచేస్తున్నామని అకోలా ఎపిఎంసిలో కూడా 18స్థానాలు గెలిచామని, విదర్భ ప్రాంతంలో ఎన్‌సిపి 11 స్థానాలు గెలిస్తే బిజెపి మద్దతున్న ప్యానెల్‌కు ఐదుసీట్లు లభించాయి. థాకరే వర్గానికి రెండుసీట్లు లభించాయి. వంచిత్ అగాఢి ప్యానెల్‌కు ఒక్కస్థానం కూడా రాలేదు.




గోండియా ఎపిఎంసిలో సిట్టింగ్ ఎమ్మెల్యే వినోద్ అగర్వాల్ ప్యానెల్ విజయంవైపు దూసుకుపోయింది. టిరోరాలో బిజెపి అభ్యర్థులు 18 స్థానాల్లో పదింట గెలిచారు. అర్జుని మోర్గాంవ్‌ఖలో బిజెపి మద్దతున్న షెట్కారి వికాస్ ప్యానెల్, మహావికాస్ అగాఢి మద్దతున్న కృషి వికాస్ పరివర్తన్ ప్యానెల్ తొమ్మిదిసీట్ల చొప్పున గెలిచాయి. అమగాంవ్‌లో బిజెపి ఎన్‌సిపిలపోటీలో ఎన్‌సిపి ప్యానెల్ 14స్థానాలు గెలిచింది. గోండియాస్థానంలో ఎమ్మెల్యే అగర్వాల్, కాంగ్రెస్‌నేత అశోక్గఉప్తాల ప్యానెల్ 18 స్థానాల్లో 14 సీట్లు దక్కించుకోగలిగాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3715, మృతులు 15

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,56,716

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3718 కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,56,716కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,84,955మంది కోలుకోగా 40,177 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,584చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,66,207కి చేరగా,80,14,341 మంది వరకు కోలుకున్నారు.1,48,515మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,96,951కి చేరింది. అందులో 68,16,094మంది కోలుకున్నారు.

## బకింగ్‌హామ్ ప్యాలెస్ వద్ద తూటాల కలకలం


**లండన్, మే 3:** లండన్‌లోని బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో ఓ దుండగుడు కలకలం సృష్టించాడు. ప్యాలెస్‌లోకి తూటాలను విసిరాడు. బ్రిటన్ రాజు చార్లెస్-3 పట్టాభిషేకానికి నాలుగు రోజుల ముందు ఈ ఘటన చోటు చేసుకోవడంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. అప్రమత్తమైన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ప్యాలెస్ సమీపంలోని రహదారులను కొద్దిసేపు మూసివేశారు. ప్యాలెస్ చుట్టుపక్కల గస్తీ పెంచారు. ఈ ఘటనలో ఉగ్రకోణం లేదని పోలీసులు స్పష్టం చేశారు. ప్యాలెస్‌లో నిందితుడు కాల్పులు జరపలేదని, అధికారులు, ప్రజలు ఎవరికీ గాయాలు కాలేదన్నారు. అతడి వద్ద అనుమానాస్పదంగా ఒక బ్యాగ్, కత్తి ఉన్నట్లు వెల్లడించారు. అయితే ఘటనా సమయంలో రాజు ఛార్లెస్, ఆయన భార్య కెమిల్లా ప్యాలెస్‌లో లేరని చెప్పారు.



ఘటన జరిగిన వెంటనే పోలీసులు అప్రమత్తమై నిందితుడిని త్వరగా పట్టుకున్నారని, అతడు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు మెట్రో పోలీస్ చీఫ్ సూపరింటెండెంట్ జోసెఫ్ మెక్‌డొనాల్డ్ తెలిపారు. బ్రిటన్ రాజుగా ఛార్లెస్-3 పట్టాభిషేక్ లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్‌లో మే 6వ తేదీన జరగనున్న విషయం విదితమే. ఈ వేడుకలకు పలు దేశాల అధినేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవనున్నారు. పట్టాభిషేక వేడుకల్లో భాగంగా మే 7న విండ్సర్ కళాశాలలో సంగీత కచేరీ జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంగీత కళాకారులు ఈ కచేరీలో పాల్గొంటారు. రాజు ఊరేగింపు ప్యాలెస్ మైదానంలో ప్రారంభమై లండన్ వీధుల్లో అబే వైపు కొనసాగుతుందని మెట్ పోలీసులు తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలు మే 8న ముగుస్తాయి.

## వ్లాదిమిర్ పుతిన్ హత్యకు ఉక్రెయిన్ కుట్ర

### రెండుడ్రోన్లను కూల్చివేసామని రష్యా భద్రతా బలగాలు వెల్లడి



**మాస్కో, మే 3:** తమ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ను హత్యచేసేందుకు ఉక్రెయిన్‌కుట్రలుచేసిందని రష్యా ఆరోపించింది. ఉక్రెయిన్ ప్రయోగించిన రెండు డ్రోన్లను తమ సైనిక దళాలు మట్టుబెట్టాయని రష్యా సైనికాధికారులు తెలిపారు. అయితే ఇందుకు సంబంధించిన ప్రతీకార చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని క్రెమ్లిన్ ప్రకటించింది. ఇది ఒక వ్యూహాత్మకమైన ఉగ్రవాద చర్య అని రష్యాసమాఖ్య అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు ప్రాణహాని తలపెట్టేందుకే ఈ డ్రోన్లను విడుదచలేసినట్లు వెల్లడించారు. రెండు మానవరహిత వాహికలు క్రెమ్లిన్ లక్ష్యంగా దూసుకువచ్చాయని అయితే సైనికదళాలు అప్రమత్తం కావడంతో వాటిని కూల్చివేసినట్లు తెలిపారు. క్రెమ్లిన్ భవనానికిగాని అటు పుతిన్‌కు కానీ ఎలాంటి నష్టం జరగలేదని సైనిక అధికారులు చెప్పారు. రష్యా ఇందన, రవాణా మిలిటరీ స్థావరాలను డ్రోన్ల దాడులతో హడలెత్తిస్తున్నాయి. మాస్కో ఉక్రెయిన్‌పై దాడులుప్రారంభించినప్పటినుంచి ఉక్రెయిన్‌కూడా తగ్గకుండా ప్రతిదాడులకు దిగుతూనే ఉంది. అయితే ఈ దాడులకు తామే బాధ్యులమని క్యీవ్ ఇప్పటికీ ప్రకటించలేదు. రష్యా తమపై జరుపుతున్న యుద్ధాన్నిప్రతిఘటించడంలో భాగంగానేప్రతిదాడులు జరుగుతాయని ఆమె తెలిపారు.



## తండ్రి తుపాకీ దొంగిలించి తోటి విద్యార్థులను చంపిన బాలుడు!

**బెల్‌గ్రాడ్, మే 3:** ఏడో తరగతి చదువుతోన్న ఓ బాలుడు తుపాకీతో కలకలం సృష్టించాడు. ఇష్టారీతిగా కాల్పులు జరపడంతో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. సెర్బియా రాజధాని బెల్‌గ్రాడ్‌కు సమీపంలోని ఒక ప్రాథమిక పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. బుధవారం ఉదయం ఈ కాల్పులు జరిగినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఆ విద్యార్థి వయసు 12,13 ఏళ్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ఆ బాలుడు ఏడో తరగతి చదువుతున్నాడు. హిస్టరీ క్లాస్ జరుగుతున్నప్పుడు ఆకస్మాత్తుగా విద్యార్థులపై కాల్పులు జరిపాడు. వాటిని ఆపేందుకు వచ్చిన సెక్యూరిటీ గార్డును షూట్ చేశాడు. దాంతో గార్డుతో సహా 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లోఎనిమిది మంది విద్యార్థులు ఉన్నారు. ఒక టీచర్, పలువురు విద్యార్థులు గాయలపాలయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే పాఠశాలకు చేరుకున్నారు. వారు వచ్చేసరికి బాలుడు తుపాకీతోసహా మైదానంలో నిలుచుని ఉన్నాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో విద్యార్థులంతా వణికిపోయారు. నిందితుడి క్లాస్‌మేట్ ఒకరు మాట్లాడుతూ అతడు చాలా నెమ్మదస్తుడు. ఎవరితోనూ ఎక్కువగా కలవడు. కానీ మంచిమార్కులు తెచ్చుకుంటాడు అని చెప్పారు. ఈ ఘటన జరిగిన పాఠశాల వ్రాచర్ ప్రాంతంలో ఉంది. అదొక సంపన్న ప్రాంతం. అక్కడ దౌత్యకార్యాలయాలు, మ్యూజియాలు ఉన్నాయి.ఈ కాల్పులతో చుట్టుపక్కల పాఠశాలను కూడా మూసివేశారు.

## పాకిస్థాన్‌లో గత నెలలో 48కి పెరిగిన టెర్రరిస్ట్ దాడులు

**ఇస్లామాబాద్, మే 3:** పాకిస్థాన్‌లో తీవ్రవాద దాడులు ఏప్రిల్ నెలలో పెరిగాయి. గత నెలలో మొత్తం 48 ఉగ్రదాడి ఘటనలు జరగగా 68 మంది మృతి చెందగా, 55 మంది గాయపడినట్లుగా తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ విడుదల చేసిన తన నివేదికలో మార్చిలో 39 మిలిటెంట్ దాడులు నమోదు కాగా ఈ ఘటనల్లో 58 మంది మృతి చెందారని, 73 మంది గాయపడినట్లు తెలిపింది. గత నెలలో ఉగ్రవాదుల దాడుల్లో 23 శాతం పెరుగుదల, మరణాలు 17 శాతం పెరిగినట్లు వెల్లడించింది. గాయపడ్డ వారి సంఖ్య మాత్రమే 25 శాతం తగ్గిందని ఈ ఇస్లామాబాద్ థింక్ ట్యాంక్ వెల్లడించింది. భద్రతా బలగాల మరణాలు ఏప్రిల్ నెలలో 35 శాతం పెరిగాయి. పాక్ సెక్యూరిటీ సిబ్బంది దాదాపు 41 మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు వెల్లడించింది. అలాగే 40 మందిని అరెస్ట్ చేశారని నివేదిక పేర్కొంది. ఉగ్రదాడుల్లో ఖైబర్ పఖ్తుంఖ్వా అత్యంత ప్రభావిత ప్రావిన్స్‌గా మిగిలిందని, ఏప్రిల్‌లో ఇక్కడే 49 శాతం నమోదయినట్లు వెల్లడించింది. కాగా ఈ ఏడాది జనవరి నుండి పాకిస్థాన్‌లో 439 ఉగ్రవాద దాడుల్లో మొత్తం 293 మంది మరణించగా 521 మంది గాయపడ్డారని మిలటరీ మీడియా వింగ్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్ గతవారం తెలిపింది.

# ప్రపంచదేశాల్లో 68.73 కోట్లకు పెరిగిన కేసులు

## 68.67 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 3:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. కరోనావేరియంట్లు, ఒమిక్రాన్ ఉపవేరియంట్లతో చిన్నదేశాల్లో వైరస్ ఉధృతిపట్ల మరింత కలవరం వ్యక్తం అవుతోంది. వీటికితోడు ఇన్‌ఫ్లుయేంజా కేసులు మరింతపెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.73 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.67 లక్షలమందిచనిపోయారు. మరో 39,382 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 65.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.88 కోట్లమందికికరోనాసోకి 20.53 లక్షల మంది చనిపోయారు.

మరో 6403 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.01 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.62 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.29 లక్షల మంది చనిపోయారు. మరో 6534 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.20 కోట్లకుపైగా ఉంటే మరో 26.07 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.66 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు. మరో 15,667 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా ఉంటే మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,141 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,710 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాసోకినవారుంటే వారిలో ఇప్పటివరకూ 2,58,730 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,019 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే 1.42 కోట్లమందికిపైగా కరోనా బాధితులున్నారు. వారిలో 27,279 మంది చనిపోయారు.

రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,186 మందిపరిస్థితి మరింత సీరియస్‌గా ఉన్నట్లు ఆదేశాలనుంచి వెలువడిన హెల్త్‌బులిటెన్లు స్పష్టంచేస్తున్నాయి.

## రాజోనా మరణశిక్షను తగ్గించలేం: సుప్రీం

**న్యూఢిల్లీ, మే 3:** పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో మరణ శిక్ష పడిన బల్వంత్ సింగ్ రాజోనాకు సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. అతడి మరణశిక్షను జీవిత ఖైదుగా మార్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజోనా క్షమాభిక్ష పిటిషన్‌పై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకుంటారని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. అతడి పిటిషన్‌పై తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని కేంద్ర హోంశాఖను ఆదేశించింది. సిక్కులకు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ జరుగుతున్న ఆందోళనల్లో భాగంగా 1995లో చండీగఢ్ సచివాలయం ముందు జరిగిన పేలుడులో అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్‌తో పాటు మరో 16 మంది మరణించారు. ఈ పేలుడులో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బల్వంత్ సింగ్ రాజోనా ప్రమేయం ఉన్నట్లు రుజువు కావడంతో 2007లో అతడికి ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష విధించింది. గత 26యేళ్లుగా రాజోనా జైలు శిక్షను అనుభవిస్తున్నాడు. తనకు క్షమాభిక్ష ప్రసాదించాలని కోరుతూ 2012లో రాజోనా కేంద్రాన్ని ఆశ్రయించాడు. అప్పటి నుంచి అతడి పిటిషన్ పెండింగ్‌లోనే ఉంది. ఈ క్రమంలోనే తన మరణ శిక్షను జీవితఖైదుకు తగ్గించాలని కోరుతూ 2020లో రాజోనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై విచారణ జరుపుతున్న న్యాయస్థానం, పలు మార్లు కేంద్రానికి సూచనలు చేసింది. తాజాగా మరోసారి విచారణ జరిపిన త్రిసభ్య ధర్మాసనం, శిక్షను తగ్గించబోమని తేల్చిచెప్పింది.

## వాప్‌కాస్ మాజీ సిఎండి ఇంట్లో

## రూ.38 కోట్లు సీజ్ - తండ్రీ, కొడుకు అరెస్ట్

**న్యూఢిల్లీ, మే 3:** కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నియంత్రణలో పనిచేసే ప్రభుత్వరంగ సంస్థ వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ మాజీ సిఎండి రాజిందర్‌కుమార్ గుప్తా



ఇంట్లో భారీగా నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపుతోంది. ఆయనకు చెందిన నివాసాల్లో సిబిఐ ఏకకాలంలో జరిపిన తనిఖీల్లో ఇప్పటివరకు మొత్తంగా రూ.38 కోట్లకు పైగా నగదు పట్టుబడింది. ఆదాయ మార్గాల కన్నా ఎక్కువగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించి గుప్తాపై ఇటీవల కేసులు నమోదు చేసినట్లు అధికారులు నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. ఆదాయానికి మించిన ఆస్తులను కూడబెట్టిన కేసులో గుప్తాతో పాటు ఆయన తనయుడు గౌరవ్ సింఘాల్‌ను సిబిఐ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. 2011 ఏప్రిల్ నుంచి 2019 మార్చి 31 వరకు వాప్‌కాస్ సంస్థలో గుప్తా పదవీకాలంలో ఉన్న సమయంలో భారీగా అక్రమార్జనకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో రాజిందర్ కుమార్ గుప్తాతో పాటు ఆయన భార్య రీమా సింఘాల్, తనయుడు గౌరవ్ సింఘాల్, కోడలు కోమల్ సింఘాల్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సిబిఐ అధికారులు ఢిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్, సోనీపట్, ఘజియాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా 19 చోట్ల సోదాలు జరిపారు. ఈ సోదాల్లో రూ.20 కోట్ల నగదు స్వాధీనంచేసుకోగా మరో రూ.18 కోట్లకు పైగా డబ్బును సీజ్ చేసినట్లు సిబిఐ అధికార ప్రతినిధి వెల్లడించారు. భారీగా నగదుతో పాటు నగలు, విలువైన ఆభరణాలు, ఆస్తులకు సంబంధించిన పలు దస్త్రాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుప్తా పదవీ విరమణ చేసిన తర్వాత ఢిల్లీలో ఓ ప్రైవేటు కన్సల్టెన్సీ వ్యాపారాన్ని ప్రారంభించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. స్థిరాస్తుల్లో పలు ఫ్లాట్లు, కమర్షియల్ ప్రాపర్టీస్‌తో పాటు ఢిల్లీ, గురుగ్రామ్, పంచకుల, సోనిపట్, చండీగఢ్‌లలో ఫామ్‌హౌస్‌లు కూడా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయని అధికారి వెల్లడించారు.

# పాకిస్థాన్‌లో చుక్కల్ని అంటిన ద్రవ్యోల్బణం

**ఇస్లామాబాద్, మే 3:** ఆసియాలో అత్యంత వేగంగా ద్రవ్యోల్బణం పెరుగుతున్న దేశంగా ఏప్రిల్‌లో పాకిస్థాన్ నిలిచింది. గతంలో ఈ రికార్డు శ్రీలంక పేరిట ఉండేది. పాక్‌లో రిటైల్ ధరలు గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 36.4 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 1964 తర్వాత ద్రవ్యోల్బణం ఈ స్థాయిలోకి చేరడం ఇదే తొలిసారి. ఒక సర్వే ప్రకారం ఏప్రిల్‌లో శ్రీలంక ద్రవ్యోల్బణం 35.3 శాతానికి తగ్గడంతో అక్కడి ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోందనే సంకేతాలు వచ్చాయి. మరోసారి పాకిస్థాన్ కరెన్సీ పతనం కూడా ఆ దేశ కష్టాలను మరింత ఎగదోస్తోంది. 2023లో పాక్ రూపాయి డాలర్‌తో పోలిస్తే 20శాతం పతనమైంది. ప్రపంచంలోనే అత్యంత బలహీనమైన కరెన్సీల్లో ఒకటిగా నిలిచింది. గత నెలలో పాక్ రూపాయి జీవిత కాల కనిష్టానికి చేరింది. రవాణా ధరలు 56.8 శాతం పెరిగాయి. ఇక ఆహార ద్రవ్యోల్బణం కూడా గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 48.1శాతం పెరిగింది. దుస్తులు, పాదరక్షల ధరలు 21.6 శాతం, హౌసింగ్, నీరు, విద్యుత్తుకు సంబంధించి ధరలు 16.9 పెరిగాయి. ఐఎంఎఫ్ నుంచి 6.5 బిలియన్ డాలర్ల రుణ కార్యక్రమాన్ని పునరుద్ధరించడానికి పాక్ ఆపసోపాలు పడుతోంది. తాజాగా ఆ సంస్థ మెప్పుకోసం దేశీయంగా పూర్తిస్థాయిలో పన్నులు పెంచాల్సి ఉంది. అప్పుడు ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉంది. ధరల ఒత్తిడిని తగ్గించుకోవడానికి పాకిస్థాన్ గతనెల వడ్డీరేట్లను 21శాతానికి చేరింది. 1956 తర్వాత ఆ స్థాయిలో వడ్డీరేట్లు ఉండడం ఇదే తొలిసారి. ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం కారణంగా దేశ ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయని కార్మిక నేతలు ఇటీవల మేడు సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. నగరాల్లో ర్యాలీలను కూడా అధికారులు నిషేధించారు. మెరుగైన హకుంల కోసం పెషావర్‌లో కార్మిక సంఘాలు గళమెత్తాయి. లాహోర్, కరాచీల్లో సెమినార్లు, ర్యాలీలు కొనసాగాయి.



## మా నిరసనను అణచివేయాలని చూశారు: వినేశ్ ఫొగాట్

**న్యూఢిల్లీ, మే 3:** లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీలో అగ్రశ్రేణి క్రీడాకారులు నిరసన కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నిరసన దీక్షను ముందుండి నడిపిస్తోన్న స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌పై ఆరోపణలు చేశారు. "చాలా కాలం పాటు అధికార దుర్వినియోగానికి పాల్పడుతోన్న ఓ శక్తిమంతమైన వ్యక్తికి వ్యతిరేకంగా నిలబడడం అత్యంత కష్టం. నాలుగు నెలల క్రితం మొదటిసారి ఆందోళన చేపట్టడానికి ముందు మే ఓ అధికారిని కలిశాం. మహిళా అథ్లెట్లు శారీరకంగా, మానసికంగా ఎలా వేధింపులకు గురవుతున్నారో మొత్తం వివరించాం. కానీ చర్యలు తీసుకోలేదు. అందుకే మేం ధర్నాకు కూర్చున్నాం. అనంతరం కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌తో మాట్లాడిన తర్వాత నిరసనను నిలిపివేశాం. ఆ సమయంలో లైంగిక వేధింపుల గురించి ఆయనకు చెప్పాం. అయితే కమిటీని ఏర్పాటు చేసి, ఈ వ్యవహారాన్ని అణచివేయాలని మంత్రి ప్రయత్నించారు. బ్రిట్‌భూషణ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అని ఫొగాట్ ఆరోపించారు. మరో రెజ్లర్ బజరంగ్ పునియా మాట్లాడుతూ, ఒలింపిక్స్‌కు సంబంధించి తీసుకొచ్చిన నిబంధనలు నచ్చకే రెజ్లర్లు నిరసన చేస్తున్నారని బ్రిజ్ భూషణ్ అన్నారు. అసలు ఇక్కడ విషయం ఒలింపిక్స్ కాదు, లైంగిక వేధింపులు అని వెల్లడించారు. నిబంధనలు ఏవైనా, ట్రయల్స్ నిర్వహించే క్రీడాకారుల్ని ఎంపిక చేస్తారని పునియా గుర్తుచేశారు. ఈ ఆరోపణలపై ఇదివరకు బ్రిజ్ భూషణ్ స్పందిస్తూ తాను రాజీనామా చేస్తే, వాటిని తాను అంగీకరించినట్లు అవుతుందన్నారు. 90శాతం మంది హరియాణా రెజ్లర్లు తనకు అనుకూలంగా నిలబడ్డారని, జంతర్‌మంతర్ వద్ద ఒక్క కుటుంబమే నిరసన చేస్తోందని వ్యాఖ్యానించారు.

# లక్నో వర్సెస్ చెన్నై జట్ల మ్యాచ్ రద్దు

## అకాల వర్షంతో చెరొక పాయింట్‌తో సరి




**లక్నో:** ఐపిఎల్ 2023సీజన్‌లో 45వ మ్యాచ్‌గా జరిగిన లక్నో పోరు అర్థాంత రంగా ముగిసింది. చెన్నై సూపర్‌కింగ్స్, లక్నోసూపర్‌జెయింట్స్ జట్లమధ్య జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు. బుధవారం సాయంత్రం ఈ మ్యాచ్‌మొదలుకావడమే వర్షం కారణంగా ఆలశ్యంగా మొదలయింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నో ఇన్నింగ్స్ పూర్తికావడా నికి నాలుగు బం తులు ఉండగా 19.2 ఓవర్లవద్ద వరుణుడు మరోసారి ఎంట్రీ ఇచ్చాడు. దీనితో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివే సారు. తర్వాతకూడా మ్యాచ్ నిర్వహించేపరిస్థితి లతేకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను పూర్తిగా రద్దుచేస్తు న్నట్లు ప్రకటించారు. ఐపిఎల్ చరిత్రలో వర్షం కారణంగా రద్దయిన అతికొద్దిమ్యాచ్‌ల్లో ఈ మ్యాచ్‌కూడా చేరింది.

ఈ మ్యాచ్‌కు ముందువరకూ చెన్నై 9 మ్యాచ్‌లు ఆడి ఐదింట విజయం సాధించి పాయింట్ల పట్టికలో నాలుగోస్థానంలో ఉంది. లక్నోపైనెగ్గి 12 పాయింట్ల తో రెండోస్థానానికి రావాలనిచూసింది. మ్యాచ్ రద్దయి ఒక్కపాయింట్ రావడంతోమూడోస్థానానికి చేరింది. అటు లక్నోకూడా మూడోస్థానంనుంచి రెండోస్థానానికి ఎగబాకింది. గుజరాత్ టైటాన్స్ 12పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా లక్నో, చెన్నై సూపర్‌కింగ్స్ చెరొక 11 పాయింట్లతో వరుసగా రెండుమూడుస్థానాల్లోకొనసాగుతున్నాయి. మ్యాచ్‌కు ముందువరకూ పది పాయింట్లతో రెండోస్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ నాలుగోస్థానంలోకి పడిపోయింది. ముంబై పంజా బ్‌మధ్య నేడు జరుగుతున్న రెండో మ్యాచ్‌లో పంజాబ్ విజయం సాధిస్తే ఆ జట్టు 12 పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకే అవకాశం ఉంటుంది.



## పిచ్‌కవర్లను కప్పుతూ జాంటీరోడ్స్ పెద్దమనసు!

**లక్నో:** ఐపిఎల్ సీజన్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌కు కోచ్‌గా వ్యవహరిస్తున్న దక్షిణాఫ్రికా క్రికెటర్ జాంటీ రోడ్స్ మంచి ఫీల్డర్‌మాత్రమేకాకుండా ఎంతోమంచి మనసున్నవాడు కూడా. సాధారణంగా మ్యాచ్‌లకు వర్షం అంతరాయి కలిగిస్తే పిచ్‌పై కవర్లను కప్పడం చూస్తాం. కానీ ఆ కవర్లు లాగడానికి గ్రౌండ్‌మెన్ చాలా కష్టపడతారు. చాలా బరువుండే దానికి గ్రౌండ్‌లోకి తీసుకురావడం కత్తిమీద సామే. ఆకష్టం తెలిసినోడు కాబట్టే జాంటీరోడ్స్ గ్రౌండ్‌మెన్‌కు తనవంతు సాయం చేసాడు. బుధవారం సిఎస్కే, ఎల్ఎస్జీ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. లక్నో ఇన్నింగ్స్‌సమయంలో వర్షం రావడంతో గ్రౌండ్ సిబ్బంది రెయిన్ టర్పయిన్ కవర్‌తో గ్రౌండ్‌లోకి వస్తున్నారు. ఇదిచూసిన జాంటీరోడ్స్ వారితోపాడు కవర్‌ను లాగేందుకు యత్నించాడుఏ. సిబ్బంది వద్దని వారించినా రోడ్స్ వినిపించుకోకుండా తన పనిచేసాడు. ఇంతలో ఒక వ్యక్తి వచ్చి వద్దుసార్ మేం చూసుకుంటాం అనగానే రోడ్స్ అక్కడినుంచి నిష్క్రమించాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఈమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. లక్నో తొలి ఇన్నింగ్స్‌లోనే ప్రారంభం అయిన వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో మ్యాచ్‌రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఐపిఎల్‌కు లక్నోకెప్టెన్ దూరం

## మిగిలిన మ్యాచ్‌లకు కృనాల్‌పాండ్య కెప్టెన్

**లక్నో:** ఐపిఎల్2023సీజన్‌లో లక్నోసూపర్‌జెయింట్స్‌కు సూపర్‌షాక్ తగిలింది. గాయంతో లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ ఐపిఎల్ టోర్నీ మొత్తానికి దూరం కానున్నాడు. సోమవారం ఆర్సీబీతో జరిగినమ్యాచ్‌లో కెఎల్‌రాహుల్ ఫీల్డింగక్షేస్తూ తీవ్రంగా గాయపడ్డాడు. బౌడరీ లైన్‌వద్ద బంతిని ఆపేందుకు పరిగెడుతూ మైదానంలో కుప్పకూలాడు. దీనితో తొడ కండరానికి గాయం కావడంతో లేవడానికి ఇబ్బందిపడ్డాడు. ఫిజియోలు వచ్చి స్ట్రెచర్‌పై రాహుల్‌ను తీసుకెళ్లారు. అయితే లక్నో బ్యాటింగ్ సమయంలో చివరిలో వచ్చిన రాహుల్ పరిగెత్తడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. కెఎల్‌రాహుల్‌ప్రస్తుతం లక్నోజట్టుతో ఉన్నప్పటికీ సిఎస్కేతో మ్యాచ్‌కు దూరం అవుగతాడు. రాహుల్ బుధశారమే ముంబయికి బయలుదేరాడు. బిసిసిఐ అధ్వర్యంలో వైద్యులు స్క్రీనింగ్‌చేసారు. రిపోర్టులతో వచ్చే ఫలితంపైనే కెఎల్‌రాహుల్ ఆడతాడా లేదా అనే అంశంపై స్పష్టత రానుంది. రాహుల్ గాయంతో తీవ్రత ఎక్కువ ఉంటే ఐపిఎల్ టోర్నీమొత్తానికే దూరం అవుతాడు. డబ్ల్యుటిసి ఫైనల్ కూడా అనుమానమే. ఆర్సీబీతో మ్యాచ్‌కుముందుప్రాక్టీస్‌లో గాయపడిన లక్నో బౌలర్ జయదేవ్ ఉనద్కత్ ప్రస్తుతంముంబైలో బిసిసిఐ పర్యవేక్షణలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. ఇక లక్నోకు కెప్టెన్‌గా కృనాల్‌పాండ్యా కొనసాగుతాడు. జూన్ 7నుంచి 11వరకూ జరిగే డబ్ల్యుటిసి ఫైనల్ ఆడేందుకు టీమిండియా జట్టులో రాహుల్ ఉన్నాడు. రాహుల్ దూరంఅయితే ఆతనిస్థానంలో ఎవరిని ఎంపికచేయాలన్నది బిసిసిఐ ఆలోచిస్తోంది. సోషల్‌మీడియాలోమాత్రం రాహుల్ దూరం అయితే సర్ఫరాజ్‌ఖాన్ ఇషాన్‌కిషన్ హనుమ విహారిల్లో ఎవరో ఒకరిని ఎంపికచేసే అవకాశం ఉందని అభిమానులు వెల్లడించారు.



# కాల్‌గర్ల్స్‌తో షమీ కాలక్షేపం

## షమీభార్య హసీన్ జహాన్ ఆగ్రహం

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్‌పేసర్ మహ్మద్‌షమీపై ఆతడిభార్య హసిన్‌జహాన్ మరోసారి సంచలన ఆరోపణలుచేసారు. షమీ తనను కట్నం డిమాండ్‌చేసాడని, ఆతడికి వేశ్యలతో వివాహేతర సంబంధాలున్నాయని ఆమె ఆరోపించారు. ఇప్పటికీ ఆతడు వేశ్యలతో గడుపుతున్నాడని ఆమె ఆరోపించింది. షమీ అరెస్టు వారంట్‌పై స్టే ఎత్తివేయాలని ఆమె దాఖలుచేసిన పిటిషన్‌ను కలకత్తా హైకోర్టు కొట్టివేసింది. దీనితో తనభర్తపై మరిన్ని ఆరోపణలుచేసిన ఆమె సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్‌పిటిషన్ దాఖలుచేసారు. షమీ జహాన్‌మధ్య సంబందాలు దెబ్బతిన్నాయి. షమీపై గృహహింసకేసు పెట్టిన హసన్ ఆతడికి ఇతరస్త్రీలతో సంబంధాలున్నాయని ఆరోపించారు. దీనితోకోల్‌కత్తా పోలీస్ ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ షమీని ప్రశ్నించింది. తర్వాత ఆతడిపై అరెస్టు వారంట్ జారీ అయింది. తనపై హసిన్‌చేసిన ఆరోపణలు షమీ ఖండించారు. 2019సెప్టెంబరులోసెషన్స్‌కోర్టు అరెస్టు వారంట్‌తోపాటుక్రిమినల్ విచారణపైనా స్టే విధించిందని చెప్పాడు. దీనితో హసిన్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. అక్కడా ఆమెకు బ్రేక్‌పడింది. ఈసారి సేఉప్రీం కోర్టుకువెళ్లింది. షమీ కట్నం కావాలని డిమాండ్‌చేసాడని, వేశ్యలతో సంబందాలుపెట్టుకున్నాడని, ముఖ్యంగా బిసిసిఐ పర్యటనల సమయంలో ఆతడు వేశ్యలతోగడిపాడని తాజాగా ఆరోపించింది. నెలకు పదిలక్షలు భరణం చెల్లించాలని ఆమె కోర్టునుకోరారు. కాని కోర్టు మాత్రం ప్రతినెలా రూ.1.30 లక్షలు భరణంగా చెల్లించాలని షమీని ఆదేశించింది. గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న షమీ ఇప్పటివరకూ తొమ్మిది మ్యాచ్‌లు ఆడి14 వికెట్లుతీసిపర్పుల్‌క్యాప్‌అందుకున్నాడు. ఢిల్లీకేపిటల్స్ మ్యాచ్‌లో షమీ 4వికెట్లుతీసాడు.




# ఇదే నా రిటైర్మెంట్ అని మీరే డిసైడ్‌చేసుకున్నారు!

## కామెంటేటర్‌కు ధోనీ ఝలక్

**చెన్నై:** ఐపిఎల్ 16వ సీజన్ సిఎస్కే కెప్టెన్ ఎంఎస్‌ధోనీకి చివరిదని అందరూ అనుకుంటున్నారు. అందుకే సిఎస్కే ఎక్కడ మ్యాచ్ ఆడినా కేవలం ధోనీని చూడటంకోసమే పోటెత్తినట్లుగా ఫ్యాన్స్ వస్తున్నారు. సిఎస్కే గెలవడంతో సంబంధం లేకుండా కేవలం ధోనీకోసమే ఐపిఎల్‌చూస్తున్నట్లుగా అభిమానులుసైతం వివరిస్తున్నారు. ఎక్కడ మ్యాచ్ ఆడినాధోనీ బ్యాటింగ్‌కోసమే ఎంతో ఆతృతతో చూస్తున్నారు. రెండు బంతులాడినా చాలన్నట్లుగా ఫ్యాన్స్‌తీరు ఉంది. స్టేడియంలోని స్టాండ్స్‌మొత్తం సిఎస్కే జెర్సీలతో నిండిపోతాయి. టాస్ పడటానికి ముందునుంచే స్టేడియానికి పోటెత్తిన అభిమానులు ధోనీ ధోనీ అంటూ లక్నోస్టేడియంలో బుధవారం హోరెత్తించారు. టాస్ గెలిచిన సిఎస్కే కెప్టెన్‌ధోనీ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇది చివరి ఐపిఎల్ అని ఫేర్‌వెల్‌గా మీకు సపోర్టుచేయడానిక ఇఇంతమంది వచ్చారు. దీన్ని ఎలా స్వీకరిస్తారు అని కామెంటేటర్ ప్రశ్నించాడు. ధోనీ ఇదినా చివరి ఐపిఎల్ అని మీరే డిసైడ్ అయ్యారు. నేనుకాదు అని నవ్వుతూ చెప్పాడు. అయితే వచ్చే ఏడాది ఐపిఎల్‌లో లక్నోలో మళ్లీ ధోనీని చూస్తాం సిద్ధంగా ఉండండి అనగానే అభిమానులు ధోనీ ధోనీ అని గట్టిగా అరుస్తూ చప్పట్లు చరిచారు. ఐపిఎల్ తర్వాత రిటైర్ కావాలని అనుకోడంలేదని, వచ్చే ఐపిఎల్‌కూడా ఆడే ఛాన్స్ ఉందని అభిమానులు తమకుతాము ఊహించుకుంటున్నారు. ఏదైనా ధోనీ రిటైర్మెంట్ వెనుక ఉన్న మిస్టరీకి కొంత జవాబు దొరికింది. క్లియర్ కావాలంటే ఐపిఎల్ 16వ సీజన్‌ఎండింగ్‌వరకూ చూడాల్సిందే.



## కోహ్లీ వర్సెస్ గంభీర్

## జరిమానా సరిపోదు.. శిక్ష పడాల్సిందే

### దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్

**న్యూఢిల్లీ:** గౌతమ్ గంభీర్, విరాట్‌కోహ్లీ మైదానంలోచేసిన హల్‌చల్ సోషల్‌మీడియాలో పదేపదే వైరల్ అయింది. దీనితో ఐపిఎల్ నిబంధనలమేరకు వారిద్దరికి మ్యాచ్‌ఫీజులో 100శాతం కోత విధించారు. విరాట్‌కు కోటిరూపాయలకుపైగాను, గౌతమ్ గంభీర్‌కు 25 లక్షలవరకూ జరిమానాపడింది. ఈక్రమంలో క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసాడు. సీనియర్లుప్రవర్తించిన తీరు ప్రపంచానికి ఏం చెపుతామనుకున్నారని ప్రశ్నించాడు. ఇలాంటి సంఘటన జరిగినపుడు కేవలం జరిమానాతో సరిపెట్టడం సరైందికాదని కఠిన శిక్ష విధించాలనిసూచించాడు. లక్నో ఆర్సీబీ మ్యాచ్ లైవ్ చూడలేదని, వాగ్వాదం మాత్రం విజువల్స్ చూసానని ఇలాంటివి క్రికెట్‌కు మంచిది కాదు. వందశాతం జరిమానా ఏంటి. కోహ్లీ సీజన్‌కు 17 కోట్లు తీసుకుంటాడు. టోర్నీమొత్తం ప్లే ఆఫ్స్ ఫైనల్‌కలిపి 16 మ్యాచ్‌లు ఆడతాడనుకుంటే ఒక్కోమ్యాచ్‌ఫీజు కోటి అవుతుంది. ఆతడిపై జరిమానా కోటి అవుతుంది. ఇది భారీ జరిమానాయే. అయితే గంభీర్‌పరిస్థితి నాకు తెలియదు. ఆతడి ఫీజువివరాలుఫ్రాంచైజీకే తెలుసు. ఐపిఎల్ నిర్వాహకులు ఇలాంటివి మళ్లీ రాకుండా చూడాలి.

ఇప్పటికైతే భారీ శిక్ష వేసినట్లే అయితే ఇది సరిపోదు. పనిష్మెంట్‌మోతాదు పెంచాలి. మాకాలంలోను మైదానంలో పోటీతత్వం ఉండేది. మరీ ఇంత దూకుడును ఎవరిలోనూ చూడలేదు. ఇపుడు అంతా టీవీల్లోప్రత్యక్షంగా మ్యాచ్‌లను చూస్తున్నారని కాబట్టి మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం క్రికెటర్లుకు ఎంతో ఉందని అన్నాడు. మళ్లీరిపీట్‌చేస్తే క్రికెటర్లను సస్పెండ్‌చేయాలని సూచించాడు.

# గోఫస్ట్‌పై ప్రాట్ అండ్ విట్నీ కౌంటర్!

**న్యూఢిల్లీ, మే 3:** బడ్జెట్ ధరలో విమాన సేవలు అందించే గోఫస్ట్ విమాన సంస్థను ఆర్థిక కష్టాలు చుట్టుముట్టాయి. దీంతో మూడు రోజుల పాటు సర్వీసులను నిలిపివేసింది. స్వచ్ఛంద దివాలా ప్రక్రియ కోసం ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించింది. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీ సంస్థ సకాలంలో ఇంజిన్లను సరఫరా చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని గోఫస్ట్ ఆరోపించింది. ఈ ఆరోపణలను పిడబ్ల్యు సంస్థ ఖండించింది. తమకు గోఫస్ట్ సంస్థ సకాలంలో చెల్లింపులు చేయని దాఖలాలు చాలా ఉన్నాయని తెలిపింది. 'ప్రాట్ అండ్ విట్నీ సంస్థ ఎయిర్‌లైన్ కస్టమర్ల విజయానికి కట్టుబడి ఉంటుంది. మేం కస్టమర్లందరికీ డెలివరీ షెడ్యూల్‌ల విషయంలో ప్రాధాన్యత నిస్తూనే ఉన్నాం. గో ఫస్ట్‌కి సంబంధించిన మార్చి 2023 మధ్యవర్తిత్వ తీర్పును మా సంస్థ పాటిస్తోంది. ఇది న్యాయస్థానం పరిధిలో ఉన్నందున ఇంతకుమించి మేం ఏమీ మాట్లాడబోం' అని ప్రకటనలో పేర్కొంది. చెల్లింపుల వివరాలను మాత్రం ఆ సంస్థ వెల్లడించలేదు. ఇంజిన్ల సమస్యలతో గోఫస్ట్ సంస్థ 57 విమానాల్లో 28 కార్యకలాపాలు ఆపేయడంతో ఆర్థిక సమస్యలు తీవ్రమయ్యాయి. ఫలితంగా ఈ నెల 3,4 తేదీల్లో సర్వీసులను నిలిపి వేయడంతో పాటు దివాలా పరిష్కార ప్రక్రియ కోసం ఎన్‌సిఎల్‌టి ఢిల్లీ బెంచ్‌కి స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకుంది.




గోఫస్ట్‌కు అనుకూలంగా సింగపూర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు అమెరికా ఇంజిన్ల సంస్థ ప్రాట్ అండ్ విట్నీ నిరాకరించడంతోనే తాము ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపింది. ఎన్‌సిఎల్‌టి కనుక తమ దరఖాస్తును అంగీకరిస్తే, విమానాలు మళ్లీ నడుపుతామని సంస్థ తెలిపింది. గోఫస్ట్ దివాలా నేపథ్యంలో స్టాక్ మార్కెట్లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, స్పైస్‌జెట్ షేర్లు పరుగులు తీశాయి. గోఫస్ట్ దివాలా పరిష్కారానికి దరఖాస్తు చేయడం, మూడు రోజుల పాటు సర్వీసుల రద్దు నేపథ్యంలో ఈ స్టాక్స్‌కు కొనుగోళ్లు వెల్లువెత్తాయి. బిఎస్‌ఇలో ఇండిగో షేరు 7.99 శాతం మేర లాభంతో 2,235 వద్ద ట్రేడవుతుండగా, స్పైస్‌జెట్ షేరు కూడా 5.58 శాతం లాభంతో 33.25 వద్ద ట్రేడవుతోంది.

## గుజరాత్‌లో అంబానీ వర్సెస్ అదానీ..

**అహ్మదాబాద్, మే 3:** కొంత గ్యాప్ తీసుకున్న తర్వాత గౌతమ్ అదానీ మళ్లీ పత స్పీడ్ అందుకున్నారు. అయితే ఈ సారి పోరుకు గుజరాత్ క్షేత్రంగా మారబోతోంది. దేశంలోని దిగ్గజ వ్యాపారవేత్తలు అంబానీ, అదానీ ఒక కంపెనీ కోసం సొంత రాష్ట్రంలో పోటీకి దిగడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. దివాలా తీసిన కంపెనీని కొనుగోలు చేసేందుకు దిగ్గజాల మధ్య గట్టి పోటీ మొదలైంది. ఈ క్రమంలో గుజరాతకు చెందిన భద్రేశ్వర్ విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీపవర్, టొరెంట్ పవర్, వేదాంత, జిందాల్ పవర్ సహా 14 కంపెనీలు రేసులో నిలిచాయి. దివాలా ప్రక్రియలో ఉన్న భద్రేశ్వర్ విద్యుత్‌ను సొంతం చేసుకునేందుకు వీటి మధ్య గట్టి పోటీ జరగనుందని తెలుస్తోంది. విద్యుత్ ప్లాంట్‌కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్ మధ్య పోటీ ఎలా ఉండనుందనే దానిపై మార్కెట్లో ఆసక్తి నెలకొంది.



గతంలో కూడా రెండు సంస్థలు అనేక ప్రాజెక్టుల్లో ముఖాముఖి పోటీలో నిలిచాయి. ఈ రెండు హెవీవెయిట్ కార్పొరేట్ హౌస్‌లు గతంలో ఎస్‌కెఎస్‌పవర్, ల్యాంకో అమర్‌కంటక్ పవర్ కోసం రిజల్యూషన్ ప్లాన్‌లను అందించిన విషయం విదితమే. అయితే అప్పటిలో రెండు దూకుడుగా వేలం వేయలేదని అంతర్గత వర్గాల ద్వారా సమాచారం. ఇప్పటికే రెండు గ్రూప్స్ తమ బిడ్లను దాఖలు చేశాయి. అలాగే పెద్ద కార్పొరేట్ సంస్థలైన రిలయన్స్, అదానీ గ్రూప్స్ ఫ్యూచర్ రిటైల్ వ్యాపారాన్ని చేజిక్కించుకోవడం కోసం తమఆసక్తిని సమర్పించాయి. భద్రేశ్వర్‌విద్యుత్‌పై ఆసక్తి చూపిన ఇతర కంపెనీలు షెరిషా టెక్నాలజీస్, అనిల్ జైన్‌కు చెందిన రిఫెక్స్ ఇండస్ట్రీస్‌లో కంపెనీ ఇటీవల 22.7శాతం వాటాలను కొనుగోలుచేసింది. జెపి ఇస్కాన్, కాండ్లా ఆగ్రో అండ్ కెమికల్స్, కచ్ కెమికల్స్ ఇండస్ట్రీస్ కూడా ప్రారంభ బిడ్‌లను సమర్పించినట్లు సమాచారం. భద్రేశ్వర్ విద్యుత్‌కు గుజరాత్‌లోని కచ్‌లో ఒక్కొక్కటి 150 ఎండబ్ల్యు సామర్థ్యంతో రెండు బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయి. మొదటి యూనిట్ 2015 ఫిబ్రవరిలో పూర్తికాగా, రెండో యూనిట్ ఫిబ్రవరి 2016లో పూర్తయింది.

## స్పైస్‌జెట్ సేవలు పునరుద్ధరణ

**ముంబై, మే 3:** దేశీయ విమానయాన రంగంలో కొంత గందరగోళ పరిస్థితులు అలుముకున్నాయి. మంగళవారం గో ఫస్ట్ డబ్బు కొరతతో దివాలా తీస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. అయితే ఈ అవకాశాన్ని అనుకూలంగా మలుచుకోవాలని స్పైస్‌జెట్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గోఫస్ట్ దివాలా తీసిన తీయడంతో స్పైస్‌జెట్ పెద్ద నిర్ణయం తీసుకుంది. గ్రౌండ్ ఫ్లీట్‌ను తిరిగి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు స్పైస్‌జెట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సింగ్ వెల్లడించారు. దాదాపు 25 విమానాలను పునరుద్ధరించడానికి రూ.400కోట్ల రుణం తీసుకోవాలని చూస్తోంది. పునరుద్ధరణ కోసం నిధులను ప్రభుత్వ ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ (ఇసిఎల్‌జిఎస్) తీసుకోనున్నట్లు తెలిపారు.




త్వరలోనే గాల్లోకి తమ గ్రౌండెడ్ విమానాలు తిరిగి సేవల్లోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు అజయ్‌సింగ్ తెలిపారు. ఇసిఎల్‌జిఎస్ నిధుల్లో ఎక్కువ భాగం వినియోగించి, రాబోయే పీక్ ట్రావెల్ సీజన్‌ను కేపిటలైజ్ చేయడంలో, సద్వినియోగం చేసుకోవాలని కంపెనీ ప్రయత్నిస్తోంది. ఇంజిన్ తయారీదారు ప్రాట్ అండ్ విట్నీ సరఫరాను నిలిపివేయడంతో చాలా విమానాలు ఎగరగలేని పరిస్థితిలో ఉన్నాయని వాడియా గ్రూప్ ఎయిర్‌లైన్ గోఫస్ట్ సిఇఒ కౌశిక్ ఖోనా తెలిపారు. దీనివల్ల కంపెనీకినిధుల కొరత ఏర్పడి చమురుకంపెనీలకు బకాయిలను చెల్లించలేనిపరిస్థితులు ఏర్పాడ్డాయి. దీంతో కంపెనీలు చమురు సరఫరాను నిలిపివేయగా, రెండు రోజులు పాటు విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది.

## 13యేళ్ల గరిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, మే 3:** కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి అత్యంత వేగంగా వృద్ధి చెందడంతో భారత సేవల రంగ కార్యకలాపాలు ఏప్రిల్‌లో దాదాపు 13యేళ్ల గరిష్టానికి చేరాయి. బుధవారం విడుదలైన డేటా ప్రకారం, ఎస్అండ్ పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచి ఏప్రిల్‌లో 62 పాయింట్లకు పెరిగింది. 2010జూన్ తర్వాత ఇదే అత్యధికం కావడంవిశేషం. అంతకుముందు మార్చిలో పిఎంఐ సూచి 57.8 పాయింట్లుగా నమోదైంది. ధరల ఒత్తిడి ఉన్నప్పటికీ సేవల రంగ కార్యకలాపాలకు డిమాండ్ ఊపందుకుంది. ముఖ్యంగా ఆర్థిక, బీమా రంగాల్లో కొత్త ఆర్డర్లతోపాటు అంతర్జాతీయఆర్డర్లు కూడా భారీగా పుంజుకున్నాయి. వరుసగా మూడోనెలా కొత్త ఎగుమతి వ్యాపారాలు పెరిగాయి. అందుకు సేవల పిఎంఐ రికార్డు దశాబ్దానికి పైగా గరిష్టంగా నమోదయ్యాయి. ఇదే సమయంలో ఇన్‌పుట్ ఖర్చులు గడచిన మూడు నెలల్లో అత్యధికంగా పెరిగాయి. గిరాకీతో పాటు ఖర్చులు పెరగడంతో ఈ రంగంలోని కంపెనీలు సేవల ధరలను పెంచాయి. అయితే కొత్త ఉద్యోగాలు మాత్రం స్థిరంగానే ఉన్నాయని ఎస్అండ్‌పి నివేదిక తెలిపింది. కాగా పిఎమ్ఐ సూచి సాధారణంగా 50పాయింట్లకుపైన నమోదైతే వృద్ధిగానూ, 50కంటే తక్కువ ఉంటే క్షీణతగాను పరిగణిస్తారు.



# వాణిజ్యం

## తగ్గనున్న వంట నూనె ధరలు!

**ముంబై, మే 3:** ఆర్థిక సంవత్సరం మొదలైందంటే చాలా ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తుంటారు. నిత్యావసర వస్తువుల ధరల్లో మార్పులు జరుగుతాయని ఆశతో ఉంటారు. నిత్యావసర వస్తువుల్లో ఒకటైన వంట నూనె ధరలు కొద్ది రోజుల నుంచి స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో కేంద్రం గుడ్ న్యూస్ అందించింది. వంట నూనె ధరలను తగ్గిస్తూ ఊరటనిచ్చారు. గ్లోబల్ మార్కెట్లలో రేట్ల తగ్గుదలకు అనుగుణంగా దేశీయ మార్కెట్లో కూడా వంట నూనె ధరలను తగ్గించాలని ఆయిల్ కంపెనీలకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. కుకింగ్ ఆయిల్ ధరలను ఏకంగా 6శాతం తగ్గించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ఇంటర్నేషనల్ మార్కెట్లో కమొడిటీ రేట్లకు అనుగుణంగా వంట నూనె ధరలు కూడా తగ్గించాలని తెలిపింది. ఫార్చ్యూన్ బ్రాండ్ ఆయిల్, జెమిని ఎడిబుల్ అండ్ ఫ్యాట్స్ వంటి కంపెనీలు వంట నూనె ధర లీటరుకు రూ.5 నుంచి రూ.10 చొప్పున తగ్గించనున్నట్లు తెలిసింది. ఈ రేట్లు త్వరలో అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది.



## అదానీ విల్మార్ లాభాలు 60% డౌన్

**ముంబై, మే 3:** మార్చి 2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలోని చివరి నాలుగో త్రైమాసికంలో అదానీ విల్మార్ లాభం యేడాది ప్రాతిపదికన ఏకంగా 60శాతం తగ్గి రూ.94 కోట్లకు పరిమితమైంది. ఆదాయం కూడా 7శాతం క్షీణించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో నికర లాభం రూ.234 కోట్లుగా నమోదయింది. ఆపరేషన్స్ ద్వారా వచ్చిన ఆదాయం రూ.13,872.6గా నమోదయింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఆపరేషన్స్ ద్వారా వచ్చిన ఆదాయం రూ.14,917.2 కోట్లుగా నమోదయింది. అంటే ఏడు శాతం క్షీణించింది. 2022-23 పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను ఆదాయం రూ.58,185 కోట్లు కాగా, లాభం రూ.582 కోట్లుగా నమోదైంది.




2023లో ఈ కంపెనీ సేల్స్ 5 మిలియన్ మెట్రిక్ టన్నులను క్రాస్ చేసింది. వీట్, రైస్ ఈ రెండింటి వ్యాపారం గత ఆర్థిక సంవత్సరంలో రూ.1000 కోట్లు దాటింది. ఎడిబుల్ ఆయిల్ రంగంలో 8శాతం వృద్ధి నమోదయింది. అదానీ విల్మార్ అన్ని కేటగిరీల వ్యాల్యూమ్ పెరుగుదల 3శాతంగా నమోదైంది. 2023లో ఫుడ్ అండ్ ఎఫ్ఎంసిజి సెగ్మెంట్ రెవెన్యూ రూ.4000 కోట్లుగా నమోదయిందని, యేడాది ప్రాతిపదికన 39శాతం వృద్ధిని నమోదు చేసిందని, వ్యాల్యూమ్ పరంగా 55శాతం పెరిగిందని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఎడిబుల్ ఆయిల్స్ బ్రాండెడ్ సేల్స్ వ్యాల్యూమ్ 4 శాతం పెరిగినట్లు వెల్లడించింది. కాగా హిండెన్ బర్గ్ రీసెర్చ్ నివేదిక అనంతరం గత కొన్ని నెలలుగా అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు నష్టాల్లో కూరుకుపోయిన విషయం విదితమే.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 3:** సెన్సెక్స్‌లో వరుస ఎనిమిది రోజుల లాభాలకు బుధవారం బ్రేక్ పడింది. ఉదయమే నష్టాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 61,274.96 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 61,024.44 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. సెన్సెక్స్ చివరికి 161.41 పాయింట్ల నష్టంతో 61,193.30 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 57.80 పాయింట్లు క్షీణించి 18,089.85 వద్ద ముగిసింది.



మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఆరు పైసలు పుంజుకొని 81.81 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, నెస్లే ఇండియా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి షేర్లు పుంజుకున్నాయి. భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, యాక్సిస్‌బ్యాంకు, టిసిఎస్, ఎల్అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, రిలయన్స్, ఎస్‌బిఐ, విప్రో వంటి షేర్లు నష్టపోయాయి. హావెల్స్ ఇండియా షేరు బుధవారం 1.57 శాతం పెరిగి రూ.1,244 వద్ద నిలిచింది. రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.4.50 తుది డివిడెండ్ ఇవ్వాలని కంపెనీ నిర్ణయించింది. మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాలను అదానీ విల్మార్ ప్రకటించింది. పన్నేతర లాభాలు 56శాతం, ఆదాయం 8శాతం క్షీణించడం విశేషం. దీంతో కంపెనీ షేరు ఈ రోజు 4.59 శాతం నష్టపోయి రూ.396.40 వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.